స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 134 :: హైదరాబాద్, బుధవారము 24 - 5 - 1961 :: 6 పేజీలు 7 నయాపైసలు

ఈ సారి జనాభా లెక్కలకై 7 కోట్ల ఖర్చు

త్రివేండ్రం, మే 23: ఈ సంవత్సరం జరిగిన జనాభా లెక్కల సేకరణకై మొత్తం 7 కోట్లు ఖర్చు అంచనా వేయబడిందనీ యీ ఖర్చును కేంద్ర మే భరించిందనీ భారత రిజిస్ట్రార్ జనరల్ శ్రీ అశోక మిత్రా తెలిపారు. అనేక స్థానాన కొత్త సమస్యలతో కూడి ఉన్నందున ఈ జనాభా లెక్కల పట్టి ఎంతయ్యారనీ గత లెక్కల కన్న ఇబ్బడిగా ఉంటుందనీ యీ పట్టికలన్నీ 1964లో ప్రచురింప బడగలవనీ ఆయన చెప్పారు ఈ సారి జనాభా లెక్కల సేకరణకై పని చేసిన 8 లక్షల మందికి 1.5 కోట్లు చెల్లింపబడిందట. శ్రీ మిత్రా అధ్యక్షతన మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్రాల జనాభా లెక్కల సూపరింటెండెంట్ల మూడు దినాల సమావేశం నేడిక్కడ మొదలైంది.

ఉస్మానియాలో కర్నాటక హిందూస్థానీ సంగీత డిగ్రీ కోర్సులు

మద్రాసు, మే 23: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యీ యేడాదినుండి కర్నాటక హిందూస్థానీ సంగీతాల్లో డిగ్రీ కోర్సులు ప్రారంభమవుతాయని తెలుస్తున్నది. మద్రాసు యూనివర్సిటీ సంగీత కళాశాల ప్రొఫెసరు డి. సాంబమూర్తి అధ్యక్షతన ఏర్పడిన ఒక కమిటీ అన్ని వివరాలూ పూర్తి చేసింది ప్రస్తుతం హైదరాబాదులోనున్న సంగీత నృత్య కళాశాలను యీ డిగ్రీ కోర్సుల నిర్వహణకై అప్గ్రేడ్ చేస్తారట దీనితో దక్షిణాదిన ఉన్న యూనివర్సిటీల్లోనూ 7 సంవత్సరాల్లో డిగ్రీ కోర్సులు నిర్వహింప బడుతున్నట్లవుతుంది

సాలాజార్ పతనంతోపాటు పోర్చుగీసు వలసలకు స్వాతంత్ర్యం

అస్సాం రాష్ట్ర భాషా విధానం సవరింపు

కేంద్రం ఆదేశించగలదని అభిజ్ఞుల వివరణ

న్యూఢిల్లీ, మే 23

అస్సాం కొండ ప్రాంతాల ప్రజలు, కాచార్ జిల్లా ప్రజల సహేతుకమైన కోర్కెలకు అనువుగా రాష్ట్ర ప్రభుత్వ భాషావిధానాన్ని సవరించాల్సిందిగా అస్సాం ప్రభుత్వానికి సలహాయివ్వబడగలదని నేడిక్కడ తెలియవచ్చింది. అస్సాం, నేఫా ప్రాంతాల్లో మూడు దినాలు పర్యటించి వచ్చిన ప్రధాని శ్రీ నెహ్రూను నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కలిసి మాట్లాడారు.

శ్రీ నెహ్రూ, శ్రీ సంజీవరెడ్డి నేడు అస్సాం రాష్ట్రంలోని భాషా సమస్యను గురించి, సిల్చార్ కాల్పుల్ని గురించి చర్చలు జరుపుకొని ఉంటారని భావించబడుతున్నది.

కాచార్ జిల్లాలో బెంగాలీభాషను కూడా అధికారభాషగా ప్రకటించాలని ప్రారంభమైన ఉద్యమానికిగాని, అస్సాం కొండప్రాంతాల ప్రజల ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ అస్సాం ప్రభుత్వ భాషావిధానమే మూలమని భావించబడుతున్నది. అస్సామీ భాషను బలవంతాన మైనార్టీల నెత్తిన రుద్దుతున్నారన్న భావం అక్కడ ప్రజలమై విరిన్న ఉద్యమాలు తలెత్తుతున్నాయి. అస్సాం ప్రభుత్వ భాషా విధానంలో సవరణజరగాలని అస్సాం వాసులు ఇప్పుడు గుర్తిస్తున్నారు. ప్రధాని నెహ్రూ నిన్నటివరకూ మూడుదినాలపాటు అస్సాం, నేఫా ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా కొండ ప్రాంతాల వారి ప్రతినిధులు కలిసినప్పుడు కొండప్రాంతాల వారి డిమాండ్ల పరిశీలనకు ఏర్పాటయ్యే కమిషన్ భాషాసమస్యను కూడా పరిశీలిస్తుందని చెప్పారనీ అందుకు వారు అంగీకరించారనీ తెలిసింది.

కాచార్ జిల్లాప్రజలు, మరికొందరు కోరుతున్నట్లు అస్సాంను ద్విభాషా రాష్ట్రంగా ప్రకటించే అవకాశంలేదని కూడా భావించబడుతున్నది. అయితే మైనార్టీల సమేతమైన కోర్కెలకు అనువుగా భాషా విధానమాత్రం సవరింప బడగలదు.

దుర్గాపూర్ ఎ.ఐ.సి.సి. సమావేశాల అవకాశంలో అస్సాం కాంగ్రెసు నాయకులకు కేంద్ర ప్రభుత్వనాయకులకు యీవిషయమై చర్చలు జరిగి తగు ఆదేశాలు ఇవ్వబడవచ్చునని అనుకుంటున్నారు.

సిల్చార్‌లో పికెటింగ్ కొనసాగింపు

నేడు కూడా (రెండో రోజు) కాచార్ జిల్లాలోని ప్రధాన కేంద్రాలన్నింటా ప్రభుత్వ కార్యాలయాల్లో పని ఏమాత్రం సాగలేదు. సిల్చార్‌లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంవద్ద కీలక స్థానాల్లో సాయుధపోలీసులు ఉంచబడ్డారు. సైనిక శకటాలు నగరంలో గస్తీ తిరుగుతున్నాయి వ్యాపార సంస్థలు మూసే ఉన్నారు వైస్ ఛాన్సలర్ పరీక్షల తేదీలు మార్చనిరాకరించడంవల్ల నేడు జరిగిన అసెంబ్లీ పరీక్షలకు ఎవరూ హాజరు కాలేదు.

భారత-పాకిస్తాన్ సరిహద్దుపై ఒకదొంగ వ్యాపారి కాల్చివేత

అమృత్‌సర్, మే 23

భారత దొంగ రవాణా దారులకు సరిహద్దు పోలీసులకు భారత-పాకిస్తాన్ సరిహద్దుపై భాలా సమీపాన జరిగిన మర్దనలో నేటి ఉదయము ఒక దొంగ రవాణా దారు చనిపోయాడు. పాకిస్తాన్‌నుండి భారత దేశానికి తిరిగివస్తున్న నలుగురు దొంగ వ్యాపారులను పోలీసు ఎదిరించుటతో యీ సంఘటన జరిగింది. దొంగ వ్యాపారులు కాల్పులు జరపబోగా పోలీసు కూడా జవాబిచ్చింది తత్ఫలితంగా ఒకడు చనిపోయాడు. మిగతా ముగ్గురు పాకిస్తాన్ సరిహద్దులోనికి తప్పించుకు పోయారు.

ఆరోగ్యశాఖ ఉద్యోగుల కోర్కెలు

దాదాపు అన్నీ అంగీకరింప బడినట్లే

హైదరాబాద్, మే 23

ఆరోగ్యశాఖ ఉద్యోగుల కోర్కెలు దాదాపుఅన్నీ అంగీకరింప బడినవి. సబ్ ఇనస్పెక్టర్లకు డ్రెస్ యిచ్చుటకును, వేతనాల నధికరించేయటకు డిపార్టుమెంటల్ పేకమిటికి సిఫార్సు చేయుటకును ఆరోగ్య శాఖాధికారులు అంగీకరించారని ప్లేగ్, ఆరోగ్య ఉద్యోగుల సంఘకార్యదర్శి శ్రీ మహమ్మద్ గౌస్ తెలిపాడు. సబ్ ఇనస్పెక్టర్లకు ఉర్దూభాషలో శిక్షణ సౌకర్యాలు కల్పించి శిక్షణానంతరం ఇనస్పెక్టర్ల పదవులకు ప్రమోట్ చేయుటకుకూడ అధికారులు ఒప్పుకున్నారట.

ప్లేగ్, మలేరియా, ఫిలేరియా శాఖల మొకద్దంల స్కేలు 26-40 నుండి 30-50కి మార్చబడుతుంది. వీరికి, యితర ఉద్యోగులకు సైకిల్ భృతి కూడ యిస్తారు. ఫిలేరియా ఉద్యోగులకు ఒక మాసం క్యాజువల్ సెలవు. వారసెలవులు యిచ్చుటేకాక డ్రెస్ సౌకర్యంకూడ కల్పిస్తారట.

ఉద్యోగులందరికి ఉచిత వైద్య సౌకర్యాలు కల్గించుటకు అధికారులు అంగీకరించారు. చవుకధర ధాన్యపు దుకాణాల నారంభించుట, తదితర విషయాలను సానుభూతితో పరిశీలిస్తామని అధికారులు హామీ యిచ్చారు.

లావోస్‌పై 14 రాజ్యాల సమావేశం

ఇంతవరకుసహాఅధ్యక్షులకు రెండే అసంపూర్ణ నివేదిక లందినవట

జెనీవా, మే 23

లావోస్ శాంతి సంప్రదింపులకై 14 దేశాలు సమావేశ మైనప్పటినుండి బ్రిటన్-సోవియట్ సహ అధ్యక్షులు అంతర్జాతీయ కమిషన్ నుండి రెండు అసంపూర్ణ నివేదికలను పొందినట్లు నిన్న ఇచట ఒక విలేఖరుల సమావేశంలో ఒక బ్రిటన్ ప్రతినిధి వెల్లడించారు.

"లావోస్‌లో యుద్ధ విరమణ ప్రకటింపబడుటేకాక అనురంపబడుచున్నదనుటను ధృవపరచు పరిస్థితిలో నున్నారా"? అని ప్రశ్నించగా "లేదు" అని ఆయన ప్రత్యుత్తరించాడు.

"నిజంగా యుద్ధ విరమణ జరిగే వరకు సమావేశం తమ చర్చలను సాగించలేదని సహ అధ్యక్షులు భావించారా?" అని ప్రశ్నించగా ఔనని చెప్పారు.

— —

గుల్హాతీ కమీషన్

బొంబాయి, మే 23

గుల్హాతీ కమిషన్ రేపు బొంబాయి నగరానికి వస్తున్నది. నాల్గు దినాలు యీకమిషన్ నగరంలోఉండి మహారాష్ట్ర ప్రభుత్వాధికారులతో సంప్రదిస్తుంది. ఈ చర్చలు ముగించుకొని గుల్హాతీ కమిషన్ మే 23 న బయలుదేరి బెంగుళూరు వెళ్తుంది.

మత కలహాల నివారణకు పి. డి. చట్టం, సామూహిక జరిమానాలు

జాతీయ ఐక్యతా సాధన కమిటీ సూచన

న్యూఢిల్లీ, మే 23

కాంగ్రెస్ జాతీయ ఐక్యతా సాధనకై ఏర్పరచిన కమిటీ మత కలహాలు జరిగేచోటులో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ప్రయోగించాలని సామూహిక జరిమానాల విధించాలని సూచించినది.

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో పనిచేసిన ఈ కమిటీ యొక్క నివేదిక నేడు విడుదల చేయబడినది. దీనిలో జాతీయతాభావాన్ని పెంపొందింపచేయడానికి తగు సూచనలు చేయబడినవి. మైనారిటీల ప్రయోజనాల సంరక్షణకు ఆర్థిక రాజకీయ రంగాలలో వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చుటకు నిర్మాణాత్మకమైన సూచనలు చేయబడినవి.

ఈకమిటీ నివేదికను ఈ నెల 28, 29 తేదీలలో దుర్గాపూర్‌లో సమావేశం కానున్న అఖిలభారతకాంగ్రెస్ కమిటీ పరిశీలింపగలదు.

— —

నల్గొండ జిల్లా ఉత్తమ గ్రామంగా మునుగోడ్ ఎంపిక

గ్రామపంచాయతిచే వివిధ రంగాలందు అభివృద్ధి సాధన

నల్గొండ, మే 23.

నల్గొండ జిల్లాలో మునుగోడ్ గ్రామం 1960-61 ఉత్తమ గ్రామంగా ఎన్నుకోబడింది ఈ గ్రామ పంచాయతికి రు 250 బహుమానం యివ్వబడుతుంది. ఈ మొత్తాన్ని గ్రామంలో వ్యవసాయోత్పత్తి నధికంచేయు పథకానికి వినియోగిస్తారు.

సూర్యాపేట పంచాయత్ సమితి గ్రామసేవకుడు శ్రీ ఎం. పి జయ్యార్ నల్గొండజిల్లా ఉత్తమ గ్రామ సేవకుడుగా నిర్ణయింప బడినాడు. ఇతనికి రు. 200 విలువచేయు సైకిల్ బహూకరింప బడుతుంది.

మంగోడ్ నారాయణ్‌పూర్ పంచాయత్ సమితిలోయుంది. గ్రామాన్ని సర్వవిధాలా అభివృద్ధిచేయుటకు వివిధ పనులు చేపట్టబడినవి. పంచాయత్ సభ్యులందరూ చురుకుగా పని చేయుచున్నారు. వీరందరూ పోటీ లేకుండా ఎన్నికైనవారే. గ్రామములో ఒక సహకార సంఘముంది. ఒక పాఠశాలకూడా క్రమంగా నిర్వహింపబడుచున్నది. 16 శాతం కుటుంబాలు సహకారసంస్థ క్రిందికి తేబడినవి. 1960-61 లో రైతులు 114మణుగుల కంపోస్టు ఎరువును, 148 మణుగుల రసాయనిక ఎరువును వినియోగించుకున్నారు. 130 ఎకరాలలో పైరు రక్షణ చర్యలు చేపట్టబడినవి. పైరులు తెగుళ్ళను, కీటకాల నరికట్టుటకు మందుచల్లు పరికరాలను, డస్టర్లను పంచాయత్ కమిటీ కొన్నది. పశుగణాభివృద్ధికి ఒక ఆబోతు ఎద్దుకూడ ఖరీదుచేయబడ్డది.

ఈ గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించి 50మందిరైతులకు వ్యవసాయంలోను, పశుగణాభివృద్ధిలోను, చిన్న తరహా నీటి పారుదలలోను శిక్షణ యివ్వబడినది. రు. 10 వేల విలువగల పాఠశాల భవనం ప్రజావిరాళంతో నిర్మించబడింది. ఒక కమ్యూనిటీ రేడియో సెట్టునుకూడ యీ కమిటీ కొన్నది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నేర్పాటుచేయుటకు రు 10వేలవిరాళ మిచ్చుట యీ గ్రామంలో చెప్పుకోదగ్గ మరో విశేషం. ఇది త్వరలో ప్రారంభింప బడుతుంది

— — —

అంతర్జాతీయ సమకాలీన చతుర్థ చిత్రకళా ప్రదర్శనం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని రష్యన్ పెవిలియన్‌లో 25 వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్పీకర్ శ్రీ కాశీశ్వర రావుచే ప్రారంభించ బడుతుంది.

ఆరోజులు దగ్గర పడుతున్నాయని ఒక పోర్చుగీసు సంపాదకుని వివరణ

అంగోలామీదికి మరిన్ని సైనికదళాలూ ఆయుధాలతో లిస్బన్‌నుండి నౌకలప్రయాణం

బొంబాయి, మే 23

పోర్చుగల్‌లో యిప్పటి ఫాసిస్టు నిరంకుశ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలమూ వలసరాజ్యాలకు స్వాతంత్ర్యప్రదానం విషయమై యేవిధమైన సంప్రదింపులూ లాభంలేదనీ అసలు సంప్రదింపులకు సాలాజార్ ప్రభుత్వం అవకాశం యివ్వబోదనీ నేడు పోర్చుగల్ జాతీయుడైన జెబిల్ పత్రికా సంపాదకుడు సెనార్ పాలోడికాస్ట్రో యిక్కడ తెలిపాడు.

త్వరలోనే లిస్బన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపనకు పరిస్థితులుఏర్పడుతున్నాయనీ సాలాజార్ పదవీచ్యుతి సంభవించినవెంటనే పోర్చుగల్ వలసరాజ్యాలకు స్వాతంత్ర్యంప్రకటించడమే మొదటిపని అవుతుందనీ ఆతడన్నాడు.

ప్రెస్‌గిల్డ్ ఆఫ్ ఇండియా సమావేశంలో మాట్లాడుతూ సెనార్ పాలోడికాస్ట్రో (రిపోడిజనేరియోలోని "డయరియోడి నోటిసియస్" పత్రిక విదేశ వ్యవహారాల సంపాదకుడు) అంగోలా సమస్యపై ఐక్యరాజ్యసమితిలో అమెరికా తమకు వ్యతిరేకంగా ఓటుచేసినందున సాలాజార్ చాలా నిరుత్సాహ పడ్డాడనీ అమెరికా తన విధానం మార్చుకోడానికిగాను నాటోనుండి స్పెయిన్‌తో కలిసి పోర్చుగల్ వైదొలుగుతుందని బెదిరించాలని చూస్తున్నాడనీ అన్నాడు. స్పెయిన్, పోర్చుగల్ సరిహద్దుల్లో జనరల్ ఫ్రాంకోతో సాలాజార్ సమావేశాలు జరుపడం యీ విధంగా అమెరికాను బెదిరించి తన పబ్బం గడుపుకోవాలనే ఉద్దేశంతోనే నని కాస్ట్రో తెలిపాడు.

అంగోలాకు ఇంకా భారీ యెత్తున సేనల రవాణా

అంగోలాలో విప్లవకారుల్ని తుదముట్టించాలని నిర్ణయము గైకొన్న సాలాజార్ ప్రభుత్వం నేడుకూడా ఒక నౌకనిండా ఆయుధాలనుఇతరఅవసరవస్తువులనూ సేనలనూ అంగోలాకు పంపిస్తున్నట్లు లిస్బన్‌నుండి వార్త వెల్లడింది ఆదివారంనాడు మరో నౌక ఇంకా మరికొన్ని సైనిక దళాలతో ఆయుధాలతో పంపబడుతుందట. పోర్చుగీసు గినియాకు కూడా నేడు పాయుధులతో ఒక నౌక పంపబడింది.

అంగోలాలో మూడు వారాలు పర్యటించి నిన్ననే లిస్బన్‌కు తిరిగి వచ్చిన పోర్చుగీసు విదేశాంగ మంత్రి ప్రొ: అడియానో మొరీరా నేడు సాలాజార్‌తో ఆర్థిక, రక్షణ మంత్రులతో చర్చలు జరిపారు.

నిన్న విప్లవకారులు అంగోలాకు సప్లయిలు తెస్తున్న రెండు పోర్చుగీసు విమానాల్ని కాల్చి కూల్చారట.

జోరిన్ తీవ్ర విమర్శ

అంగోలాలో పరిస్థితి పూర్తిగా సహించరానిదిగా తయారవుతున్నదని రష్యా డిప్యూటీవిదేశాంగమంత్రి జోరిన్ నేడు విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ తెలిపినట్లు న్యూయార్కు నుండి వెల్లడించబడింది. పోర్చుగల్‌పై దౌత్యరంగంలోను ఆర్థిక రంగంలోను ఆంక్షలు విధించాలన్న ఆఫ్రికా రాజ్యాల అభ్యర్థన సమంజసమైనదేనని దీనికి ప్రపంచ ప్రజాసానుభూతి ఉంటుందనీ జోరిన్ అన్నాడు.

టాంబోయా అభ్యర్థన

కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టాంబోయా కెన్యాలోని పోర్చుగీసు దౌత్య కార్యాలయాన్ని మూసివేసి పోర్చుగీసు ఉద్యోగుల్ని దేశంనుండి వెళ్ళగొట్టాలని కోరుతూ ప్రభుత్వం ఉత్తర్వుచేయాలన్నాడు. ఈ అభ్యర్థనతో ఆయన కెన్యా శాసన మండలిలో తీర్మానం తేనున్నట్లు నైరోబీ నుండి వార్త అందింది.

— —

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

పాల్గొడానికిఅఫ్గనిస్తాన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మే 23

కెయిరోలో జూన్ 5న జరుగనున్న తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశపు సన్నాహక సభకు తన ప్రతినిధిని పంపడానికి అఫ్గనిస్తాన్ ప్రభుత్వము అంగీకరించింది.

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో రెండు దినాలుగా అఫ్గనిస్తాన్‌లో పర్యటించి అఫ్గన్ రాజు మహమ్మద్ జహీర్‌షాతో చర్చలు జరిపిన పిమ్మట నేడు ఒక సంయుక్త ప్రకటనలో యీ విషయం వెల్లడించబడింది.

ఇండోనీషియా పర్యటనకు కూడ అఫ్గన్ రాజు అంగీకరించాడట.

నల్గొండ మున్సిపాల్టీ

అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కాంగ్రెసువారి విజయం

(మా. వి)

నల్గొండ, మే 23

నల్లగొండ పురపాలకసంఘం ఎన్నికలు 22 న నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, శ్రీ గోవిందరావు, ఆధ్వర్యములో జరిగినవి. పురపాలక సంఘ అధ్యక్ష స్థానానికి శ్రీ వెంకట నారాయణ, ఉపాధ్యక్ష స్థానానికి శ్రీ మహమ్మద్ జాన్, ఏకగ్రీవముగా ఎన్నికయినారు.

జిల్లా కాంగ్రెసు కాంగ్రెసు కార్యాలయంలో ఆత్రేయ రోజున ఒక సమావేశము జరిపి పై ఇరువురు అభ్యర్థులను కాంగ్రెసు పార్టీ నిర్ణయించినది.

ఎన్నికల అనంతరం ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశంలో పురపాలక సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులను నల్గొండ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి పుష్పమాలాలంకృతులను చేశారు.

దీనితో తెలంగాణమందు కాంగ్రెసువారే అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మున్సిపాల్టీల సంఖ్య 8 కి పెరిగింది.

గద్వాలలో

గద్వాల పురపాలక సంఘం అధ్యక్షులుగా శ్రీ సత్యారెడ్డి (ఎం ఎల్ ఎ) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిసింది అయితే ఇక్కడ అధికార కాంగ్రెస్ అభ్యర్థులు ఉపసంహరించుకొన్నారనీ శ్రీ సత్యారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక జరిగిందనీ తెలుస్తున్నది.

నారాయణపేట మున్సిపాల్టీ ఉపాధ్యక్షులుగా హాజీమహ్మద్ ఉస్మాన్ సాహెబ్ సుంకే (కాం) ఎన్నికైనట్లు నేడు తెలిసింది. ఇక్కడ ముగ్గురు స్వతంత్రులు కాంగ్రెసులో చేరడంతో మొత్తం 17 మంది కౌన్సిలర్లూ కాంగ్రెసువారేఅయినారు. అధ్యక్షులుగా శ్రీ పి. రాజమల్లయ్య ఎన్నికైన వార్త నిన్ననే ప్రకటించాం.

ఫక్తూన్లకు రష్యా నుండి ధనం, ఆయుధాల సప్లయి

పాక్ అధ్యక్షుని ఆరోపణ: స్నేహంగా ఉందామన్నా రష్యా కలిసిరావడంలేదట

ఢాకా, మే 23

ఇటీవలగా ఆఫ్గనిస్తాన్ సరిహద్దుల్లోని కొండ జాతి ప్రజలు పాకిస్తాన్ వారితో తలపడిన సంఘటనలను ప్రస్తావించి పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ యీ కొండ జాతుల వారికి రష్యానుండి ఆయుధాలు, ధనమూ, ఇతర సహాయమూ అందుతున్నాయని ఆరోపించాడు.

సరిహద్దుల్లోని యీతిరుగుబాటును అణచడానికి పాకిస్తాన్ ప్రభుత్వం బాంబు ప్రయోగాల్ని కూడా కావిస్తున్నది. తాను బాంబులు వేసిన ప్రాంతాలు పాకిస్తాన్ ఆధీనంలోని వేనని ఆఫ్గనిస్తాన్ దురాక్రమణ కావించిందని కూడా ఆరోపణ కావింపబడింది.

ఈ సరిహద్దు సంఘర్షణల్లో భాగస్వామిగా తయారైన రష్యాకు యీ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వము ఒక అభ్యర్థనను అందజేసే విషయం ఆలోచిస్తుందని కూడా ఆయూబ్ ఖాన్ అన్నాడు. సరిహద్దు సంఘర్షణలకు దారితీసిన కొండజాతుల వారికి రష్యా సహాయపడడం పొరబాటు. రష్యాతో స్నేహంగా ఉందామనుకుంటున్నప్పటికీ రష్యా కలిసిరావడం లేదుఅని ఆయూబ్‌ఖాన్ అన్నాడు. పరిస్థితుల్ని ఎదుర్కొడానికి సిద్ధంగా ఉండాలనీ ఎదుర్కొంటున్నాం కూడా అనీ అతడు ప్రస్తావించాడు.

పుష్తూభాష మాట్లాడే ఫక్తూన్ ప్రజలు పాకిస్తాన్‌లో ఉండదలచారో లేదో నిర్ణయించుకొనే అవకాశ మివ్వాలని ఆఫ్గనిస్తాన్ కోరుతున్నదనీ యిది ఫక్తూన్ల కోరికకాదనీ యీ విధంగా రెచ్చగొట్టి ఆ ప్రాంతాన్ని కాజేయాలని ఆఫ్గనిస్తాన్ చూస్తున్నదనీ అయూబ్ అన్నాడు.

పద్మనాభన్‌కు చేరినదన్న ఆకాశ రామన్న లేఖ

పోలీసులకు తెలుపబడనేలేదని ఐ. జి. పి. వివరణ

హైదరాబాద్, మే 23

ప్లాన్ పబ్లికేషన్స్ ఎడిటర్ శ్రీ ఇ. వి. పద్మనాభన్ తనకొక చెదిరింపులేఖ (ఆకాశరామన్న లేఖ) వచ్చినట్లు చెప్పి తా నావిషయం పోలీసు అధికారులకు చెప్పినప్పటికీ వారు తగు చర్యలు తీసుకోలేదని భావించిన ఆరోపణపై నేడు ఐ. జి. పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ ఎట్టి ఆకాశ రామన్న లేఖనూ శ్రీ పద్మనాభన్ తనకుగాని ఇతర పోలీసు అధికారులకు గాని అందజేయలేదని పోనీ లేఖ విషయం తెలుసనైనా లేదనీ స్పష్టంచేశారు.

శ్రీ పద్మనాభన్ ఒక బాంబు ప్రేలుడు ప్రమాదంలో గాయపడిన విషయం పాఠకులెరిగినదే. (ఈ సంఘటనకు చెందిన తొలి విశేషాలు కొన్ని 2 వ పేజీలో-సం:).

బాంబు ప్రేలుడును గురించి దర్యాప్తు జరుపడానికి మద్రాసునుండి వచ్చిన ప్రేలుడు పదార్థాల అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు శ్రీ బి రంజిత్‌లాల్ తన దర్యాప్తు నేడు పూర్తిచేశారు. మరో వారం దినాల్లో ఆయన నివేదిక అందజేస్తారు ——

కరీంనగర్ - వరంగల్లుల్ని కలుపుతూ డీలక్స్ సర్వీసు

మే 25 నుంచి హైద్రాబాద్ నుండి ఏర్పాటు: గుంటూరు బస్సు విజయవాడవరకు పొడిగింపు

హైద్రాబాద్, మే 23

హైదరాబాద్-గుంటూర్ల మధ్య నడుస్తున్న డీలక్స్ సర్వీసును 25 వ తేదీనుండి విజయవాడ వరకు పొడిగించడానికి రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్ణయించింది. దీనితో హైదరాబాద్, విజయవాడల మధ్య, 5 ఎక్స్‌ప్రెస్‌బస్ సర్వీసులు నడుస్తాయన్న మాట (వాటివేళలు: 6-30, 7-00, 10-30, 12-30, 3-00).

ఇప్పుడు విజయవాడ వరకు పొడిగించబడుతున్న డీలక్స్ బస్సు సర్వీసుకు వెడిన బస్సు హైద్రాబాద్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి గుంటూరు మీదుగా విజయవాడకు సాయంత్రం 5-55 లకు చేరుతుంది. అలాగే విజయవాడనుండి 6-45 లకు బయలుదేరి హైద్రాబాద్‌కు సాయంత్రం 5-40 లకు చేరుతుంది.

కరీంనగర్ -వరంగల్లులకు డీలక్స్ బస్సులు

హైద్రాబాద్‌నుండి కరీంనగర్ మీదుగా వరంగల్లుకు యీనెల 25 నుండి డీలక్స్‌బస్సు ఒకటి నడుపబడుతుంది. ఈ బస్సు హైద్రాబాద్‌లో ఉదయం 5-30కు బయలుదేరి 9-50 లకు కరీంనగర్‌చేరి తిరిగి అక్కడ 12 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ చేరుతుంది. అదే బస్సు వరంగల్లులో 4 గంటలకు బయలుదేరి రాత్రి 8-15 లకు హైద్రాబాద్ చేరుతుంది. ఇలాగే మరో డీలక్స్‌బస్సు హైద్రాబాద్‌నుండి 7గంటలకు బయలుదేరి వరంగల్లుకు 12గంటలకు చేరుతుంది; తిరిగి అక్కడ 12-45లకు బయలుదేరి 8గంటలకు కరీంనగర్ చేరుతుంది. అదేబస్సు కరీంనగర్‌లో 4గంటలకు బయలుదేరి హైద్రాబాద్‌కు రాత్రి 8-25లకు చేరుకుంటుంది.

ఈరెండురూట్లలోను యీబస్సులు రాజీగండ్, భువనగిరి, ఆలేరు, జనగామ, కాజీపేట, హనుమకొండ, వరంగల్, హుజూరాబాద్, మానకొండూరు, కరీంనగర్, శనిగరం, సిద్దిపేట, సజ్జాపురంలలో ఆగుతాయి హైదరాబాద్‌నుండి వరంగల్లుకు రు. 6-20. హైదరాబాద్‌నుండి కరీంనగర్‌కు రు 6, కరీంనగర్‌నుండి వరంగల్లుకు రు. 3 వసూలు చేయబడుతాయి

— —

హయాత్‌నగర్ బ్లాకులో సహకార మార్కెటింగ్ సంఘం స్థాపన కృషి

హైదరాబాద్, మే 23

హైదరాబాదు జిల్లా హయాత్‌నగర్ అభివృద్ధిమండలానికి సహకార మార్కెటింగ్ సంఘాన్నొకదానిని స్థాపించేవిషయంలో ప్రారంభసన్నాహాలన్నీ పూర్తయ్యాయి ప్రస్తుతానికి 868 మంది సభ్యులతోనూ సుమారు ఎనిమిదివేల రూపాయల వాటాధనంతోను ఈసంఘాన్ని నెలకొల్పనుద్దేశించారు. ఈ నెల 13వ తేదీన అభివృద్ధిమండల కార్యాలయావరణలో జరిగిన సంఘసంస్థాపకుల సమావేశంలో యీ సంఘాన్ని నమోదుచేయడానికి నిశ్చయించారు సమావేశానికి అధ్యక్షత వహించినవారు శ్రీ యుతులు ఎన్. మధుసూదన రెడ్డి, వై. లింగారెడ్డి, భీమసేన, టి రామయ్యగుప్త, వి. శంకరయ్య, జి రంగదాసు, పి రామ్‌రెడ్డి, జి. సీతారామశర్మ. శ్రీయుతులు శంకరమ్మగారలతో అడ్‌హాక్ మేనేజింగ్ కమిటీని ఎన్నుకున్నారు

గుండేపూడిగ్రామంవద్ద దొరికిన ప్రాచీన నాణెములు

చాళుక్యులనాటివనిఅభిప్రాయం

(మా విలేఖరి)

మహబూబాబాద్, మే 23

ఇక్కడికి సమీపానగల గుండేపూడి గ్రామంవద్ద ఒకచెరువు అలుగు మరమ్మతు సందర్భంగా నేలను త్రవ్వుతున్నప్పుడు ప్రాచీన నాణెములు, బంగారుతీగలుగల ఒక మట్టిపాత్ర బయటపడింది. అందులోని నాణెములపై ఒకప్రక్కనే వ్రాయబడిన లిపి పాలీభాషగా భావింపబడుతున్నది. ఈనాణెములు చాళుక్యుల కాలం నాటివని కూడా అనుకుంటున్నారు.

గతమార్చి 23న బుర్హాన్‌పూర్, రఘునాథపాలెములకు చెందిన ఇరువురు కూలీలు అలుగు మరమ్మతునై భూమి త్రవ్వుతుండగా ఈనాణెములు బంగారుతీగెగల పాత్ర లైటపడింది. అందులోని మొత్తం బంగారం విలువ రు. 1500 ఉంటుందని అంచనా వేయబడింది. దానిని ఇరువురుకూలీలూ సమంగా పంచుకున్నారు. ఈవిషయం తెలిసి మహబూబాబాద్ తాసిల్దార్ శ్రీ సీతారామదాసు ఆకూలీలవద్దకుపోయి అందంగానున్న నాణెములు, తీగె స్వాధీనపరచుకున్నారు. బంగారునాణెములు ఇప్పుడు 10నయా పైసల నాణెంతో ఉన్నవి.

వ్యాయామ విద్య, వినోద కార్యక్రమాలు

కేంద్ర సలహా మండలి పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మే 23

విస్తృత ప్రాతిపదిక పై పర్వర చి. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులను చేర్చి వ్యాయామ విద్య, వినోద కార్యక్రమాలు కేంద్ర సలహా సంఘాన్ని భారత ప్రభుత్వం పునర్నిర్మించింది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలో వ్యాయామ విద్య, వినోద కార్యక్రమాల విషయం చూస్తున్న సంయుక్త కార్యదర్శి ఈ మండలి అధ్యక్షులుగా ఉంటారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఒకరు చొప్పున ఆయా రాష్ట్రాల ప్రతినిధులు, అంతర్విశ్వ విద్యాలయ మండలి ప్రతినిధి, పాటియాలాలోని జాతీయ క్రీడల సంస్థ డైరెక్టరు, వివిధ విషయాలపై ప్రాతినిధ్యం వహించేందుకై కేంద్ర ప్రభుత్వం నామినేటు చేసే అయిదుగురు సభ్యులు, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ యొక్క ఆర్థిక ఉపసలహాదారు ఈమండలిలో సభ్యులుగా ఉంటారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వ్యాయామ విద్య వినోద కార్యక్రమాల విషయమును పర్యవేక్షిస్తున్న ఉప కార్యదర్శి ఈ మండలి సభ్యుడు-కార్యదర్శిగా ఉంటారు.

వ్యాయామ విద్య, వినోద కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై అందును ముఖ్యంగా వివిధ సంస్థలలో శిక్షణ ప్రమాణాలను పెంచడానికి, సమన్వయపరచడానికి సంబంధించి ఈ మండలి కేంద్ర ప్రభుత్వానికి సలహాలను ఇస్తుంది. పైలక్ష్యాలను సాధించేందుకై సిఫార్సులను కూడా చేస్తుంది. వ్యాయామ విద్య, వినోద కార్యక్రమాల సంస్థలకు ఈయవలసిన ఆర్థిక సహాయం, ఇతర సహాయంవంటి విషయాలకు సంబంధించి కూడా ఈ సంఘం భారత ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

రష్యా సహాయానికి శ్రీపాటిల్ ధన్యవాదాలు

మాస్కో, మే 23

రష్యా భారతదేశానికి చేయుచున్న సహాయానికి ఆ దేశ ప్రజలకు, ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాని నికితా క్రుశ్చేవ్‌కు నిన్న తన గౌరవార్థం కిన్‌లో యేర్పాటు చేయబడిన విందులో ప్రసంగిస్తూ భారత ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ధన్యవాదాలర్పించారు.

రష్యా సహాయంవల్ల భారతప్రజలు తమశక్తిపై నమ్మకము కుదుర్చుకోగలిగారని శ్రీ పాటిల్ అన్నారు.

రాజమండ్రిలో కమ్యూనిస్టు పార్టీ 9వ సమావేశం

రాజమండ్రి, మే 23

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ 9 వ సమావేశం జూన్ 8 నుండి 11 వరకు యిచట జరుపుటకు నిర్ణయము జరిగింది.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ పాల్గొనున్న యీ సమావేశం వచ్చే సాధారణ ఎన్నికలకై రాష్ట్రపార్టీ కార్యక్రమాన్ని రూపొందిస్తుందని తెలియుచున్నది.

సిల్చార్ కాల్పులకు నిరసన

ఒక రోజు సమ్మెకై ట్రేడ్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, మే 23

ఈ నెల 19 న సిల్చార్‌లో జరిగిన పోలీస్ కాల్పులకు నిరసనగా రేపు పశ్చిమ బెంగాల్‌లోని కార్మికులు ఉద్యోగులు సాధారణ సమ్మెను జరుపాలని యునైటెడ్ ట్రేడుయూనియన్ కాంగ్రెసు కార్యదర్శి జతిన్ చక్రవర్తి ఎం. ఎల్. ఎ. బెంగాల్ రాష్ట్రీయ ట్రేడుయూనియన్ అధ్యక్షులు డాక్టర్ రానెన్ సేన్ ఎం ఎల్.ఎ. అపీల్ చేశారు.

శ్రీ సెతల్‌వాడ్, క్రుశ్చేవ్ సమావేశం

మాస్కో, మే 23

భారత అటార్నీ జనరల్ శ్రీ ఎమ్.సి. సెతల్‌వాడ్, ఆయన భార్య నిన్న రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను కలిశారని టాస్ వార్తా సంస్థ వర్తకటించింది.

విలువ దేశాలమధ్యశాంతి, స్నేహాలు పెంపొందుటలో న్యాయశాస్త్రం, న్యాయవేత్తల పాత్రను గూర్చి వారు చర్చించారట. ఈ సందర్భమున రష్యా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయాధికారి అలెగ్జాండర్ గోర్కిన్, ప్రాసెక్యూటర్ జనరల్ రోమన్‌రుడెంకో కూడ యున్నారని టాస్ ప్రకటనలో పేర్కొనబడింది.

స్థిర సం॥ అధిక జ్యేష్ఠ శు॥ పంచమి
శ. 12-58 పూ॥గ. వ. 11-10
రా. వ. 6-59 వెలు: 8-48 వరకు
రోహిణీ కార్తె
(శాలివాహన శకము: 3-8-1883)
24-5-1961 బుధవారము

"శౌచాది గుణము లెడలుట నీచత్వము వాటిలంగ నిశ్చలమతి దుష్టాచరితమైన జపవిధి నా చెప్పిన సుగతి దేదు నరకము దెచ్చున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

24 మే 1961

బుధ వారము

తెలంగాణలో వైద్యసదుపాయాలు

తెలంగాణ ప్రాంతము ఆంధ్రప్రదేశ్‌లో మిక్కిలి వెనుకబడిన ప్రాంతమను సత్యము అందరికీ తెలిసియే యున్నది. రెండునూర్ల సంవత్సరాలనుండి యీ ప్రాంతములో ఆరోగ్య, వైద్య, విద్యా సౌకర్యాలు పూర్తిగా లోపించి యుండినవి. పోలీసుచర్య జరిగి యిప్పటికి పన్నెండు సంవత్సరాలు గడచిపోయినవి. ఈ పన్నెండు సంవత్సరాలలో యీ ప్రాంతముయొక్క అభివృద్ధికి కొంత కృషి జరిగినప్పటికిని యింకను అమలు జేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు యెన్నియోకలవు; ఈప్రాంతము యొక్క అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన ఆవశ్యకత యెంతయో కలదు.

గడచిన కొన్ని సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతము నందలి గ్రామాలలో కొన్ని వైద్యశాలలు యేర్పాటు చేయబడినవి. కాని యీవైద్యశాలల పరిస్థితి తృప్తికరముగా లేదు. వైద్యశాఖ యీ విషయమై తగు శ్రద్ధ వహించినచో యీ వైద్యశాలల పరిస్థితి బాగుపడగలదని మేము బహు పర్యాయములు సంపాదకీయముగా సూచించి యున్నాము. అయినప్పటికిని యీ విషయమై తగు శ్రద్ధ తీసికొనబడుట లేదని అనుభవము ఋజువు చేయుచున్నది. ఆరోగ్య వైద్యశాఖల యొక్క యిటువంటి అశ్రద్ధ మిక్కిలి శోచనీయము. వివిధ ప్రాంతాల వైద్యశాలల పరిస్థితిని గూర్చి అప్పుడప్పుడు మాకు అక్కడి విలేఖరులు వ్రాసి పంపుచున్న వార్తలను ప్రకటించుచున్నాము. ఈ వార్తలు వివిధ ప్రాంతాలలోని వైద్యశాలల పరిస్థితి యెంత అసంతృప్తికరముగా నున్నదో తెలియజేయుచున్నవి.

నిన్నటి మా పత్రికలో ప్రకటితమైన రెండు వార్తలు గమనించదగి యున్నవి. ఇందులో ఒకటి మంథెన విలేఖరి పంపిన వార్త; మరొకటి గద్వాల విలేఖరి పంపినవార్త. మంథెన విలేఖరి పంపిన వార్త ప్రకారము గడచిన నాలుగు నెలల నుండి తాలూకా కేంద్ర వైద్యాలయములో వైద్యుడు లేడనియు, యిందువలన అక్కడి ప్రజలకు చాల యిబ్బంది కలుగుచున్నదనియు ఆరోగ్య మంత్రి గారు మంథెనకు వెళ్ళినప్పుడు ప్రజల పక్షాన వివరించుట జరిగినట్లు తెలియుచున్నది. గద్వాల విలేఖరి వ్రాసిన జాబులో "...ఇటీవల కొన్ని మాసముల నుండి నిష్కారణముగా మెడికల్ డిస్పెన్సరీ మూసివేయబడినది ... కొన్ని నెలల నుండి ఒక లేడీ డాక్టరుతప్ప మగడాక్టరు లేడు" అని తెలియజేయబడినది. ఈ రెండు ప్రాంతాలనుండియే కాక తెలంగాణములోని అనేక ప్రాంతాలనుండి యిటువంటి జాబులు మాకు వచ్చుచున్నవి. ఇంతకు పూర్వము గూడ మేము యీ విషయమై ప్రస్తావించియున్నాము. అయినప్పటికిని పరిస్థితిని అభివృద్ధిచేయుటకు యెటువంటి యేర్పాటులు జరుగలేదని యీ వార్తలు ఋజువు చేయుచున్నవి. ఇదిమిక్కిలివిచారకరమైనసంగతి. తాలూకా కేంద్రాల్లోని వైద్యశాలలే డాక్టరులేక, తగు ఔషధాలు లేక, కావలసిన పరికరాలు లేక, నిరుపయోగకరముగా వైద్యశాలలు పరిణమించుచుండగా, చిన్న చిన్న ప్రదేశాలలోని వైద్యశాలల సంగతి వేరుగా తెలియజేయవలసిన ఆవశ్యకత లేదు. ఆరోగ్య వైద్యశాఖలయందు అలసత్వమును తొలగించవలసిన అవసరము కలదు.

రాజధానీనగరములో వైద్యశాలల పరిస్థితి గూడ తృప్తికరముగా లేదని తెలియుచున్నది. రోగులకు సకాలములో వైద్యశాలల యందు ప్రవేశము దొరకుట లేదనియు, ప్రవేశము దొరికిన తరువాత గూడ బీదరోగుల పట్ల తగు శ్రద్ధను చూపించుట లేదనియు, వైద్యశాలలు ఉండవలసినంత శుభ్రముగా నుండి, చేయవలసినంత సమర్థవంతముగా పనిజేయుట లేదనియు మాకు వార్తలు అందుచున్నవి. అందుచేత యీ పరిస్థితిని నివారించుటకొరకు ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన తక్షణ ఆవశ్యకతగలదు. ప్రమత్తత, అశ్రద్ధ నివారింపబడి, వైద్యశాలలు ప్రజలకు ఉపయోగకరముగా పనిజేయుటకు కావలసిన కట్టుబాటులు, యేర్పాటులు చేయవలసి యుండును.

పాకిస్తాన్ విమానాలచే అఫ్ఘాన్లపై బాంబుల ప్రయోగం

కరాచి, మే 23

పాక్-అఫ్ఘాన్ సరిహద్దుపై అఫ్ఘాన్ పటాలములు ఆక్రమించుకున్న పాక్ భూభాగంపై పాకిస్తాన్ విమానదళం నిన్న రెండవ పర్యాయం బాంబులను వేసింది. విమానదళం సాగించిన యీ బాంబుల వర్షం విజయవంతంగా జరిగిందని అధికారరీత్యా వెల్లడించబడింది.

అఫ్ఘాన్ ఏజంట్ బాద్‌షాగుల్, అఫ్ఘాన్ సైనికులకు వ్యతిరేకంగా బజౌర్ సమీపాన బంగన్ డాయిల్ గ్రామంలో యీ విమాన చర్యలు తీసుకోబడినవి.

వరంగల్ కిల్లీ షాపుల అసోసియేషన్ ద్వితీయ వార్షిక సభలు

వరంగల్, మే 23

వరంగల్ కిల్లీషాపు అసోసియేషన్ కార్యవర్గ ఆత్యవసర సమావేశము శ్రీరామలింగేశ్వరాలయములో అసోసియేషన్ అధ్యక్షులు (ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్స్ ఫెడరేషన్) అడవాక్ కమిటీ కన్వీనర్ శ్రీ రాజమౌళి గారి అధ్యక్షతన 17 వ తేదీన సమావేశమై సుమారు రెండుగంటలచర్చానంతరము గత మార్చి 9 వ తేదీన జరుగవలసియున్న ద్వితీయ వార్షిక మహాసభను వచ్చే నెల జూన్ 11 వ తేదీన జరుపుటకు నిర్ణయించబడినది.

వార్షిక మహాసభ కార్యక్రమాలను నిర్వహించుటకు శ్రీయుతులు నలివెల మౌళి, జి. మల్లేశం, మడిపెల్లి మల్లయ్య, పి. సత్యయ్య, కె. దయానంద్ లతో ఒక ఆహ్వాన సంఘం యేర్పాటు చేయబడింది. దీనికి శ్రీ మల్లేశం అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

జాన్సన్-నెహ్రూ సంభాషణలు

ఇరువురు నాయకుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

రెండు రోజులుగా తాము జరిపిన సంభాషణల గురించి ప్రధాని నెహ్రూతో వైస్ ప్రెసిడెంటు లిండన్ జాన్సన్‌లు ఒక జాయింటు ప్రకటన చేస్తూ, "మా ఉభయ దేశాల పరస్పర ప్రయోజనాలకు, సమస్యలకు సంబంధించిన అనేక విషయాల మీద చర్చలు జరిపాము" అని పేర్కొన్నారు.

ప్రెసిడెంటు కెనడీ హృదయపూర్వకాభివందనలను శ్రీ నెహ్రూకు శ్రీ జాన్సన్ అందజేసి, తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రెసిడెంటు కెనడీకగల శ్రద్ధను, కష్టాలనుగట్టెక్కి దారిద్ర్యాన్ని నిర్మూలించుకోడానికి ఇండియా జరుపుతున్న మహా సమరానికి ఆయన పొందుతున్న ఆనందాన్ని తెలియపరిచారు.

ఉభయులు కలిసి చర్చించుకొని, సంతృప్తితో ఒప్పందానికి వచ్చిన అంశాలు ఎనిమిది ఉన్నాయని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ అంశాలు ఇవి:-

అమెరికన్ సహాయం

ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళికకు అమెరికాచేసే సహాయం తగినంత హెచ్చుగాను, ఫలప్రదమైన రూపములోను ఉంటుందని ప్రెసిడెంటు కెనడీ ఆశిస్తున్నారనీ, అయితే ఈ సహాయము అమెరికన్ కాంగ్రెసు నిర్ణయాల మీద ఆధారపడి ఉంటుందనీ వైస్ ప్రెసిడెంటు జాన్సన్ అన్నారు. ఇండియా అభివృద్ధి ప్రణాళికల పట్ల ప్రెసిడెంటు కెనడీకి గల శ్రద్ధకు ప్రధాని నెహ్రూ సంతృప్తి వెలిబుచ్చారు.

అజ్ఞానం, దారిద్ర్యం, వ్యాధులు

"మానవ కోటికి సమాన శత్రువులైన" వీటి మీద మరింతగా పెద్ద ముట్టడి జరిపి తీరాలనీ, ఇది శాంతి స్వాతంత్ర్యాల మనుగడకు ప్రథమ సోపానముగా జరగాలనీ, ఉభయ నాయకులు ఏకీభవించారు.

భూ సంస్కరణలు

అనేకఅభ్యుదయ లోపదేశాలలో ఫలప్రదమైన భూ సంస్కరణల అవసరము ఉన్నదనీ, ఎవరైతే హెచ్చు దుస్థితిలో ఉన్నారో వారు ఆర్థికాభివృద్ధి వల్ల కలిగే ప్రయోజనాలు పొందాలని, ఉభయులు ఏకీభవించారు.

విద్యారంగం

ఒక దేశము ఆర్థికాభివృద్ధికి విద్యారంగాభివృద్ధి చాల ముఖ్యమైనదని ఉభయ నాయకులు ఒప్పుకున్నారు.

లావోస్

లావోస్‌లో యుద్ధ విరమణ జరిగేటట్టు సహాయపడినందుకు శ్రీ జాన్సన్ ప్రధాని నెహ్రూకు అభినందనలు తెల్పి, ఆ దేశంలో నిజముగా స్వతంత్రమైన, తాటస్థ్యంగాఉండే ప్రభుత్వం ఏర్పడాలని ప్రెసిడెంటు కెనడీ ఆశిస్తున్నారని చెప్పారు. ఆ లక్ష్యాన్ని ప్రధాని నెహ్రూ ఆమోదించి, అది సాధించబడేందుకు తాను తోడ్పడుతుంటానని చెప్పారు.

శాంతికై అంతరిక్ష వినియోగం

అంతరిక్ష పరిశోధనలలో చిరకాలముగా తనకు శ్రద్ధఉన్న విషయాన్ని శ్రీ జాన్సన్ చెప్పి, కమ్యూనికేషన్ల అభివృద్ధికి గల అవకాశాన్ని గురించి, మానవ కోటికి ప్రయోజనాల నిమిత్తము వాతావరణ ఉపగ్రహాల ప్రయోగము గురించి వివరించారు.

ఇటువంటి శాస్త్రీయ కార్యక్రమాలలో అభ్యుదయ లోపముగల దేశాల శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు కూడా పాల్గొనేటట్టు అమెరికా వాటిని విస్తృతపరచాలని వాంఛిస్తున్నదని కూడా శ్రీ జాన్సన్ చెప్పారు. ఈ విషయములో ఇండియా తంపున శ్రీ నెహ్రూ చాలా శ్రద్ధాసక్తులు చూపి, తాను దీనిని గురించి గటిగా యోచిస్తానన్నారు.

శాంతి దళం

అభ్యుదయ లోప దేశాలలో స్వచ్ఛంద అమెరికన్ వాలంటీర్లతో కూడిన శాంతి దళంచేసే సేవ గురించి ఉభయ నాయకులు చర్చించారు. ప్రెసిడెంటు కెనడీ నెలకొల్పిన ఈ శాంతి సభ్యులకు చక్కని శిక్షణ యిచ్చి తయారు చేయడము చాలా ముఖ్యమని ప్రధాని నెహ్రూ నొక్కి వక్కాణించారు.

ఎలక్ట్రిసిటీ అభివృద్ధి

ఈ విషయములో ఉభయులు కూడా గట్టిగా సమాన శ్రద్ధ చూపారు. ఇండియా రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో ఎలక్ట్రిసిటీ అభివృద్ధికి అమెరికా చేసిన సహాయము పట్ల ప్రధాని నెహ్రూ సంతృప్తి వెలిబుచ్చి, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో ఎంత హెచ్చుగా ఎలక్ట్రిసిటి అభివృద్ధి అవసరమో శ్రీ జాన్సన్‌తో చర్చించారు.

అభ్యుదయ లోపము గల దేశాలకు సహాయపడే నిమిత్తము తన సాధన సంపదలను వినియోగించదలచిన అమెరికాకు, ఆకలి అవిద్య, వ్యాధుల నిర్మూలన కాండలో ఇండియా అనుభవాలు అమూల్యంగా ఉండగలవని వైస్ ప్రెసిడెంటు జాన్సన్ చెప్పిన మాటల సారాంశమని జాయింటు ప్రకటన తెల్పుతున్నది. ఈ సమస్యల మీద తాము ఉభయులు సన్నిహితంగా సంప్రదింపులు సాగిస్తుండాలనే వాంఛను వెలిబుచ్చారు.

"వైస్ ప్రెసిడెంటు జాన్సన్ తలపెట్టిన కార్యభారానికి, ఉభయుల అభిప్రాయాలను నిస్సంకోచంగా మైత్రిగా వెలిబుచ్చుకోడానికి అవకాశము కలిగినందుకు ప్రధాని నెహ్రూ మిక్కిలి సంతోషపడ్డారు" అని జాయింటు ప్రకటనలో ఉన్నది.

తమ జాయింటు ప్రకటన పాఠం ప్రతిని ఉభయ నాయకులు ఆమోదించారు. శ్రీ జాన్సన్ తాజ్‌మహల్‌ను, ఆగ్రా ప్రాంతంలో గ్రామాలను చూడటానికి వెళ్ళేముందర, అస్సాంలో మూడు రోజుల పర్యటనకై నెహ్రూ, బయలుదేరి ముందర ఇది జరిగింది. నేటి ఉదయం ఉభయ నాయకులు జరిపిన సమావేశానికి అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రైత్, ఇండియా విదేశ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ, విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయ్ కూడా హాజరయ్యారు.

ఇ. వి. పద్మనాభన్ కేసు

హైదరాబాదు, మే 23

ఫ్లాష్ పబ్లికేషన్స్ సంపాదకులు, తెలంగాణ మహాసభ్యుడు కార్యదర్శి శ్రీ ఇ. వి. పద్మనాభన్ కేసు విషయములో నగర పోలీసు నేరశాఖకు పరిశోధనలందు తోడ్పడుటకు ప్రేలుడు పదార్థాల అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చిరంజీత్‌లాల్ (మద్రాసు) నిన్న యిచటికి వచ్చారు.

ప్రేలుడు సంభవించిన గదిని శ్రీ చిరంజీత్‌లాల్ నిన్న దినమంతా పరిశీలించారు. అచట పడియున్నట్టి శాలిన ముక్కలను, ప్రేలుడు వస్తువుమండి బయటికి వచ్చిన పదార్థాలను ఆయన సేకరించారు. నేడు, రేపు కూడా ఆయన పరిశోధనలు సాగిస్తారు.

శ్రీ పద్మనాభన్ వైద్యశాలలో కోలుకుంటున్నారు. ఆయన పోలీసుకు రెండు పర్యాయాలు వాఙ్మూలము యిచ్చారు. అపరిచిత పిల్లవాడిచ్చిన బంగీని విప్పుచుండ అది ప్రేలిందని మొదటి వాఙ్మూలంలో తెలిపారు. ఆ తర్వాత మరురోజు యిచ్చిన వాఙ్మూలంలో తాను బంగీపై స్ప్రింగ్‌మాదిరి వస్తువును చూచి క్రిందపడవేశానని, అది తన తండ్రి పేరయుండిందని తెలిపాడు.

పూనాలో గాలివాన

తిరిగి విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం

పూనా, మే 23

నిన్న సాయంత్రం భారీఎత్తునవచ్చిన గాలి వానవల్ల పూనా నగరములో తిరిగి విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగి అంధకారంలో పూనానగరం మునిగిపోయింది. టెలిగ్రాఫ్ టెలిఫోన్ వైర్లు కొన్నిచోట్ల తెగిపోయి కమ్యూనికేషన్స్‌కు అంతరాయంవర్షించింది. 350 ఇండ్లకు ఈ గాలివానవల్ల నష్టం కలిగింది కూడా.

కలకత్తా ఆంధ్రసాహిత్య పరిషత్తు ప్రథమవార్షికోత్సవం

కలకత్తా, మే 23

కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రథమ వార్షికోత్సవం మే 24 వ తేదీ సాయంత్రం 6 గంటలకు "మహారాష్ట్ర నివాస్" కలకత్తా – 26 లో జరుగుతుంది. భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు నీలం సంజీవరెడ్డి గారు అధ్యక్షత వహిస్తారు. "మహాకవి" పుట్టపర్తి నారాయణాచార్యులు; "కవి శేఖర" కాళిదాస్ రాయ్‌గార్లకు సన్మానం జరుగుతుంది. పరిషత్తు నిర్వహిస్తున్న తెలుగుతరగతులలోకృతార్థులైనవిద్యార్థులకు యోగ్యతాపత్రాలు యివ్వబడతాయి. "వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రచురించిన "వార్షికోత్సవ సంచిక"ను డాక్టరు సంజీవరెడ్డి ఆవిష్కరిస్తారు. పరిషత్తు నిర్వహించిన కథానిక, కవితల పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం జరుగుతుంది.

1959లో సాధారణ భీమా వ్యాపారం

ప్రీమియముల మొత్తము 33 కోట్లకు పెంపు

న్యూఢిల్లీ, మే 23

భారతదేశములోని అన్నితరగతుల సాధారణ భీమా వ్యాపారము తాలూకు ప్రీమియముల ద్వారా వచ్చిన నికరాదాయం 1959లో 15.02 కోట్లకు పెరిగింది.

1958లో ఆరిత్యా వచ్చిన నికరాదాయము 72.98 కోట్లు. 1959 లో అగ్నిప్రమాద రక్షణ భీమాద్వారా 5.14 కోట్లు, నౌకా ప్రమాద రక్షణ భీమావల్ల 2.63 కోట్లు వచ్చాయి. భారతీయులుకాని భీమా దార్ల వల్ల భారతదేశములో ప్రీమియముల ద్వారావచ్చిన నికరాదాయం నౌకా ప్రమాద రక్షణ యితర రకాల భీమా ద్వారా 1959లో వచ్చిన మొత్తము 1958లోవచ్చిన మొత్తంకంటె అధికం. అయితే అగ్నిప్రమాద రక్షణ భీమా వల్ల వచ్చిన మొత్తము మాత్రము కొంచెము తక్కువ. 1959లో వచ్చిన మొత్తము 7.45 కోట్లు. అందులో 3.19 కోట్లు అగ్నిప్రమాద రక్షణ భీమావల్ల, 1.81కోట్లు నౌకాప్రమాద రక్షణ భీమావల్ల, 2.45 కోట్లు ఇతర రకాల భీమావల్ల లభించాయి. విదేశాలలో వుంటున్న భారతీయులు చేసిన భీమావల్ల ప్రీమియములరీత్యా వచ్చిన నికరాదాయముకూడా 1958 లోకంటె 1959లో ఎక్కువ. ఆరీత్యా వచ్చినది 1959 లో 18.32 కోట్లు. అందులో అగ్నిప్రమాదరక్షణ భీమా ద్వారా 7.28 కోట్లు, నౌకాప్రమాద రక్షణ భీమావల్ల 2.49 కోట్లు, యితర రకాల భీమావల్ల 8.55 కోట్లు వచ్చాయి.

భారతదేశములో సాధారణ భీమా వ్యాపారపు సూచి 1959లో 10.5 పాయింట్లు పెరిగింది. 1958లోని పెరుగుదల 6.4 పాయింట్లు.

భారతప్రభుత్వ భీమా కంట్రోలరు చేత యిప్పుడే ప్రచురించబడిన భారత భీమాదర్శిని, 1960లో పై సమాచారము యివ్వబడింది.

భీమా కంపెనీలు

1960 డిసెంబరు 31వ తేదీనాటికి 1938 సంవత్సరపు భీమాచట్టముక్రింద భీమా వ్యాపారము చేసుకోడానికి 166కంపెనీలు నమోదు చేయబడ్డాయి. అందులో 88 భారతీయ కంపెనీలు, 78 విదేశ కంపెనీలు, జీవిత భీమా కార్పొరేషను పై సంఖ్యలో చేరలేదు.

భారతీయ కంపెనీలలో 39 కంపెనీల రిజిస్టర్డు ఆఫీసులు మహారాష్ట్రములో వున్నాయి. ప్రీమియముల ద్వారా వచ్చే నికరాదాయం మొత్తములో నూటికి 62 వంతులు ఆ కంపెనీలకే చెందుతున్నది. విదేశ కంపెనీలకు భారతదేశములో ప్రీమియముల ద్వారా వచ్చే నికరాదాయములో నూటికి 71 వంతులు యునైటెడు కింగ్‌డమ్‌లోని 62 కంపెనీలకు చెందుతున్నది

వ్యాపారం పెరుగుదల

భారతదేశములో 1959వ సంవత్సరములో అగ్నిప్రమాద, నౌకప్రమాద రక్షణ, యితర రకాల భీమావల్ల వచ్చిన ప్రీమియముల మొత్తాలు వరుసగా 8.72 కోట్లు, 5.10 కోట్లు, 9.19 కోట్లు. విదేశ కంపెనీలకు వచ్చిన ప్రీమియముల మొత్తాలు వరుసగా 4.94కోట్లు, 2.47 కోట్లు, 2.77కోట్లు. భారతీయ కంపెనీలకు విదేశాలలో వచ్చిన ప్రీమియముల మొత్తాలు వరుసగా 1.99 కోట్లు, 1.74 కోట్లు, 3.31 కోట్లు. భారతీయ కంపెనీలకు స్వదేశములోనూ, విదేశాలలోనూ వచ్చిన ప్రీమియముల మొత్తము 1958 లో కంటె 1959లో విదేశాలలో జరిగిన అగ్నిప్రమాదరక్షణ భీమావిషయంలో తప్ప మిగతా వాటిలో ఎక్కువ. భారతదేశములోని విదేశ భీమా కంపెనీలకు వచ్చిన ప్రీమియము 1958లో కంటె 1959లో ఎక్కువ. భారతదేశములోని ప్రీమియముల మొత్తము ఆదాయం, నికరాదాయాలు రెండింటి విషయములోనూ భారత కంపెనీల వాటా నౌకాప్రమాద రక్షణ భీమా విషయములోతప్ప, మిగిలిన వాటన్నింటిలో 1958లో కంటె 1959 లో ఎక్కువ.

ఆదాయం, వ్యయం

భారతీయభీమాకంపెనీల మొత్తం ఆదాయము రు. 28.78 కోట్లు. దేశములో ప్రీమియముల ద్వారా వచ్చిన మొత్తము రు. 15.02కోట్లు, విదేశాల నుంచి వచ్చిన ప్రీమియముల మొత్తం రు. 13.32 కోట్లు; వడ్డీ, డివిడెండ్లు, అద్దెల ద్వారా వచ్చిన మొత్తము 0.38 కోట్లు. ఇతరత్రా వచ్చిన ఆదాయం రు. 0.8 కోట్లు. ఆ కంపెనీల మొత్తం ఖర్చు రు. 25.51 కోట్లు. అందులో రు. 14.20కోట్లు క్లెయిముల పరిష్కారానికి, 3.64 కోట్లు కమీషను క్రింద, 7.40 కోట్లు ఖర్చులక్రింద, 0.27కోట్లు చిల్లర ఖర్చులకూ అయాయి.

మేనేజిమెంటు ఖర్చులు రు. 0.16 కోట్లు; చెల్లించిన పన్నులు రు. 1.09 కోట్లు, ప్రత్యేక నిధులకు, అకౌంట్లకు బదలాయించిన మొత్తము రు. 0.28 కోట్లు. 1959 సంవత్సరానికి చెల్లించిన డివిడెండ్ల మొత్తం రు. 0.24 కోట్లు, చిల్లరఖర్చులు రు. 0.20కోట్లు.

ఆస్తులు

భారత భీమా కంపెనీల ఆస్తుల విలువ 1959 డిసెంబరు 31 నాటికి రు. 57.04 కోట్లు. 1958 డిసెంబరు 31 నాటి మొత్తము రు. 51.93కోట్లు; 1957 డిసెంబరు 31 నాటికి రు 49.06 కోట్లు. 1959 డిసెంబరు 31 నాటికి మొత్తము ఆస్తులలో నూటికి 18.8 వంతులు ప్రభుత్వ సెక్యూరిటీల క్రింద, పబ్లిక్ సంస్థలలోనూ పెట్టుబడి పెట్టబడ్డాయి. అందులో 3.1 శాతము విదేశ ప్రభుత్వాల సెక్యూరిటీలక్రింద, 18 శాతము భారతీయ కంపెనీల షేరులక్రింద డిబెంచర్లక్రింద, 1.6 శాతము భూములు, గృహాలక్రింద, 21.8 శాతము డిపాజిట్లు, నగదు, స్టాంపులు, 7.4 శాతము చిల్లర ఆస్తులక్రింద వున్నాయి. మిగిలిన 22.4శాతం పరిశోధకుల వద్ద నిలవలు, రావల్సిన ప్రీమియములు వగైరా. అగ్నిప్రమాద రక్షణ భీమా వ్యాపార విషయములో భారతీయ భీమాకంపెనీలు తమ ప్రీమియముల ఆదాయములో నూటికి 33 వంతులు ఖర్చులు, పన్నులు, 14 వంతులు కమీషను క్రింద, 26 వంతులు క్లెయిములక్రింద ఖర్చుపెట్టగా 27 వంతులు మిగిలింది. విదేశ కంపెనీలు భారతదేశంలో జరిపిన భీమావ్యాపారములో యివి వరుసగా 36 శాతం, 14 శాతం, 22 శాతం వున్నాయి. మిగిలిన మొత్తము 28 శాతం.

నౌకాప్రమాద రక్షణ భీమా విషయంలో 1959లో భారతీయ కంపెనీలు ప్రీమియముల ఆదాయములో నూటికి 18వంతులు భారతదేశములో ఖర్చులక్రింద, పన్నులక్రింద, యితర ఖర్చులక్రింద వెచ్చించాయి. క్లెయిములక్రింద నూటికి 68 వంతులుపోగా 7 వంతులు మిగిలింది. విదేశ కంపెనీలు భారతదేశములో చేసిన వ్యాపారములో యివి వరుసగా 26 శాతం, 9 శాతం, 18 శాతం వున్నాయి. మిగిలినది 17 శాతం.

ఇతర భీమావ్యాపారము విషయములో 1959లో భారతీయ భీమా కంపెనీలు ప్రీమియముల మొత్తము ఆదాయములో 24 శాతము ఖర్చులక్రింద, పన్నులక్రింద, 18 శాతం కమీషన్ క్రింద, 54 శాతం క్లెయిముల క్రింద వెచ్చించగా 9శాతం మిగిలింది. విదేశ కంపెనీలు యీ వివరాలు వరుసగా 31 శాతం, 13 శాతం, 41 శాతం కాగా మిగిలినది 15 శాతం.

మేనేజిమెంటు ఖర్చులు

1959 లో అనేక విదేశ కంపెనీలు భీమాచట్టము 40 వ సెక్షన్ ఉల్లంఘించిన సందర్భాలు 1958 లో కంటె ఎక్కువ. ఆ విధముగా ఉల్లంఘించిన భారతీయుల కంపెనీలసంఖ్య 1958లో కంటె తక్కువ. ఆ విధముగా నిబంధనలను ఉల్లంఘించిన కంపెనీలకు హెచ్చరికలు చేయబడ్డాయి.

అడ్మినిస్ట్రేటరు పాలన క్రిందవున్న భారత్ ఇన్సూరెన్సు కంపెనీ, జూపిటర్ జనరలు ఇన్సూరెన్సు కంపెనీల జీవిత భీమా నిధులు 1959 డిసెంబరు 31 నాటికి వరుసగా రు. 8.95 కోట్లు, 2.90 కోట్లు. ఆ తేదీకి ఆ కంపెనీల వ్యాపారం వరుసగా రు.19.68, 1.73 కోట్లు. భారత్ ఇన్సూరెన్సు కంపెనీ జీవిత భీమా వ్యాపారం 1960 జూలై 6 వ తేదీ నుంచి జీవితభీమా కార్పొరేషను చట్టంలోని 45 వ సెక్షను మేరకు జీవితభీమా కార్పొరేషనుకు అప్పగించబడింది.

కంట్రోలరుకుపంపిన వివాదాలు

1960 లో 1938 వ సంవత్సరపు భీమా చట్టంలోని 47 ఎ సెక్షను మేరకు భీమా కంట్రోలరుకు ఒక దరఖాస్తు రాలేదు. 1960లో కంట్రోలరు రెండు దరఖాస్తుల విషయంలో నిర్ణయాలు చేశారు.

బొంబాయిలోని వార్డెన్ ఇన్సూరెన్సు కంపెనీని రద్దుచేయవలసినదిగా 1960

శ్రీనాథభారతము

శృంగారనైషధము (3)

దమయంతి యాతని పల్కులయందలి శోతును గ్రహింపనిది. ఆమె మాత్రము తీసిపోవునదా? నానావిధ చిత్రవాక్య రచనాచణయగు నామె నలునితో నిట్లనినది! "నేనడిగిన ప్రశ్నయొకటి, దానికి నీవొసఁగిన సమాధానమింకొకటి. నీ వంశకథ తెల్పుమని కోరఁగా నీవింతతడ వెవ్వరినో ప్రస్తుతించితివి. నీ వాక్కులు సరస్వతీ నదివలె నొకచోఁ బ్రకాశించియు నొకచో నిగూఢముగా నున్నవి. అదియటుండ.

"అధికతరులైనఁగాని దిశాధిపతులు
కాతుకము సాకు నీ వంశ కథలయందఁ
దప్పిగొన్నట్టివారికా దప్పిదీఱ
సలిలపూరంబు హితవొ? యాజ్యంబు హితవొ?"

అని యడిగినది. దిశాధిపతులెక్కువవారైనను సాకు నీ వంశ కథలయందే కాతుకము. దాహముగొన్నట్టివారికా దప్పితీరుటకు నీరిచ్చుటమేలో లేక నేయిపోయుటమేలో? యని యడిగినది.

దానికి నలుఁడు "వరళ కథయటుండనిమ్ము. ఏలన నైజమగు హీనతయున్నచోఁ జెప్పికొనుట చిన్నతనము. ఒకవేళ ఘనతయున్నచో నేనిప్పుడీవిధముగాఁ బ్రేమభావము వహించియుంటఁ జెప్పికొనుట యుచితముగాదు. కాని యింతమాత్రము చెప్పెదను. నేను రాజవంశ కరీయుండ ననినాఁడను. పైగాఁ దనపేరు తెలుపకుంటకై యింకొక యుపాయమరసి యెవ్వనికిఁగాని తనపేరు చెప్పికొనుట శాస్త్ర నిషిద్ధమని నాఁడను. సమక్ష వ్యవహారమునకు "నీవు సేన" అనుమాటలే శ్రవణ శ్రావణ యోగ్యములగుచుండఁగాఁ బేరుతో నిమిత్త మేమని నాఁడను.

అందులకు దమయంతి సరసములు సమయోచితములునగు పల్కులలోఁ బ్రతిబంధి రచనా చాతుర్యంబు మెరయ "నీ యవ్యయమును దెల్పి పేరు తెలుపకుండుట మమ్మాదరించినట్లగునే? నీవు మమ్ము వంచింపఁ దలతేని మేము నిన్ను వంచింపలేమా? పేరు చెప్పుట నీ కవచారమైనచో నీతో ముచ్చటించుట మాకు న్యాయమే? రూపమహనీయులైన మగవారలలో కుద్దాంతములందు మాటాడుట కులకన్యలకుచిత మే?" అనినది. ఆతఁడు రూపమహనీయుఁడుగావున నాతనితో ముచ్చటించుకుతూ వాలుమన్నను దాను కులకన్యగావున నొప్పుగా నుండదని నిషేధము పల్కుచున్నది. ఏమి చాతుర్యము! ఆ రచనా చాతుర్యమును మనసునఁదభినందించినాఁడు నలుఁడు. ప్రత్యుత్తరము వేఱొండువెదకి పొడగానలేక చిరునవ్వుతో "ప్రాదుపేళలమైన నీ పలుకారులపై నేల పొరవైచెదవు? నేను చెప్పినకార్యమిచ్చగించి నాశ్రమ సఫల మొనర్పుము. దేవతా పతిభక్తి మనస్సున స్థిరముగా నిల్పి కల్యాణ వైభవము నొందుము, నాకుఁ గా నాక విభుల నుద్ధరింపు"మని నాఁడు.

అందులకు దమయంతి యిట్లు ప్రత్యుత్తరమిచ్చినది. నేలికగా నవ్వివేయుట ప్రగల్భత యనిపించుకొనును. కాదని పల్కుట వాచానిందఁ. పలుకకుండుట యవమానించినట్లగును గాన నీకుఁ బ్రత్యుత్తరమిచ్చుదాన. హస్తితో లేడికిఁ బొత్తువలె నిందునితో నాకుఁ బొత్తెట్లు కుదురును? పలపతి ప్రకటనగు నేనొరునిఁదలంపను. స్త్రీల మనస్సులు విసనూత్రము వంటివి. ఏ మాత్రము చాపల్యము చేసైనను దెగిపోవును. నా ప్రతిజ్ఞ వినుము. నేనవశ్యము నిషధేంద్రుని వరింతును. ఆతఁడు నన్నొల్లఁడేని యనలో ద్బంధిన వారి మజ్జనాదికముల నైద్దానసైనఁ బ్రాణత్యాగ మొనర్తును. అని తీక్ష్ణముగాఁ బల్కినది. ఎంత పలదన్నను నలుఁడు దేవతల ప్రసంగము మానకుండుటచే నామె యోర్పు నశించుట సహజము. అందుచేతనే తన నిశ్చయమును తీక్ష్ణ వాక్కులతోఁ దెల్పినది.

అప్పటికిని నలుఁడు దనయత్నమును మానలేదు. తన శక్తి యున్నంత వఱకు దేవకార్యము నిర్వర్తించుటయే యాతని తలంపు. కావున నామెతో నిట్లు పల్కుచున్నాఁడు. ఘట్టకుటీ నా ప్రభాత న్యాయమున నీ వమరవరుల నొల్ల నన్నను జివరకు వారింపొందక తప్పదు. ఉరివిట్టుకొని యునురు దొరుగుదమన్న నంతరిక్షమే లేదు నింద్రుఁడు స్వీకరింపఁగలఁడు. అగ్నిలో దుమికిన నగ్నియు నీటిలో మునిగినచో వరుణుఁడును, నెట్లు ప్రాణము దొరగినను యముఁడును స్వీకరింతురు. కావున ప్రాణత్యాగ యత్నము నిష్ప్రయోజనము. ఓ కలువకంటీ! ఒల్లనని నీవు పల్కిన పలుకునకు వ్యంగ్య వాసనా విలసనముచే వలతునని యర్థముగాదుకదా! విధివచనము నిషేధ రూపమును భావించియున్నను వ్యంజనాశక్తిచే నది విధ్యర్థమునే బోధించును:

దీనితో దమయంతియోరిమి పూర్తిగా నశించినది. ఆమె యాతనిం గృతాంతదూతయని నిష్ఠురమాడినది. కాని మరల కాంతమాయించి రేపే కళ్యాణము వచ్చుచున్నది. అంతదనుక నీ విచ్ఛేదనే జేసియుండుము. నీయందు నలరూపము గోచరించుచున్నది. కాయంపు గౌరవమున్నచో దిక్పాలుర ప్రసంగము మానుమని మచ్చికయుఁ బ్రేమయుఁ గలుగ మనసిచ్చి మాటాడినది.

అప్పటికిని నలుఁడు దైవతకార్యకల్పనా సూత్రము తప్పనీక నింద్రాదులు దమతమ మహిమలచే నిన్నుఁదమయొద్దకు రప్పించిన నేమిచేయఁగలవని పల్కుటయు నపతి విధానంబైన ప్రియావాప్తి విఘాతంబున నామె మనస్సు కలంగి యశ్రువులుదొరుగ వెక్కి వెక్కి యేడ్వఁదొడఁగినది.

అదిచూచి నలుఁడు విప్రలంభ వేదనావిభ్రాంతుండై తనవచ్చిన కార్యమెల్ల మరచి తన్నెఱింగింది యామెపై దనకుఁగల నెయ్యమును వెల్లడించినాఁడు.

నలుని నామమెఱింగినంతన దమయంతి యనని కాభ్యంతరమున నోలమానగొని చెలికత్తెముఖంబున నలునభయము వేడినది. ఎట్టి చిత్త సంస్కారము!

దేవకార్య మిట్లారడివోయినందులకు నలుఁడు చింతించుచుండఁ దన ప్రాణమిత్రమగు రాజహంసయట కరుదెంచి సమాశ్వాసించినది.

నిగూఢాకృతి నంతరిక్షగతులై యావద్వృత్తాంతమును గనుచున్న దేవతలు నలుని మనశ్శుద్ధికి సంతసించి యాతని నంతర్హితుం జేసిరి.

ఇట్లీ నలదూత్యఘట్టము రసాభ్యుచితబంధమై శ్రీనాథుని ప్రతిభను వ్యక్తీకరించుచున్నది.

పంచనళి

శ్రీనాథుఁడు భాషార్ణవ సుధాకరుఁడు. అతని కరవిన్యాసమున శబ్దములు పొంగి పొంగి తెప్పలు తేలుచుండును. శ్లేష యాతనికిఁ గొట్టిన పిండి. అతని కావ్యములందు శ్లేషకుఁ బ్రత్యేక స్థానమున్నది! శ్రీనాథుని భాషాపాండిత్యమునకు, శ్లేష విన్యాసమునకుఁ బంచనళి ఘట్టము మచ్చుతునకవంటిది.

దమయంతీ స్వయంవర సమయమున నింద్రాగ్ని యమవరుణులు నల రూపముల వచ్చి స్వయంవరస్థానమున శాసీనులైరి. వారి సరసనే నలుఁడును గూర్చుండెను. ఏకాకారులైయున్న పంచమూర్తుల నామ రూపాదికముల దమయంతికి వర్ణించి చెప్పవలసియున్నది. ఆకారమొక్కటియైననువారు భిన్నులుగదా, అందెవ్వరో యేర్పరించుట సామాన్యులకు సాధ్యముగాని పని. అందుచేతనే కవి సరస్వతీదేవికి రంగములోఁ బ్రవేశము గల్పించినాఁడు.

శ్రీ పెండ్యాల లక్ష్మీనరసింహశాస్త్రి

భారతీదేవి దమయంతిని నలపంచకమున్నయెడకుఁ గదియింపఁ యానధుర్యుల నియమించినది. ఆ నలమూర్తుల నొక్కొక్కరిని వారి బాహ్య స్వరూపమునకును, నిజస్వరూపమునకును నన్వయించు పగిది శ్లేషాత్మక వచోసంధినములఁ దద్దూపవర్ణనముగా వించిన విధ మత్యద్భుతావహము, పరుసగా నింద్రాగ్ని యమవరుణ నలమహారాజుల వర్ణించిన పద్యములందలి యర్థద్వయమిందు దెల్పుదును.

ఇంద్ర - నల శ్లేష.—

ఆతివ! యవవ్యపాయుని ననల్ప విలోచన పంకజాతుఁ బ్రీ
ణిత నిజ పీరసేనుని వినిర్జిత సర్వ మహీభృదావళిన్
హత మదవద్విరోధిబలు నాత్మచ మూచర వారణాన
న్రుత మదగంధ యుద్ధ మహిఁజాడుదుము వీని మహీన్మహేంద్రునిన్.

ఇందలి యాయా పదముల కిచ్చు నర్థములలో మొదటి యర్థ మింద్ర పరముగను రెండవ యర్థము నల పరముగాను నన్వయించుకొనవగును.

అవవ్యపాయునిన్ = 1. అ + వవ + అపాయ. అ విద్యమాన మైన వజ్రాయుధముయొక్క ఎడబాటుకలవానిని (అనగా నెప్పుడును వజ్రాయుధము కలవానిని)
2. అవ + వ్యపాయునిన్. వ్యపాయ= వలాయనము. అవగతమైన విశిష్టాపాయము గలవానిని (అనగా నిరపాయుని)

అనల్ప విలోచన పంకజాతున్ = 1. పెక్కులైన నేత్రపద్మములు గలవానిని.
2. విశాలములైన నేత్రపద్మములు గలవానిని.

ప్రీణిత నిజ పీరసేనుని= 1. సంతోషపెట్టఁబడిన తనయొక్క వీరుల దండు గలవానిని.
2. సంతోషపెట్టఁబడిన వీరసేనుఁడును తండ్రి గలవానిని.

వినిర్జిత సర్వమహీభృదావళిన్ = 1. జయింపఁబడిన సమస్త పర్వతములు గలవానిని.
2. జయింపఁబడిన సమస్త రాజసమూహము గలవానిని.

హతమదవద్విరోధిబలున్ = 1. కూల్చఁబడిన గర్వముగల వైరియగు బలానురుఁడు గలవానిని (బలానురుని గూల్చినవాని).
2. కూల్చఁబడినబలముకల వైరుల దండు గలవానిని.

ఆత్మ చమూచర వారణానన్రుత మద గంధ యుద్ధమహీన్ =
1. తననేనయందు చరించు గజముఖుఁడగు వినాయకుని గండస్థలినుండి యోడిన మదద్రవముయొక్క పరిమళము గలదైన యుద్ధరంగము గలవానిని.
2. తన సేనయందలి ఏనుగుల ముఖములనుండి ఓడిన మదద్రవముయొక్క పరిమళముగల రణస్థలము గలవానిని.

మహీన్ మహేంద్రునిన్ = 1. ఈ దేవేంద్రుని భూమిమీద (చూడుము)
2. భూమిలో నింద్రునివంటి ఈ రాజును (చూడుము).

ఇట్లీ అగ్ని- తి శ్లేషము యమ నల శ్లేషయు, వరుణ-నల శ్లేషయు నుండును. ఈవిధముగా తత్త్వస్వభావములకు, రూపములకు ననుగుణముగా సరస్వతీదేవి పంచ నలులను వర్ణించి తెల్పినది.

బువ్వపు బంతి

వివాహమొక సాంఘిక వ్యవస్థ. వివిధ ప్రకృతుల స్త్రీ పురుషాదులాకచోఁ జేరి తమతమ భావములను బరస్పరము వ్యక్తము చేసికొనుట కనువైన సాంఘిక వాతావరణ మట గానవచ్చుచుండును. అందులకనుకూలమైన ముఖ్యాంగము బువ్వపు బంతి. అదియొక రసవన్నివేశము. వివిధ పాకగత పదార్థసోల్బణమేకాదు వివిధ చమత్కార వాక్యాంతర్గత రస సంయోజనమును కలది. ఆ పరియావకములు ధ్వనిపూరితవాక్య విన్యాసములు - ఒయ్యారములు వివిధ పాకోద్గత ఘుమఘుమలు వియ్యాలవారి పాటలు నెయ్యంపు మాటలు పలపుల పేటులై నిజముగా నదియొక మధురానుభూతి.

ఇట్టి సన్నివేశములఁ జిత్రించుటలో శ్రీనాథునకు శ్రీనాథుఁడే పాటి! అవకాశములభించినచో తడవుగఁ దనయపూర్వానుభవము జోడించి సన్నివేశము నొక రసస్రవంతి గావించి పాఠకుల దొప్ప దోగించును.

నలదమయంతుల వివాహానంతరము దీర్చిన బువ్వపు బంతి కవి భావ శబలతకును నపారానుభవమునకును మచ్చుతునక. వివిధ పాకోద్గత ఘుమఘుమలవలె శ్రీనాథుని పద్యములెట్లు కమ్మతావుల నీనుచున్నవో చూడుడు

సీ॥ గోధుమ నేవిశా గుడ్ఘృంబు లల్లార్చి
ఖండ శర్కరలతోఁ గలపి కలపి
గుజ్జుగాఁ గాచిన గో క్షీర పూరంబు
జమలి మండెంగలపై జల్లి చల్లి
మిరియంబుతోఁగూడ మేళవించిన తేనె
దోరంపు లడ్వాలు దోఁచి తోఁచి
పలుదగా వండిన పలిపెంపుల జాంపట్లు
పెసర పప్పులతోడఁ బెనఁచి పెనఁచి

తే॥ గోవ జవ్వాది కస్తూరిఁ గొఱత పఱచు
వెన్న పడిదంబు తొట్టిల విడ్రిచి విడ్రిచి
వారయాత్రికులను మోతువంతులగుచు
వలచి భుజియించి రొగిఁ బిండి వంటకములు,

మరియు

చ॥ తగుణులు చంచలాలతలు, తక్కర భాండనికాయంబుదో
త్కరములు, పాలుఁదేనెలు ఘృతంబులు వానలు, ఖండ ఖండ శ
ర్కరలును ద్రాక్షపండ్లు వడగండ్లును, శోభన భుక్తివేళఁ దొ
ల్కరి సమయంబు పేరిలమిఁ గైకొనకుండునె భోక్తృ సస్యముల్!

భోక్తృ సస్యములను బల్లవింపఁజేయు తొల్కరి సమయమట యది ఎంత మధుర భావన! పద్యముగూడ నొక తొలకరి సోనయే.

శ॥ అరుదుగనపు డొక్కొక్కయెడ
మరకత మణిపాత్ర గగన మండల మయ్యెన్
జిరు వడముల పాసెము శశ
ధరుఁడయ్యెం జుక్కలయ్యె ద్రాక్షఫలంబుల్.

ఏమి యుపమానము! పాయసమును జంద్రునితోఁ బోల్చినాఁడు.

చంద్రుఁడు పాలసముద్రమున జనించినట్లే పాయసమును క్షీరోద్భవమే కదా! అంతియేనా? ఇందెంత ధ్వని యిమిడ్చినాడో చూడుడు. చంద్రుఁడు వేల్పుల కాహారమైనట్లు భోక్తలకుఁ బాయసమును నాహారమైనది. భోక్తలకు దేవతా స్వరూపమును జేకూర్చి పెట్టినాఁడు. "అభ్యాగత స్స్వయం విష్ణు" అని కదా నానుడి. ఇక వడ్డనగావించు రీతి లచ్చర లగుదురేమో! ఇట్లీ రచన యెంతయు నుదాత్త గంభీరముగా పాగిపోయినది.

తే॥ మిసిమిగల పుల్ల పెరుగుతో మిళితమైన
యావ పచ్చళ్లు పవిమాచి రాదరమునఁ
జుట్టుమని మూర్ధములుదాఁకి యొట్టుదనముఁ
బొగలు వెడలింప నాసికా పుటములందు.

ఆ యావ ఘాటుతోఁ బాటు వియ్యాలవారి పరస్పర పరిహాసము అందలి ఘాటుకూడ భరింప నప్పటి జనులే సమర్థులు మఱి యిప్పుడేమున్నది?

శ్రీనాథుని యనువాద సరణి

ఆంధ్ర సాహిత్యమందలి యనువాద గ్రంథములను మూఁడు విధములుగా విభజింపవచ్చును. 1. యథామాతృకములు, 2. మూలానుసరణములు, 3. మూలాధారములు. శృంగార నైషధము రెండవతోవకుఁ జెందును. ఆంధ్ర భారతాదులవలె నామమాత్ర పరివర్తనముగాక చాలవఱకు మూల విధేయతయుఁ గొంత స్వతంత్రతయుఁ గల్గినది. మక్కికి మక్కిగాఁ దెల్గునకు దీర్చినది కాదు. హర్షనైషధము ననుపదించుటలో శ్రీనాథుఁడందలి భావములఁ గొన్నిటి పదిలియుఁ గొన్ని స్వతంత్ర భావములఁ జేర్చినాఁడు. శృంగార నైషధము మాతృకవలెనే పారికేళ పాకమునఁ దీరినది.

శ్రీనాథుఁడు ప్రబంధోపసంహార గద్యమున నిట్లు చెప్పినాడు' "అశేష మనీషి హృదయం గమంబుగా శబ్దం బక్షరించియు నభిప్రాయంబు సుత్తించియు భావం బువలక్షించియు, రసంబు పోషించియు, వలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబుగఁ జెప్పంబడి....." ఇత్యాదిగాఁ గలదు.

ఆతఁడు తన యనువాదమున నాయా గుణములనెట్లు పాటించినదియు దిఙ్మాత్రముగా నిటఁజూప యత్నింతును.

1. శబ్దంబు ననుసరించుట: మూలములోని కొన్ని సమాసములను యథాతథముగా నుపయోగించు కొనినాఁడు. మూలములో

శ్లో॥ "సరసీః పరిశీలితుంమయా గమికర్మీకృత సైక నీ వృతా
అతిథిత్వ మవాయి సాదృశోః సదసత్సంశయ గోచరోదరీ"
(నైష. 2ఆ 40)

దీని యనువాదము చూడుడు.

"కమలేందీవర మండ మండితలసత్ కాసార సేవారతిన్
గమి కర్మీకృతసైక నీవృతుఁడనై కంటిన్ విదర్భఁబునన్..." (2-21)

అనుచోటను, దరువాతి పద్యములో "నారీ రత్నముం గాంచితిన్ పద సత్సంశయ గోచ రోదరి"...ననుచోటను గాననగును. ఇంకను మూలములోని

శ్లో॥ "అశ్రాన్త ప్రతిపాతపూత రసనావిర్భూత భూరిస్తవా
జిహ్మ బ్రహ్మ ముఖోఖ విఘ్నిత నవస్వర్గ క్రియాకేళికా
పూర్వం గాధి నుతేన సామిఘటితా ముక్తాను మందాకినీ
యత్పాదప్రసాద దుకూలవల్లిరనిలాన్దోలై రఖేలద్దివి.
(2-102 నై)

అనువదానిని

"వేదాభ్యాస విశేష పూత రసనావిర్భూత భూరిస్తవా
సాద బ్రహ్మము భోఖువిఘ్నిత నవ స్వర్గ క్రియాకేళిచే
నాదిన్ గాధి తనూజుచే సగము సేయంబడ్డ మిస్నేఱు ప్రా
సాద స్వచ్ఛ దుకూల కైతవమునం జాలంగ నోప్పుం బురిన్. (2-41)

అని తెలిగించి శబ్దానుసారమును బరమావధిఁ బొందించినాఁడు.

(ఇంకా వుంది)

తైత్తరీయ ఉపనిషత్తు అధ్యయన శిబిరము

గుడివాడ, మే 23

గుడివాడ పట్టణమున ఆధ్యాత్మిక విజ్ఞానమును వ్యాప్తి చేయుటకై, ఉపనిషత్తులను ప్రవచనము చేయించుటకై శ్రీమతి తుమ్మలపల్లి దుర్గమ్మ ఒక ట్రస్టును ఏర్పాటు చేసిరి. ఆ ట్రస్టు వారు చేటపాపాయపాలెం వాస్తవ్యులు వేదాంత ప్రవచన నిపుణులు శ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్తి శాస్త్రి చేత తైత్తరీయ ఉపనిషత్తులను ఈ నెల 9వ తేదీ మొదలు 15వ తేదీ వరకు ప్రతి దినము ప్రవచనం చేయించిరి. ఈ పట్టణమునందున్న ప్రముఖులగు విజ్ఞానవేత్తలందరు విచ్చేసి ఈ శిబిరమునందు అధ్యయనము చేసిరి.

ఈ సందర్భమున యీ శిబిరము నడచిన ఏడురోజులును సాయంకాలము ఆధ్యాత్మిక విషయాలను గూర్చి బహిరంగోపన్యాసముల నేర్పాటుజేసి, పౌరులయందు ఉత్తేజమును కలుగజేసిరి.

మొదటి రోజు సాయంకాలము శ్రీ కాశాని నరసింహారావు స్వాగతాంజలితో సభ ప్రారంభమాయెను. విజయవగరం రాజా దివాను జి. ఎస్. ఎస్. రామమూర్తి సభను ప్రారంభించిరి. విజయనగరం కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు వేంకటరావు సభాధ్యక్షతను వహించి ఉత్తేజకరములైన ఉపన్యాసములనిచ్చిరి.

రెండవ రోజున డాక్టరు చిట్టమూరి నుశీలాదేవి ఆధ్యాత్మిక జీవిత మార్గములనుగూర్చియు, మూడవ రోజున శ్రీ గుడిపాటి వేంకటేశ్వరశర్మ బ్రహ్మవిద్యను గూర్చియు, నాల్గవ రోజున శ్రీ ధనకుధరం వరదాచార్యులు భక్తితత్వమునుగూర్చియు, ఐదవ రోజున శ్రీ పి. రామకృష్ణమూర్తి భాగవత తత్వమునుగూర్చియు, ఆరవ రోజున శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ చెరుకుపాడ వేంకట నరసింహం కర్మ, భక్తి, జ్ఞానయోగముల సమన్వయమునుగూర్చియు ఉపన్యాసముల నిచ్చిరి.

ఆఖరి రోజున ఉపనిషత్తుల ప్రవచన కర్తయగు శ్రీ లక్ష్మీనారాణమూర్తి శాస్త్రిని సన్మానించు నిమిత్తమై బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. సభకు శ్రీ పర్వా వేంకట శేషయ్య అధ్యక్షత వహించి - ఆధ్యాత్మిక జీవిత విశేషములనుగూర్చి ఉపన్యసించిరి. తదుపరి శ్రీ శాస్త్రిని చందన తాంబూలాదులతోను, రు.8ల రొక్కంతోను సన్మానము చేసిరి. శ్రీ పెయ్యేటి వేంకట్రావు వందన సమర్పణముతో అధ్యయన శిబిరము ముగిసినది.

శిబిరమునకు ఇతర గ్రామముల నుండి వచ్చిన ప్రతినిధులకు డాక్టరు శ్రీ తుమ్మలపల్లి కామేశ్వరరావు అతిథ్యము నేర్పాటుజేసిరి.

వాతావరణ పరిశీలన శాఖ అమూల్య సేవ

గత 85 ఏళ్ళుగా నిర్వహించిన కృషి సమీక్ష

రానున్న విపత్తులు, ప్రమాదాలు ముందుగా తెలిసివుంటే తగిన కట్టుదిట్టాలు చేసుకోడానికి ఎంతో వీలు. వ్యవసాయమే ప్రధానముగాగల భారతదేశంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను గురించి ముందు హెచ్చరికలు చేయడం ఎంతో అవసరం.

భారత దేశంలోని వాతావరణ పరిశీలనా వ్యవస్థ యీవిధమైన ముందు సమాచారం అందచేస్తుంది. కోతకు సిద్ధంగా వున్నాయి పంటచేలు. మంచు విపరీతంగా పడుతున్నదనీ, భారీ వర్షాలు, తుపాను గాలులు రానున్నాయని రైతుకు ముందుగా తెలిస్తే జాగ్రత్తపరచడానికి వీలుంది; అదేవిధంగా విమాన చోదకునికి ప్రతిసారి ప్రయాణం సాగించే ముందు వాతావరణ పరిస్థితులను తెలియజేస్తే ఏ దిశగా ప్రయాణం చేయాలీ, విమానములో బరువు ఎంత వుండాలనీ, ఇంధనం ఎంత వేసుకోవాలీ ముందే నిర్ణయించుకుంటారు. అదేవిధముగా ఇట్టి ముందు సమాచారం నావికులకుకూడా అవసరం.

తీవ్రమైన తుపాను రాబోతున్నదని ముందుగా ఆ ప్రాంతంవారికి తెలిస్తే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ఎక్కువ జరగకుండా జాగ్రత్తపడడానికి సావకాశమున్నది.

భారతదేశంలో వాతావరణ పరిశీలనావ్యవస్థ 85 సంవత్సరాల క్రిందట ఏర్పడింది. రేడియో, పత్రికలు, భూ మార్గాన వ్యక్తిగత హెచ్చరికలు పలురకాలుగా వాతావరణ సూచనలు అందచేయబడుతున్నాయి. రైతులకూ, పారిశ్రామికులందరకూ, ప్రభుత్వ సంస్థలకూ, సామాన్య ప్రజలందరకూ యిది ఎంతో వుపయోగం. దేశం మొత్తం మీద 340 వాతావరణ పరిశీలనా కేంద్రాలు కనీసం రోజుకు రెండు సార్లు వాతావరణ సూచనలు అందజేస్తున్నాయి. వ్యవసాయం వర్షాలమీద ఆధారపడి వున్నంతవరకూ వరదలను గురించి రైతు ముందుగా తెలుసుకోడం అత్యవసరం. ఈ కేంద్రాలు గాక తౌఫానుకుం, వత్తిడి, చెమ్మ మొదలైనవి వాతావరణములో ఏవిధంగా వున్నదీ తెలిపే కేంద్రాలు 50 దాకా వున్నాయి.

వాతావరణ పరిశీలనశాఖ ఈనాడు విమానాలకు, నౌకలకు, రైతులకు, దేశీయ రవాణా, కమ్యూనికేషన్లూ గాక నదీ లోయ ప్రాజెక్టులకు, వరదల నివారణకూకూడా అవసరమైన సూచనలు చేస్తున్నది. విమానయాన ప్రమాణాలు సక్రమంగా, సురక్షితముగా కొనసాగాలంటే, వాతావరణ సూచనలు అవసరం. విమానం బయలుదేరేముందు ఆ విమాన మార్గంలోని వాతావరణ పరిస్థితులను గురించి యీ శాఖవారు తెలియచేస్తారు. విమానము ప్రయాణం చేస్తూవుండగా మార్గములోని వాతావరణ మార్పులంటే ఆ విమాన చోదకునికి తెలియజేస్తారు. పిడుగుల వాన వచ్చేట్లుంటే ముందుగానే చోదకునికి తెలియజేస్తారు.

విమాన యానానికి సంబంధించిన వాతావరణ పరిశీలనావ్యవస్థ విస్తృతంగా ఏర్పాటు చేయబడింది. 14 ప్రధాన వాతావరణ సూచీ కేంద్రములు, విమానాశ్రయాలలో 18 అనుబంధ కేంద్రాలూవున్నాయి. 1960లో సగటున రోజుకు 300 చొప్పున 3 లక్షల వాతావరణ సూచనలు వైమానికులకు అందజేయబడ్డాయి.

కొత్త సర్వీసులు

కోస్తాలోని రేడియో కేంద్రాలు తూఫానులు, వాటి పోకడలను గురించి ముందు హెచ్చరికలు చేస్తాయి. బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలోనూ వర్షాకాలమునకు ముందు వెనక తరచుగా తుపానులు సంభవిస్తూవుంటాయి. అట్టి సందర్భాలలో ఓడలేవులందు ముందుగానే హెచ్చరికలు చేస్తారు. వాతావరణ సమాచార స్వీకరణకు ఏర్పాట్లు గల నౌకలకుకూడా యీ సమాచారం అందజేయబడుతుంది, వాతావరణ సూచనలు రైతుకు పరముల వంటివి.

వాతావరణ పరిశీలనలో రైతులకు వాతావరణ సూచనలు అత్యధిక ప్రాధాన్యము ఇవ్వబడింది. ఇప్పుడొక ప్రత్యేక శాఖ రాష్ట్ర వ్యవసాయ శాఖల తోడ్పాటుతో అమూల్యమైన సేవ చేస్తున్నది.

గ్రామస్తుల పంచాంగాలలో విడి పంటలకు వాతావరణ పరిస్థితి ఏవిధముగా వుండాలో జిల్లాలవారీ సమాచారం ఇవ్వబడుతున్నది.

"రైతులకు వాతావరణ సూచనలు" అన్న పేరుతో విడుదలయ్యే వాటిలో వాతావరణ సూచనలు ఇవ్వబడుతున్నాయి. ఈ సూచనలు ఆకాశవాణి ద్వారా ప్రసారము వుతున్నాయి.

వర్షాకాలం ప్రారంభమైనదనీ లేక మధ్యలో నిల్చిపోయినదనీ మొదలైన సమాచారం ప్రత్యేక తంతి వార్తల ద్వారా సమాజ వికాస కేంద్రాలు తెలుపుతున్నాయి.

వాతావరణశాఖ వర్షాగమనం, తుపానులను గురించి సమాచారము రైల్వే ఇంజినీర్లకూ, రోడ్డు ఇంజినీర్లకూ తెలుపుతున్నది.

ఈ వాతావరణ సూచనలు ఇరిగేషను, పబ్లిక్ వర్క్సు, నదీ లోయ ప్రాజెక్టులకూ వుపయోగపడుతున్నాయి. ప్రాజెక్టులు, జలాశయాలు, డాములు నిర్మాణంలో అడుగడుగునా యీ వాతావరణ సూచనలు అవసరమవుతాయి. జలశాస్త్ర వాతావరణ పరిశీలనలు బాగా అభివృద్ధి చెందుతున్నాయి.

ఉత్తర భారతదేశంలోని నదుల అరగాటి ప్రాంతంలో వర్షపాతము గురించి తెలుసుకోడానికి హిమాలయాలలో 110 వర్షపు కొలత సాధనాలు ఏర్పాటు చేయబడ్డాయి.

వాతావరణ సూచనలు పారిశ్రామికులకు కూడా వుపయోగం. తాపక్రమం, గాలి, వాతావరణ వివరాలను బట్టి ఫ్యాక్టరీలకు స్థలాలనిర్ణయం చేసుకోవచ్చును. అణుశక్తి కేంద్రం స్థాపనకు సూచనలు ఎంతో అవసరము. ఆస్పత్రులూ, ఆరోగ్య కేంద్రాలూ నెలకొల్పేటప్పుడుకూడా వాతావరణ పరిస్థితులు పరిశీలించడము అవసరం.

భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత వాతావరణ పరిశీలన శాఖలో పరిశోధలు హెచ్చుగా జరుగుతున్నాయి. భారత వాతావరణ పరిశీలనశాఖ తనకు అవసరమైన పరికరాలన్నింటినీ భారతదేశంలోనే తయారు చేసుకుంటున్నది. భారత వాతావరణ పరిశీలన శాఖ గత 85 ఏళ్లుగా దేశానికి అమూల్య సేవ చేస్తున్నది.

భారత సేవక సమాజ్ విహార యాత్ర

విజయవాడ, మే 23

భారత్ సేవక్ సమాజ్ యాజమాన్యమున (ఉత్తర సర్కారుజిల్లాల శాఖ) 50మంది విద్యార్థులు (15 సం॥ రాల వారు) 17 వ తేదీ ఉదయం "బాలల విహార యాత్ర"కు గాను విశాఖపట్నము బయలుదేరి వెళ్ళినారు, మూడు వారాల పాటు యీ వేసంగిలో విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం భవనాల్లో ఉత్తర సర్కారు జిల్లాల శాఖ, భారత్ సేవక్ సమాజ్ వారు యీ క్యాంపు నడుపుతున్నారు. ఈ క్యాంపులో 4 జిల్లాలకు (కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి) చెందిన బాలురు గలరు,

విజయవాడ స్టేషన్‌కు ప్రత్యేక కన్వీనర్ శ్రీ కాశాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఏ.) శ్రీ పేట బాపయ్య (ఎం. ఎల్. ఏ.) శ్రీ కలపాల సూర్యప్రకాశ్ రావు (సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజర్) శ్రీ గోవాడ నిరీక్షణ రావు (ఎడిటర్ "భాగ్యనగర్") శ్రీ యలమంచిలి రామమోహన రావు శ్రీ శాకుమాను విశ్వనాథం వచ్చి, బాలురకు వీడ్కోలునిచ్చిరి.

శ్రీ వెంపటి పురుషోత్తం షష్టిపూర్తి సన్నాహాలు

నందిగామ, మే 23

1961 సంవత్సరము ఏప్రిల్ మాసాంతమున జరుపదలచిన శ్రీ వెంపటి పురుషోత్తంగారి షష్టిపూర్తి మహోత్సవము, తగినంత కాల వ్యవధి లేనందున జులై లో జరుపుటకు కమిటీవారిచే నిర్ణయింపబడినది. శ్రీ పురుషోత్తంగారి అభిమానులు, మిత్రులు, పాత విద్యార్థులు, పాఠశాలలవారు, తమ విరాళములను 1961 జూన్ ఆఖరు వరకు ఈ దిగువ చిరునామాకు పంపవచ్చును. సుంకర చంద్రశేఖర్రావు-శక్రటరీ శ్రీ వెంపటి పురుషోత్తం షష్టిపూర్తి మహోత్సవ కమిటి - నందిగామ, కృష్ణాజిల్లా.

దక్షిణ ధ్రువ సీమలో వింతవింత జంతుజాలం

భారతీయ శాస్త్రవేత్త పాల్గొంటున్న జీవశాస్త్ర పరిశోధనలు

మెక్‌మర్డో సౌండ్ (అంటార్కిటికా), మే 23

దక్షిణ ధ్రువసీమ ఎంత శీతలంగా ఉంటుందో చెప్పనవసరంలేదు. ఇది నిర్జన ప్రదేశం. ప్రమాదాల పుట్టినిల్లు. ఈ సీమలో ఉండగలగాలంటే ఎంతో గుండెనిబ్బరం కావాలి. ఏ క్షణంలో ఏ ముప్పు వాటిల్లుతుందో తెలియదు. అయినా ఈ సీమలో వింత వింత జంతుజాలం నివసిస్తున్నది.

ఇక్కడ కనుపించే కొన్ని జీవాలు భూమిమీద మరెక్కడా కనబడవు. ఎడిలైన్ పెంగ్విన్ అటువంటిదే. ఇక్కడ ఒక జాతి చేపలున్నవి. ఇవి విరంతగా ఉంటవి. వీటి రక్తం తెల్లగా వుంటుంది. ఇతర ప్రాణికోటి ఏదీ మనజాలని ఈ సీమలో ఈ ప్రాణులు ఇంత హాయిగా ఎట్లా జీవించగల్గుతున్నవో తెలుసుకోవాలన్న కుతూహలంకొద్దీ అమెరికానుంచి తదితర దేశాలనుంచి కొందరు జీవశాస్త్రవేత్తలువచ్చి ఈ హిమ సీమలో అక్కడక్కడ గుడారాలు వేసుకొన్నారు.

కార్నెల్ యూనివర్సిటీ (అమెరికా) శాస్త్రవేత్త డొనాల్డు ఇ. వాల్‌ప్లాగ్ నాయకత్వాన జరిగిన కొన్ని జంతు పరిశీలనలను గురించి ఆయనతో సంభాషించాను. శ్రీ వాల్‌ప్లాగ్ ఇక్కడి అమెరికన్ అంటార్కిటికా పరిశోధనల ప్రధాన కేంద్రం తాలూకు జీవశాస్త్ర పరిశోధనాల డైరెక్టరు.

మొదట డాక్టర్ వాల్‌ప్లాగ్ తన స్వయంగా జరిపిన అంటార్కిటికా చేపల శరీర రసాయన శాస్త్ర పరిశోధన గురించి చెప్పారు. ఇతర రకాల చేపలు క్షణంకూడా బ్రతకజాలని ఇంత చల్లని నీటిలో ఈచేపలు ఎట్లా ఉండగల్గుతున్నవి. ఈ విషయం నాకు అర్థమయ్యేలాగ చెప్పటానికి డాక్టర్ వాల్‌ప్లాగ్ నన్ను లేబరేటరీలోని గాజు చేపల తటాకం వద్దకు తీసుకువెళ్ళారు. అందులో కొత్త రకం చేప పిల్లలు ఈదులాడుతున్నవి.

"ఈ పరిశోధనకుఉన్న పెద్ద అవరోధం ఒకటి ఇది చూస్తే తెలుస్తుంది. చాల చేపలు టాంకులో బ్రతకలేవు. ఎందుకంటే వాటి సహజ మనుగడలో ఉండే లక్షణాలు ఈ టాంకులలో ఉండవు. వీటిని మెక్‌మర్డో సౌండ్ కేంద్రంవద్ద 1960 అడుగుల క్రింద పట్టుకొన్నాము. అక్కడ పీడనలు చాల హెచ్చుగా ఉంటవి. అటువంటి పరిస్థితులకు అవి అలవాటు పడి ఉన్నవి. కనుక వాటికి అక్కడే బావుంటుంది. పైకి వచ్చినకొద్దీ పీడనం తగ్గుతుంటుంది. ఈ టాంకులో చేర్చేసరికే వాటిపని అవుతుంది. రోగిష్టి చేపలుగా తయారు అవుతవి" అని చెప్పారు డాక్టర్ వాల్‌ప్లాగ్.

"ఉష్ణమండలపు చేపలు, జాతి ఉష్ణమండల చేపలు ఈ టాంకులలో ఉండగలిగితే వాటికి సంతాన శక్తినీ, పెంపుశక్తినీ కోలుపోతాయి. అంటార్కిటిక్ జాతులు అట్లా కాదు. వాటిలో పెంపుదల, సంతానశక్తి తదితర జీవిత స్థితిగతులేవీ మారవు. అన్నీ యథాతథంగానే జరుగుతుంటాయి. సిద్ధాంతరీత్యా, ఉష్ణమండలపు చేపలకంటే వీటి జీవిత, సంతాన శక్తి, 20, 30 రెట్లు హెచ్చుగా ఉంటుంది" అని ఆయన వివరించారు.

ఇక్కడ పరిశోధనలు జరుపుతున్న అమెరికన్, నార్వీజియన్, జర్మన్, సోవియట్ పరిశోధకులకు ఒక రకం చేప ఒక కొత్త సమస్య తెచ్చిపెట్టింది. ఇది చాల ముఖ్య సమస్య కూడా. ఈ చేపను "కీనిక్ తీఅయిడ్" అంటారు. తెల్ల రక్తం ఉన్న జంతువు ఇది ఒక్కటేనని ఇంతవరకు తెలుసును. 1954 లో దీని ఉనికిని ఒక నార్వీజియన్ శాస్త్రవేత్త కనుగొన్నారు.

చూడటానికి ఇది మామూలు చేపలన్నిటిలాగానే ఉంటుంది. దీని రక్తంలో మాత్రం హెమోగ్లాబిన్ ఉండదు.

ఈ హెమోగ్లోబిన్ (రక్తం ఎర్రగా ఉండటానికి కారణమైన పదార్థం) అన్ని జంతువుల రక్తంలోనూ ఉంటుంది. ఈ పదార్థమే రక్తంద్వారా ప్రాణవాయువును ఊపిరి తిత్తులనుంచి జీవాణువులలోకి తీసుకుపోతుంది. మరి ఈ "కీనిక్ తీఅయిడ్" చేపకు కూడా ప్రాణవాయువు అవసరమేకనుక దీని శరీరంలో ఇట్లా ప్రాణవాయువును ఊపిరి తిత్తులలోనుంచి జీవాణువులలోకి చేరవేయటానికి మరేదో సాధనం ఉంది ఉండాలి. ఏమిటా సాధనం? ఇదే శాస్త్రవేత్తలు తెలుసుకొనగోరుతున్నది.

పెంగ్విన్లు సామూహిక దొంగలు

దక్షిణ ధ్రువ సీమలో అన్నిటికంటే పెంగ్విన్‌సి గురించే ఎక్కువ పరిశీలన జరిగింది. ఎడిలైన్ పెంగ్విన్ అనే ఈ జీవం 18 అంగుళాల ఎత్తు ఉంటుంది. ముందు తెల్లగా, వెనుకవైపు నల్లగా ఉండి బొద్దుగా ఉంటుంది. మోడుబారిన రెక్కలు-చూడటానికి వికారంగా ఉండే మరుగుజ్జు మనిషిలా ఉంటుంది. దొంగతనంలో పెంగ్విన్‌ది అందెవేసిన చేయి. పొరుగు గూళ్ళనుంచి రాళ్ళు దొంగిలించి తీసుకుపోవటం పెంగ్విన్‌లకు అలవాటు. ఇది విచిత్రంగా ఉంటుంది. ఈ దొంగరాళ్ళతో సొంత ఇళ్లు కట్టుకొంటవి. ఈ పని జరిగేటప్పుడు చూడాలి తమాషాగా ఉంటుంది. తన గూటిరాళ్లు మరొక పెంగ్విన్ ఎత్తుకుపోతుంటే అది మరో కథాని గూటిరాళ్ళు దొంగిలిస్తుంటుంది. ఇట్లా ఈ దొంగతనం మూకుమ్మడిగా (దొంగిలించటం, దొంగిలించబడటం కూడా) జరుగుతుంటుంది. ఎడిలైన్ పెంగ్విన్‌కి మనిషి అంటే భయమే లేదు. ఇందువల్ల ఎప్పుడైనా పెంగ్విన్లే ఏమయినా బాధలకు గురి కావచ్చునేమో గాని, వాటిని గురించి పరిశోధనలు జరిపే శాస్త్రజ్ఞులకు మాత్రం ఇది చాల సంతోషం కల్గిస్తుంది. ఇందుకు వారు వాటికి ధన్యవాదాలు చెబుతుంటారు.

పెంగ్విన్‌ల నుంచి విస్తృత పరిశోధన ఒకటి, రెండు ఏళ్ళక్రితం ప్రారంభమైంది. ఇది ఈ సంవత్సరం పూర్తి అవుతుంది. అమెరికన్-ఆస్ట్రేలియన్ విల్కిన్స్ స్టేషన్ వద్ద విస్కాన్సిన్ యూనివర్సిటి (అమెరికా) శాస్త్రవేత్త రిచర్డ్ ఎల్. పెన్నీ ఈ రిపరిశోధనలు గావిస్తున్నారు. ఈయన వేలకొలది పెంగ్విన్లను పట్టుకొని వాటికి కొన్ని గుర్తులు కట్టారు. వాటి లైంగిక ప్రవర్తన, బిడ్డల పెంపకము, బరువు, ఈకలు పిడవటంవంటి వాటి జీవిత రహస్యాలను ఆయన పరిశీలన చేస్తున్నారు.

భారతీయుని సహాయంతో ముఖ్య జీవశాస్త్ర పరిశోధన

అమెరికన్ దక్షిణ ధ్రువ సీమ పరిశోధన కేంద్రాలలో ముఖ్యమైన జీవశాస్త్ర పరిశోధనను కాలిఫోర్నియా యూనివర్సిటి శాస్త్రవేత్త కారల్ సి. హామర్ చేస్తున్నారు. గిరిరాజ సిరోహి అనే భారతీయ శాస్త్రజ్ఞుడు ఇక్కడ ఈయనకు సహాయపడుతున్నారు. శ్రీ సిరోహి న్యూఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదివిన వారు.

నిజాం పంచదార ఫ్యాక్టరీ ప్రగతి

షక్కర్‌నగర్, మే 23

17, మే 1961 వ సంవత్సరము నాటికి 1960-61 సీజనులో నైజాం పంచదార ఫ్యాక్టరీ 6,35486 "బస్తాల పంచదారను ఉత్పత్తి చేసినది. ఇది ఒక ఘనవిజయము 6,15000 టన్నుల చెరుకునుండి యీ చక్కెరను ఉత్పత్తి చేసినది. రైతుల క్షేమము కొరకు ఈ ప్రాంతములోఉన్న చెరకు నంతా ఫ్యాక్టరీవారు తీసుకొని ఈ నెల ఆఖరులోగా పంచదార సీజను పూర్తిచేయ నిశ్చయించినారు. అక్టోబరులో ప్రారంభించిన ఈ ఫ్యాక్టరీ యింత కొద్ది సమయంలో భారీ యెత్తున పంచదారను ఉత్పత్తి చేయుట ఒక విశేషము. నుమారు ఏడు కోట్ల రూపాయలు విలువగల పంచదారను ఉత్పత్తి చేసి, వేలాది గ్రామికులకు యీ ఫ్యాక్టరీ పని కల్పించి ఐదు వేల ఆరువందల ఎకరముల సొంత భూమిలో ఏటేటా ఫ్యాక్టరీవారు మంచి చెరుకును పండించి ఫ్యాక్టరీకి ఇచ్చుచున్నారు. ఈ ప్రాంతమంతయు నిజాంసాగర్ నీటిచేత, పెట్టుబడిచేత, ఈ గొప్ప పరిశ్రమ ఎంతయో వృద్ధి కొచ్చినది. నుమారు ఈ ఫ్యాక్టరీవారు రైతులవద్ద కొనుచున్న చెరుకుకై ఏటా రెండుకోట్ల రూపాయలను ఇచ్చుచున్నారు. రైతుకు చెరుకుపంట చాలా లాభదాయకముగా ఉండుటచే చెరుకుపంట విస్తీర్ణంగా పండింపబడుచున్నది. బెల్లమునకు ధర లేకపోవుట చేత బెల్లపు ఉత్పత్తి తగ్గినది. చెరుకు కూడా ఫ్యాక్టరీవారే కొనుచున్నారు. ఫ్యాక్టరీ పాలకవర్గం సిబ్బందికి కార్మికులకు గృహవసతి కూడా కల్పించుచున్నారు.

ఒంగోలులో విశ్వకవి స్మారక చిహ్నం

శతజయంత్యుత్సవములలో పలువురి సూచన

(మా. వి.)

ఒంగోలు, మే 23

"విశ్వకవి రవీంద్రనాథ టాగూరు జ్ఞాపకార్థం, పలు గ్రంథములు సేకరింపబడిన ఒక గ్రంథాలయము గాని, మరి ఇతరమైన కళా కేంద్రము గాని, ఆయనకు స్మారక చిహ్నముగా నెలకొల్పవలయునని" యీ నెల 15 వ తేది సాయంత్రం ఒంగోలు తాలూకా హిందీ ప్రేమి మండలి అధ్వర్యమున జరిగిన రవీంద్రుని శతజయంత్యుత్సవముల సందర్భముతో యేర్పాటు గావింపబడిన బహిరంగ సభలో ఒక సూచన చేయబడినది.

ఈ సభకు శ్రీ శివశంకర స్వామి, అధ్యక్షత వహించారు.

రవీంద్రుడు రచించినపద్యపఠనముతో సభ ప్రారంభింప బడినది.

అధ్యక్షత వహించిన శ్రీ శివశంకర స్వామి ప్రసంగిస్తూ యీ సంవత్సరమంతయు విశ్వవ్యాప్తంగా జరుగనున్న రవీంద్రుని శతజయంత్యుత్సవములు ఆయన బహుముఖ ప్రజ్ఞకు అపూర్వ నిదర్శనమనియూ, ఆయనకు ప్రతి యొక్కరూ ఎంతో రుణపడివున్నారనియు తెలియచేస్తూ, ఆయన జీవితములోని రసవత్తర ఘట్టములను గురించి ప్రస్తావించారు.

తదుపరి శ్రీ కోట వెంకటేశ్వర శాస్త్రి రవీంద్రుని కథానికా సాహిత్యము గురించి ప్రసంగించారు.

శ్రీ దోనెంపూడి రాఘవరావు (రిటైర్డు హెడ్‌మాస్టరు) ఆయన ఆశయములను వివరించారు.

ఈ సభలో పలువురు ప్రముఖులు రవీంద్రుని జ్ఞాపకార్థం ఒక స్మారక చిహ్నం నెలకొల్ప వలయునను సూచననుసరించి, అన్ని విధములా సహకరించుటకు తమ అంగీకారము తెలియచేశారు.

శ్రీ డి. కామేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

ఒంగోలు తాలూకా రాజకీయ మహాసభలు

ఒంగోలు తాలూకా రాజకీయ మహాసభలను జూన్ నెల రెండవ వారంలో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనీలం సంజీవరెడ్డి ప్రారంభించ నున్నట్లు విశ్వసనీయ వర్గముల ద్వారా తెలుస్తోంది ఒంగోలుతాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము యీ నెల 20 వ తేదీన జరిగింది. ఆ సమావేశమున తాలూకా రాజకీయ మహాసభల యేర్పాట్ల విషయము సమాలోచనలు జరుప బడినవి.

విమానాల్లో టిక్కెట్లూ, ఖాళీ భోగట్టా చెప్పే యంత్రాలు

లండన్, మే 23

యునైటెడ్ కింగ్డమ్, ఐరోపాలోని విమానాల టిక్కెట్ అమ్మకం కేంద్రము లన్నింటిలోనూ కొత్తరకపు (విద్యుత్) ఎలక్ట్రానిక్ పరికరాలను నెలకొల్పుతారు. బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్ - విమానాలు వెళ్ళే పట్టణములన్నిటిలో యీ సౌకర్యం ఉంటుంది. ఇక ఇరవై వారములలో ప్రయాణమనగా ఏ విమానములో ఖాళీ ఉన్నది? ఎప్పుడు బయలు దేరుతుంది - తదితర వివరములన్నింటినీ యీ ఎలెక్ట్రానిక్ పరికరాలు టిక్కెట్ అమ్మకం కేంద్రాలలో తెలియ జేస్తాంటవి. ఈ పరికరాలను అమర్చితే వందమందికి శ్రమతగ్గుతుంది టిక్కెట్ అమ్మకం కేంద్రాలలో, కొన్ని సెకండ్లల్లో అవసరమైన భోగట్టా అంతా వచ్చేస్తుంది.

చిత్ర సీమ

రవీంద్రనాథ్ టాగూర్: సోవియట్ చలన చిత్రం

ప్రఖ్యాత సోవియట్ చలన చిత్ర దర్శకుడు శామ్యుల్ బుర్లిక్ నాయకత్వంలో కేంద్ర డాక్యుమెంటరీ ఫిలిమ్ స్టూడియోకు చెందిన ఒక జట్టు రవీంద్రనాథ్ టాగూర్ జీవితాన్ని చలన చిత్రంగా తీసింది.

1959 లో సోవియట్ కవి మిఖైల్ మతుసోవిస్కీ భారతదేశంలో సుదీర్ఘ పర్యటనను చేసారు. టాగోర్ జీవితంతో సంబంధం ఉన్న స్థలాలను ఆయన యెక్కువ ఆసక్తితో చూచారు. స్వదేశానికి తిరిగి వచ్చాక మతుసోవిస్కీ టాగోర్ సృజనాత్మక కృషిని గురించీ, ఆయన జరిపిన ప్రజాసేవను గురించీ వివరిస్తూ చక్కని రచనలు చేసారు.

ఇగోర్ బగంత్సేవ్ అనే కామెరామెన్ భారతదేశంలో పర్యటించి ఢిల్లీ, కలకత్తా అమృత్‌సర్ శాంతి నికేతన్ మొదలైన ప్రదేశాలను సందర్శించారు. టాగోర్ జీవించిన గృహం ఆయన ఉపయోగించిన వస్తువులు మొదలైన వాటిని బగంత్సేవ్ చిత్రీకరించారు.

అమృత్‌సర్‌లో కామెరామెన్ బగంత్సేవ్ 1919 ఏప్రిల్ మాసంలో బ్రిటిష్ వలసపెత్తందార్లు నిరాయుధులైన ప్రజలను అమానుషంగా కాల్చివేసిన స్థలం జలియన్‌వాలా బాగ్‌ను ఫిలిమ్ తీసారు. జలియన్‌వాలాబాగ్ కాల్పుల ఘటన టాగోర్ హృదయాన్ని కదిపివేసింది. ఆయన ఆగ్రహానికి అంతులేకపోయింది. వాటికి తీవ్రంగా నిరసన తెలియ జేసారు. టాగోర్ స్వదస్తూరీలోఉన్న కొన్ని పత్రాలను ఫిలిమ్ తీసే అవకాశం కూడా బగంత్సేవ్‌కు కలిగింది.

1930 సెప్టెంబరులో టాగోర్ సోవియట్ దేశాన్ని సందర్శించి నప్పుడు మాస్కోలో ఆయన చిత్రించిన చిత్రాల ప్రదర్శన ఒకటి జరిగింది. ఆ ప్రదర్శన దృశ్యాలు కూడా యీ చిత్రంలో చూపబడుతున్నాయి. ఈ చిత్రం భారతదేశంలోనే గాక మాస్కో మ్యూజియంలలోనూ, విదేశీ సాహిత్య గ్రంథాలయంలోనూ కూడా తీయబడింది.

టాగోర్ శత జయంత్యుత్సవం సోవియట్ కమిటీ అధ్యక్షుడయిన నికొలాయ్. తిఖనోవ్‌ను ప్రేక్షకులు యీ చిత్రంలో చూస్తారు.

ఈ చిత్రంలో తిఖనోవ్ టాగోర్ రచనలయొక్క మహత్తర ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు, తాను బెంగాలీ భాష నుండి అనువదించిన టాగోర్ గీతాన్నొకదానిని చదివి వినిపించారు.

క్యుబిషేవ్ నృత్య, సంగీత నాటకసమాజం ప్రదర్శించిన టాగోర్ నాటకం "చిత్ర" దృశ్యాలను ప్రేక్షకులు యీ చిత్రంలో చూడగలుగుతారు. ఈ నాటక ప్రదర్శనకు టాగోర్ మనుమరాలు శ్రీమతి నందిత కృపలానీ చాల సహాయం చేశారు. రిహార్సల్స్ సమయంలో ఆమె స్వయంగా ఉండి సలహాలు యిస్తూఉండటం చిత్రంలో కనబడుతుంది.

1930 ఆకురాలు కాలంలో రవీంద్రనాథ్ టాగోర్ మాస్కోలోని బాల సంఘ భవనాన్ని సందర్శించారు. అబ్బాయి టాగోర్‌ను చూచిన వారిలో ఒకరయిన సోవియట్ కవి అలెగ్జాండర్ ఫిలతోవ్ (ఆయనకప్పుడు 15 సంవత్సరాల వయస్సు) నేటి బాలసంఘ సభ్యులకు టాగోర్‌నుగురించి చెబుతూ టాగోర్ మీద ఒక గీతాన్ని చదవటం చిత్రంలో చూపబడింది.

టాగోర్ క్రెమ్లిన్‌లో నడుస్తూ ఉండగా, తన చిత్రాల ప్రదర్శనలో ఉండగా తీయబడిన ఛాయాచిత్రాలు యిందులో ఉన్నాయి.

టాగోర్ గీతాలు, ఆయన వ్రాసిన "రష్యాలేఖల" నుండి భాగాలు యీ చిత్రంలో వినిపింపబడుతాయి.

ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం విత్‌వైగెవిక్స్‌మన్ వహించారు.

హిందుస్థానీలోకూడా ఈ చిత్రం డబ్ చేయబడుతున్నది.

రష్యాలో టాగూరు స్టాంపు విడుదల

మాస్కో, మే 22

భారత మహాకవుడైన రవీంద్రనాథ్ టాగోర్ శత జయంత్యుత్సవం సందర్భంగా సోవియట్ దేశమంత్రి వర్గం కమ్యూనికేషన్ల శాఖ టాగోర్ బొమ్మగల ఒక పోస్టల్ స్టాంపును జారీచేసింది.

ఆరు కోపెక్కుల విలువగల యీ స్టాంపు నలుపు, ముదురు చెర్రీ, ఆలివ్ రంగులలో ఉక్కుమీద చేయబడిన చక్కని ఎంగేవింగ్‌తో అచ్చువేయబడింది.

ఈ స్టాంపు యిప్పుడు సోవియట్ దేశంలో అన్నిచోట్లా అమ్మబడుతున్నది.

మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

సినిమా ప్రపంచపు ప్రముఖ దేశాలయిన సోవియట్ దేశం, భారతదేశం, ఇటలీ, చైనా, అమెరికా, ఫ్రాన్సు, జపానులు జూలై 9 వ తేదీనుండి ప్రారంభం కాబోయే ద్వితీయమాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనబోతున్నాయి.

చలనచిత్ర పరిశ్రమ ఇంకా శైశవావస్థలోఉన్న దేశాలుకూడా యీచలన చిత్రోత్సవంలో పాల్గొనబోతున్నాయి. ఉదాహరణకు క్యూబా "విప్లవాన్ని గురించిన కథలు" "పార్క్-హార్డయిన్" అన్న చిత్రాలనూ, రవోమే రిపబ్లిక్ "జక్జీవాస్ తిలాకియా" "దహోమే నృత్యాలు" అన్న చిత్రాలనూ పంపిస్తాయి.

భారత-ఉజ్బెక్ సమష్టి చలన చిత్ర నిర్మాణం

భారత ప్రజలకూ మధ్యఆసియా ప్రజలకూ మధ్యగల చారిత్రక సంబంధాలను చిత్రించే "రెండు హృదయాల గీతం" అన్న చిత్రాన్ని సమిష్టిగా నిర్మించటానికి భారత, ఉజ్బెక్ చలన చిత్ర నిర్మాతలు నిర్ణయించుకొన్నారు.

పదిహేడవ శతాబ్దంలో ఢిల్లీలో ఉండిన తజిక్ రచయిత మిర్జా అబ్దుల్ ఖాదర్ బేదిల్ వ్రాసిన "శామ్‌మేదన్" ఆధారంగా తీయబడుతున్న యీ చలనచిత్రానికి సినిమా కథను సోవియట్ రచయితలు షరాఫ్ రషిదోవ్, విత్ కొవిచ్‌లూ, భారతీయ కవి సర్దార్ జాఫ్రీ వ్రాసారు.

రోదసిపై అమెరికా ఘనవిజయం

ఫిల్ము సమాచార వార్తాచిత్రం

ఫిల్ము సమాచార శాఖ తీసిన ఇటీవలి వార్తాచిత్రంలో రోదసిలోనికి కొట్టబడిన అమెరికా దేశస్తుణ్ణి పంపడం చిత్రీకరింపబడింది. ఈ వార్తాచిత్రం ఈ నెల 19 వ తేదీన విడుదల కానున్నది.

శాంతినికేతన్‌లో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ శత జయంతి ఉత్సవాలు, అలహాబాద్, ఢిల్లీలలో జరిగిన పండిట్ మోతీలాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాలు మాస్కోలో "మేడే" ఉత్సవంకూడా ఈ వార్తా చిత్రంలో చూపిస్తారు.

ఢిల్లీలో జరిగిన తూర్పు మండలపు జేవిన్ కప్పు పైనల్సు టెన్నిసు ఆటలలో భారతజట్టు, జపాను జట్టును ఓడించడంకూడా ఈ చిత్రంలోచూడవచ్చును.

కుటుంబ నియంత్రణ కార్టూన్

ఈనెల 19వ తేదీన ఫిల్ము సమాచార శాఖ విడుదల చేయనున్న రంగుల కార్టూన్ చిత్రంలో కుటుంబ నియంత్రణవల్ల కలిగే ప్రయోజనాలకూ ప్రజలు ఆదర్శకుటుంబం ఏర్పాటు చేసుకోడానికి వీలుగా ప్రభుత్వాలు తీసుకొన్న చర్యలనూ చిత్రీకరించారు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా భారతదేశం ఆర్థికంగా ఎంతో పురోభివృద్ధి చెందుతోంది. అనేక క్రొత్త పరిశ్రమలు, సహకార సంఘాలుస్థాపించారు. ఆరోగ్య సదుపాయాలు ఇతోధికం చేశారు. రవాణాకమ్యూనికేషన్లు విస్తరించారు, ఇవన్నీ దేశ సౌభాగ్యాన్ని పెంపొందిస్తున్నాయి. కాని మరొకవంక ఈ ప్రయోజనాలను పుష్కలంగా అనుభవించడానికి వీలు లేకుండా అమితక్రియంగా జనాభా పెరిగిపోతున్నది.

రాకెట్లు కనిపెట్టిన త్సియోల్కోవిస్కీ జీవితం చిత్రీకరణ

వార్తా చలన చిత్రాలనూ, డాక్యుమెంటరీ చలన చిత్రాలను తీసే లెనిన్‌గ్రాడ్ స్టూడియో "మహత్తర జోస్యం" అన్న శీర్షికతో ఒక కొత్త చిత్రాన్ని నిర్మించింది.

"మానవుడు యెల్లప్పటికీ భూతలానికి అంటిపెట్టుకోనే ఉండిపోడు. వెలుగు, గ్రహదేశాలకై అన్వేషిస్తూ, ముందు భయపడుతూనే వాతావరణ పరిధులను దాటి, ఆతర్వాత సూర్యగోళం చుట్టూ ఉన్న రోదసీనంటినీ జయించుతాడు.

ప్రఖ్యాత రష్యన్ విజ్ఞాన శాస్త్రవేత్త కె. ఇ. త్సియోల్కోవ్‌స్కీ అన్నమాటలివి. ఆయన 30 సంవత్సరాలపాటు జీవించిన కలుగా నగరములో ఒక శిలాస్మృతి చిహ్నంపైన యీ మాటలు చెక్కి ఉంచబడ్డాయి.

"మహత్తర జోస్యం" అన్న యీ చలన చిత్రంలో ప్రఖ్యాత రష్యన్ విజ్ఞాన శాస్త్రవేత్త త్సియోల్కోవిస్కీ జీవితాన్ని గురించీ, రోదసీయానం కోసం సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు జరుపుతున్న పరిశోధనల గురించీ తెలియజేయబడింది.

త్సియోల్కోవిస్కీ బ్రతికున్న రోజుల్లో తీయబడిన దృశ్యాలన్నీ యీ చిత్రంలో చేర్చబడ్డాయి. ఈ శతాబ్దారంభంలో పరిశోధకులు నిర్మించిన మొట్టమొదటి విమానాల చిత్రాలుకూడా యీ చలన చిత్రంలో చూపింపబడుతున్నాయి. తర్వాత అభివృద్ధి చేయబడిన ఆత్యాధునిక విమానాలూ చూపింపబడ్డాయి.

మిఖైల్ అలెగ్జాండ్రోవిచ్ అనే ప్రఖ్యాత సోవియట్ చలనచిత్ర దర్శకుడు దీనిని తయారు చేశాడు. ఈ చిత్రంలో యెక్కువ భాగంలో సోవియట్ విజ్ఞానశాస్త్రవేత్తలు, ఇంజినీర్లు సాధించిన విజయాల గురించీ, నుత్తిన్‌లను గురించీ, రోదసీ రాకెట్ల గురించీ, చంద్రమండలం అవలి భాగం ఛాయాచిత్రాలు తీయటం గురించీ చూపించబడింది. చంద్రమండలపు బిలాల్లో ఒక దానికి త్సియోల్కోవిస్కీ పేరు పెట్టబడింది, బెల్కా, స్ట్రేల్కా అనే కుక్కలు యేవిధంగా రోదసీ నౌకల్లో భూమి చుట్టూ తిరిగి వచ్చినదీ యీ చిత్రంలో చూపింపబడింది.

ఎస్. ఎ. సలమనోవ్ దీనికి స్క్రిప్టు వ్రాశారు. త్సియోల్కోవిస్కీ బ్రతికున్నప్పుడు సలమనోవ్ ఆయనను యెన్నోసార్లు కలుసుని మాట్లాడారు. ఆ సంభాషణలను దృష్టిలోఉంచుకొనే ఆయన స్క్రిప్టు తయారు చేశారు.

కేంద్రపాలిత ప్రాంతాలలో జైలు సంస్కరణలు

న్యూఢిల్లీ, మే 23

కేంద్రపాలిత ప్రాంతాలలోని కొన్ని జైళ్ళలో ఖైదీలకు వారుచేసే పనికిగాను మామూలుగా జైలు ఇచ్చే రేట్ల ప్రకారం కూలీ ముట్టచెప్పే పద్ధతిని మరింత విస్తృతంగా అమలు జరపడం ప్రారంభించారు.

అగర్తాలాలోని సెంట్రల్ జెయిలులో ఈ పద్ధతిని ఇటీవల ప్రవేశపెట్టారు. ఇదివరకే ఈ పద్ధతిని అమలు జరుపుతున్న ఢిల్లీ సెంట్రల్ జెయిలు అధికారులు దానిని మరింత విస్తృత పరుస్తున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో బిలాస్పూరిలో గోడలులేని జెయిలును ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నారు. త్రిపురలో సబ్‌జెయిల్లలో పోలీసు గార్డును తీసివేసి, జెయిలు వార్డర్లను మాత్రం ఉంచుతున్నారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, త్రిపురా, మణిపూర్ ఈ నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలోను ఖైదీలను పెరోలుపై విడుదలచేసే పద్ధతిని ప్రవేశపెట్టారు. హిమాచల్ ప్రదేశ్‌లో సహోన్ వద్ద ఒక మాడలు జైలును ఏర్పాటు చేస్తున్నారు. నేరాల నివారణ, నేరస్థులను చూడవలసిన తీరు మొదలైన విషయాలపై దేశంఅంతటా ఒకేవిధమైన విధానాన్ని రూపొందించగలందులకై ఢిల్లీలో కేంద్ర సంస్థ నొకదానిని నెలకొల్పడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఖైదీల నిర్వహణ మొదలైన వివిధ విషయాలకు సంబంధించి, ఇది రాష్ట్రాలకు సలహాలు గూడా ఇస్తూ ఉంటుంది.

యువకమండలి స్థాపన

జడిచర్ల, కావూరంపేట

జడ్చర్ల, మే 23

జడిచర్ల, కావూరంపేట గ్రామములో యువకమండలి మే 15 వ తేదీన స్థాపించబడినది. ఈ సమావేశానికి శ్రీ కె. వి. రెడ్డి అధ్యక్షత వహించిరి. శ్రీ ఎ. భీమయ్య (ఎస్. ఇ. ఓ.) తమ ప్రసంగములో పంచాయతీ రాజ్యములో యువకుల పాత్రిని గురించి గ్రామాభివృద్ధిని గురించి విపులముగా వివరించిరి. శ్రీ బి. జంగయ్య (తాలూకా యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) కూడ ప్రసంగించిరి. శ్రీ జి. వెంకట్రావు (జిల్లా యువజన కాంగ్రెసు ప్రతినిధి) వందన సమర్పించిరి. యువకమండలికి దిగువ వారు ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు శ్రీ జి. వెంకట్రావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. కృష్ణయ్య, కార్యదర్శి శ్రీ పి. కృష్ణయ్య, కోశాధిపతి శ్రీ ఎం. రెడ్డి.

గ్రామాలలో నీరా, బెల్లము పరిశ్రమల చేపట్టాలి

గీత పారిశ్రామికులకు హితవు

హైదరాబాదు, మే 23

భారతదేశము గ్రామాలమయము. అధికసంఖ్యాక ప్రజలు అనగానూటికి 83మంది గ్రామాలలోనే నివసిస్తున్నారు. ప్రజలు సుఖరముగా నర్థిల్లుటకు నూటిలో నలుబదిమంది వ్యవసాయకులుగను, నలుబదిమంది గ్రామీణ వృత్తులవారిగను, మిగతా యిరువదిమంది శిక్షణ రక్షణ కార్యక్రమములలో యిమిడియున్నారు. పరాయి ప్రభుత్వ కారణంగా వృత్తుల సమన్వయము చెడి, వాటి ఛాయలు మాత్రమే మిగిలియున్నవి, గ్రామజనాభా నిష్పత్తిలో నూటికి యేడుగురు మాత్రమే గీతపని వారున్నారు, అట్లే మరేడుగురు చొప్పున నేత పారిశ్రామికులు కూడ యున్నారు. వారివారి వృత్తుల రక్షణ ఆ గ్రామ పంచాయితీలదై యున్నది. గీతపని వారు, నేత వారు, తదితర వృత్తులవారు వ్యవసాయకులు పరస్పర సహకారముతో సహయోగులై సహజీవనము గడుపుటకు గ్రామపంచాయితీలు జవాబుదారి కావలసియున్నది. వృత్తుల రక్షణకై పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు స్వదేశ మహావ్రతము పూనవలసి యుంటుంది.

అప్పుడే పరస్పన పీడనలేని సర్వోదయ సమాజ మేర్పడి స్వరాజ్యమునకు మూలకంద మగును. గ్రామ స్వరాజ్యములో గీతపని వారియొక్క బాధ్యత అనిర్వచనీయమైనది. గీత వారి జన్మహక్కు, స్వధర్మము కూడ. తమ స్వధర్మాన్ని గుర్తించి వర్తించుటయే వారి పురుషార్థము. గీతలో నుండివచ్చే నిత్య స్రవంతియే నీర. దానిని మద్యముగాచేసి విక్రయించి జీవించుట పాపము, పరపీడన, దానిని సేవించువారి దేహమునకు, దేశమునకు అపకారము కలుగుచున్నది.

నీరా, బెల్లము, పంచదార తదితర తాటి పరిశ్రమలను ప్రోత్సహించి అందునుండి వచ్చే మదు పదార్థాలను, సేవించుట గ్రామ ప్రజల విధ్యుక్త ధర్మము. వాటితయారీకై మద్యయుపకరణములు తయారు చేయించి పంచాయితీల ద్వారా గీతపారిశ్రామికులకు అందజేయించుటజాతీయ ప్రభుత్వము యొక్క ప్రధాన బాధ్యతై యున్నది.

మద్య విక్రయము పరపీడన, పాప కార్యము. నీరా పుణ్యకారణము. అది తిండి, పాడి, గుడ్డలేని దిక్కుమాలిన ప్రజానీకానికి ఆరోగ్యకరమైన చక్కటి పోషక పదార్థము. ఇందుచే పేద ప్రజానీకానికి పాడి లేని కొరత తీరును. బెల్లము, పంచదార తయారీలతో పంట భూములు చెఱకుఉత్పత్తి కొరకై వృథా చేయబడక అధికాహారోత్పత్తికి హేతువగును. తాటి, ఈత మొదలగు జాతీయ సంపదను సద్వినియోగ పర్చుకుని జీవితావసరములకు వలయు పోషక పదార్థాలను ఉత్పత్తి గావించుట గీత పనివారి విధ్యుక్త ధర్మము

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

గురువారం, మే 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీసంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-50 తె-వా, 2-00 పాండురంగ పరాశే: సితార్, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలమ్-యి-షేర్, 7-30 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-45 రాగం, తానం, పల్లవి (మదరాసునుండి రిలే), 8-30 రేడియో వార్తాచిత్రం, 8-40 విరామ సంగీతం, 8-45 పాండురంగ పరాశే: సితార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము జాతీయ పురావస్తు ప్రదర్శనశాల, 10-00 పాండురంగ పరాశే: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయ్యిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (714) కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 ఆర్. స్వామినాథన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 ఆర్. స్వామినాథన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (499) కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలిత సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 పేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే), 1-00 పేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (హైదరాబాద్‌నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మదరాసునుండి రిలే), 8-30 రేడియో వార్తాచిత్రం, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే), 10-00 సంగీత నాటక గీతాలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దినిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

టెండర్ నోటీసు

1961-62 సంవత్సరమునకు కావలసిన ప్రింటింగ్ వస్తువుల సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు నిబంధనలు, నమూనా ప్రింటింగ్ ఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసువేళలలో పొందవచ్చును. టెండరు వెంట కోరబడిన డిపాజిట్ పైకము రు. 250/- నగదు కాని లేక ఏదయిన మామూలు బ్యాంకులపేర "గుడ్ ఫర్ పేమెంట్" అని సర్టిఫై చేసిన చెక్కులద్వారా మా అకౌంట్స్ డిపార్టుమెంటులో చెల్లించి రసీదు పొంది అట్టదానిని టెండరు వెంట జతపరుచవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంతభాగము గాని అంగీకరించుట నిరాకరించుటకు మేము హక్కుగలిగియున్నాము.

టెండర్లు 29-5-61 సా॥ 8-0 గం॥ వరకు మాకు అందజేయవలెను.

ఫతేమైదాన్ రోడ్,
హైద్రాబాద్- (ఆం. ప్ర.) పర్చేజ్ డిపార్టుమెంట్



జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

విజయవంతమైన 10 వ వారం

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: వినాయక్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Bahar)

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

డి. బి. ఎన్. వారి

పెండ్లి పిలుపు

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, నాగయ్య, పేకేటి.

2 రోజులు మాత్రమే

అశోక్ హైద్రాబాద్ | చిత్రా సికింద్రాబాద్ | లక్ష్మి వరంగల్ | వేంకటలక్ష్మి ఖమ్మం

ఆటలు: 6-00, 9 30. —పూర్ణా రిలీజ్.

16 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

భార్యా భర్తలు



2 రోజులు మాత్రమే.

కమల్ రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-00, 9-30.

మరియు శ్రీనివాస్ - వరంగల్.

28-5-61 రిగల్ - ఖైరతాబాద్ రాధాత్ - ముషీరాబాద్

—నవయుగ విడుదల.

అడవులనుండి కలపకొట్టి సొంతానికి విక్రయం

సిరిసిల్లా ప్రాంత గ్రామాలలో జరుగుతున్న అక్రమ పద్ధతులపై ఒక ప్రకటన

సిరిసిల్ల, మే 23

సిరిసిల్ల తాలూకా కానగర్‌పల్లి, మగిమడ జాటిపల్లి పదిరెగ్రామాలలో ప్రభుత్వాధీనంలో ఉన్న అడవినుండి కలప రహస్యంగా వ్యాపార కేంద్రాలకు చేరవేయబడి సొంతానికి కొందరు అమ్ముకుంటున్నట్లు ఆరోపించబడుతున్నది. ఈ విషయమై సిరిసిల్ల తాలూకా కాంగ్రెసు కమిటీ నుండి యీ దిగువ వివరాలు అందజేయబడ్డాయి:

వన్‌పల్లి గ్రామం గుమాస్తా పోలీస్ పటేల్ జంగ్లాత్ నాయకు అమిన్ చౌకిదార్ (పదిరె) మరొక కాంట్రాక్టర్ కొప్పు నెంబరు (15) శివారు వన్‌పల్లి అడవి నుండి చాలా కాలము నుండి చేకు వాసాలు, దూలాలు కొట్టి అమ్ముకుంటు వున్నారు. నాయకు యెవరు పట్టుకోకుండ సంతకు నిషాన్ 130-150 కొట్టి చూపటం. చౌకీదారు కట్టెను యెక్కడికి చేర్చవలెనో ఆ స్థలానికి చేర్చటం, బండ్లం సప్లై కట్టెను అమ్మకానికి మరొకరు తీసుకుపోవటం. కారోబరుదారు కొప్పు నెంబరు (15) నకిలీ చిట్టీలు ఇవ్వటం. ఈ చిట్టీలు ద్వారా మార్కెటులో కట్టెను అమ్మటం జరుగుతూ వున్నది. అదే అలవాటు ప్రకారము ఏప్రిల్ 17 వ తేదీన వాసాలు, దూలాలు రు. 500 పెలకలవి కొట్టుకొనిపోతుండగా పట్టుబడి పంచనామా జరుపబడినది. 19 వ తేదీన (80) సన్గులు రేనింగు దూలాలు లేకువి కొట్టుకొని అందులో నుండి 45 సన్గులకు 130 నెంబరు సంతకు వేసి కరీంనగర్ పోయి అమ్మించినారు. 20 వ తేదీ నాడు వాచర్ ద్వార తతిమ్మా 35 చేకు వాసాలు తుంటలు పట్టుకో బడ్డాయి. తరువాత దౌర్జన్యంచేసి ఇందులో నుండి 24 సన్గులు బలవంతముగా తీసుక పోవడం జరిగింది. మిగతా 11 సన్గులు ఆపి వుంచినారు. పట్టుకున్న కట్టెలకు వేసిన సంతకు నాయకు అమిన్ జంగ్లాత్ గొడ్డలితో చెరిపినారు. సాక్ష్యము ఉన్నది. దీని విషయములోగా ఎన్ని సారులు మనవి చేసినా యెలాటి చర్య తీసుకోబడలేదు. ఇదే విషయము తాలూకా డిపార్టుమెంటుకు తెలుపబడినది. దీనిని ప్రభుత్వం గమనించి తగిన చర్య తీసుకోవలయునని అలస్యం వలన ప్రజలకు ప్రభుత్వానికి అనేకవేల నష్టం కలుగగలదనీ ఇదివరకే 15000-20000 వేల నష్టం అయినదనీ తెలుస్తున్నది"

గృహశాస్త్రంలో స్కాలర్ షిప్పులు

హైద్రాబాదు, మే 23

బరోడాలోని మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయంలో గృహశాస్త్రం అభ్యసిస్తున్న లేదా అభ్యసించదలచిన వారికి బహూకరింపబడగల ఫోర్డు ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేటు స్కాలర్ షిప్పుల కొరకు, పోస్టు గ్రాడ్యుయేట్ ఫెలోషిప్పుల కొరకు ఈ విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుదరఖాస్తులు కోరుతున్నారు. వైకోర్సులు 1961 జూన్ 21 వ తేదీ నుంచి ఆరంభిస్తారు.

అండర్ గ్రాడ్యుయేటు స్కాలర్ షిప్పులు: బి.ఎస్.సి. (హోం) మొదటి సంవత్సరం తరగతిలో ప్రవేశం పొందడానికి అభ్యర్థిని గుజరాత్ రాష్ట్రంలోని ఎస్. ఎస్. సి. పరీక్ష బోర్డు యొక్క ఎస్. ఎస్. సి. పరీక్షలోగానీ లేక దానికి సమానంగా పరిగణింపబడిన మరేదైనా పరీక్షలోగాని ఉత్తీర్ణురాలైన వుండటం అవసరం. గ్రామ ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు సుమారు 12 స్కాలర్ షిప్పులు ఇస్తారు. స్కాలర్ షిప్పు పొందిన వారికి ఒక్కొక్కరికి ఏడాదికి రు. 1,200 ల చొప్పున ఇవ్వబడుతుంది. అయితే యీ స్కాలర్ షిప్పు పొందే బాలిక తండ్రి లేదా సంరక్షకుడి సాలు సరి ఆదాయం రూ. 3000 లకు మించకుండా వుండాలి. బాలిక నివాసం ఏ మున్సిపాలిటీ హద్దులలోనూ చేరని గ్రామమనీ, ఆమె తండ్రి లేక సంరక్షకుడి వార్షికాదాయం రు. 3,000 లకు లోపు అని తాలూకా మజిస్ట్రేట్ వద్ద నుంచి సర్టిఫికెటుతీసుకొని దానిని దరఖాస్తుతో పాటు జతపరచవలెను. విద్యా సముపార్జనానంతరం గ్రామాలలో ఉపాధ్యాయినులుగానూ, సేవకులుగాను పనిచేయదలిచిన అభ్యర్థినులకు ప్రాధాన్యత ఇస్తారు. సుమారు 10 స్కాలర్ షిప్పులు, గృహశాస్త్రములో బేసిక్ డిగ్రీ లేనట్టి గ్రామ సేవికలు లేదా గ్రామ సేవికల శిక్షణ కేంద్రాల అధ్యాపకురాండ్రకు లభింపజేయబడతాయి. ఈ స్కాలర్ షిప్పు పొందిన వారికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 1 500 ల చొప్పున ఇస్తారు. అభ్యర్థినులను వారు పని చేస్తున్న శాఖల అధికార్లు సిఫార్సు చేయవలెను. అభ్యర్థిని విద్యాభ్యాసములో వున్న కాలంలో ఆమె ఉద్యోగానికి లీన్ వుంచి కోర్సు ముగింపు తరువాత తిరిగి ఆ ఉద్యోగంలో నియమించబడగలరని వారు స్పష్టపరచవలసి వుంటుంది.

పోస్టు గ్రాడ్యుయేటు ఫెలోషిప్పులు: గృహశాస్త్రంలోని నాలుగు భాగాలైన 1. ఆహార పదార్థాలు, పౌష్టికాహారం 2. శిశుసంరక్షణ, 3. గృహశాస్త్ర విద్య, విస్తరణ, 4. వస్త్రములు, టైక్స్‌టైలులలో ఒక్కొక్కదానిలో ఒక్కొక్క టి సంవత్సరానికి రూ. 1500 ల చొప్పున సుమారు 12 స్కాలర్ షిప్పులు ఇస్తారు. అభ్యర్థినులు ఏదైనా పరిగణింపబడిన విశ్వవిద్యాలయం నుంచి బి. ఎస్. సి. (హోం) ద్వితీయ శ్రేణి లేదా బి. గ్రేడు డిగ్రీ పొందివుండవలెను. అభ్యర్థినిని ఆమె ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న గృహశాస్త్ర కళాశాల సిఫార్సు చేయవలెను. కోర్సును విజయవంతంగా ముగించిన తరువాత ఆ కళాశాలలో కనీసం మూడు సంవత్సరాల పాటైనా పనిచేయగలనని అభ్యర్థిని బాండు వ్రాసి ఇవ్వవలసి వుంటుంది.

ఈ స్కాలర్ షిప్పుల కొరకు దరఖాస్తులను నిర్ణీత ఫారములలో వ్రాసి బరోడాలోని హోం సైన్స్ డీన్‌కు 1961 జూన్ 12 వ తేదీ వరకు చాఖలు చేయవలెను. దరఖాస్తు ఫారములు ఆమె వద్దనే లభిస్తాయి. ఫెల్లో షిప్పు కొరకు దరఖాస్తుల ఇచ్చిన అభ్యర్థినులు అవసరమైతే స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరు కావల్సి వుంటుంది.

సదాశివపేట, వికారాబాదు మధ్య ప్రయాణీకుల యిబ్బంది

సదాశివపేట, మే 23

సదాశివపేట నుండి వికారాబాద్‌కు పోవలెనన్న ఉదయము ఒకే ఒక బస్సు యున్నది. అందుకూడ సీట్లకు ఎక్కువ ప్యాసింజర్లను తీసుకొనరు. వికారాబాద్, తాలూకా వ్యాపార కేంద్రము కాబట్టి ఉదయం సదాశివపేటలో సీట్లు పూర్తిఅయిన మధ్యస్థేజీవద్ద బస్సును ఆపరు. గంపెడు ఆశతో బస్సుకు పోవలెనని వచ్చిన ప్రజలు యీ ఎండకాలములో నానా యిక్కట్లు పాలగుచున్నారు.

ఆర్. టి. డి. అధికారులు ఒక బస్సును అదనముగా నడుపాలని ఒక విజ్ఞప్తి చేయబడింది.

అమీర్‌పేట సమీపాన పశువుల ఆసుపత్రి

అమీర్‌పేట, మే 23

అమీర్ పేట, యల్లారెడ్డిగూడ సమీపమున క్రొత్తగా ప్రభుత్వ పశువుల ఆసుపత్రిప్రారంభించబడింది. ఇచ్చట వివిధ జంతువులకు యోగ్యత కలిగిన డాక్టరుచే తగు చికిత్స పొందవచ్చును.

నేటి నుండి గురువారం వరకు

ప్రతిరోజు 2-00 గం॥

ప్రత్యేక మ్యాటినీ

జెమినీ పిక్చర్స్:

బాలనాగమ్మ

కొత్త ప్రింట్ (తెలుగు)

తా: పుష్పవల్లి, కాంచనమాల, సుబ్బారావు.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్.

భర్త వదలివేయ పడుపువృత్తి

వర్సీ హోటల్‌లో సాగిస్తున్న ఒక స్త్రీకి 8 మాసాల శిక్ష

సికిందరాబాద్, మే 23

26 సంవత్సరాల వయస్సుగల ఇక్బాల్ బేగం తాను ఎట్లు పడుపు వృత్తి నవలంబించిందో నిన్న నగర మేజిస్ట్రేట్ శ్రీ పి పాపారెడ్డి ముందు వివరించింది. మేజిస్ట్రేటు ఆమెకు 8 మాసాల మామూలు శిక్షవిధిస్తూ గర్భవతియైయున్నందున ప్రభుత్వము రక్షణ యివ్వాలని తీర్పునిచ్చాడు.

ఇక్బాల్ బేగం వివాహం చేసుకున్న తర్వాత 4 సంవత్సరాల క్రితం భర్త వదలి వేశాడట. కొన్ని మాసాల క్రితం ఆమె షేక్ మహమూద్ అను నొకనితో కొంతకాల ముందట. ఇరువురి మధ్యా కలహంవచ్చి అతడు కూడా వెడలగొట్టగా విధిలేక పడుపు వృత్తి నవలంబించానని రెండుమాసాల క్రితం ఒక టాక్సీ డ్రైవర్ తనను వర్సీ హోటల్‌కు తీసుకపోగా అచట మొదటి అంతస్థులో ఒక గదిలో వున్నానని, తిరిగి మే 18 న అదే హోటల్‌కు తీసుకపోబడి కారులో కూర్చున్న సమయాన పోలీస్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశాడని ఆమె మేజిస్ట్రేట్‌కు తెలిపింది

భువనగిరిలో రాష్ట్ర రాజకీయ మహాసభల ఏర్పాట్లు

భువనగిరి, మే 23

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు నల్లగొండ జిల్లా భువనగిరిలో యీనెల 20 న జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. వారు ఉభయులుచేసిన ప్రసంగాలలో భువనగిరిలో జరుగనున్న రాష్ట్ర రాజకీయ మహాసభలు జయ ప్రదమయ్యేందుకు కృషిచేయవలసిందని కార్యకర్తలకు సలహా యిచ్చారు.

మహాసభకు ప్రతినిధులుగాను, ప్రేక్షకులుగాను వచ్చేవారికి భోజన ఎసతులు కల్పించుటకు స్థానికవర్తకులు పూనుకొంటామని వాగ్దానం చేశారు. రాష్ట్రంలోని జిల్లాలనుంచి 5 వందల మందికి పైగా ప్రతినిధులు సభకు హాజరవుతారని తెలుస్తున్నది. మహాసభ జరుపుటకు నిర్ణయించిన స్థలంలో లక్ష మంది ప్రేక్షకులు కూర్చొనుటకు వీలుంటుందని భావించబడుచున్నది.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ శిక్షణశిబిరం

జూన్ 1 నుండి 15 వరకు గుడివాడలో నిర్వహించ నిర్ణయం

విజయవాడ, మే 23

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి ఇలాప్రకటిస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెస్ తరపున గుడివాడ (కృష్ణా)లో జూన్ 1 నుండి 15 వరకు యువజన శిక్షణ శిబిరం నిర్వహించటానికి నిర్ణయించబడింది. ఈ శిక్షణశిబిరంలో ఒక్కొక్క జిల్లానుండి పదిమంది అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. శిక్షణ శిబిరంలో చెరగోరే కాంగ్రెస్ యువజనులు ఆయా జిల్లా యువజన కాంగ్రెస్ సంఘముల ఆమోదముతోతమ ప్రవేశ పత్రములను పంపుకోవలెను. ఉత్తమ సేవాదీక్షగల యువజనులను శిక్షణ శిబిరానికి పంపటంలో జిల్లా యువజన కాంగ్రెస్ సంఘములు సహకరించవలసినదిగా కోర్తున్నాము. వివిధ జిల్లాలయందలి కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సంఘములు తోడ్పడి ఈ ఉద్యమం జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.

"ఈ శిక్షణ శిబిరం కృష్ణా జిల్లా కాంగ్రెస్ సంఘంవారి సహకారంతో నిర్వహింపబడుతుంది. దీనికి ప్రిన్సిపాల్‌గా పనిచేయటానికి శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు అంగీకరించారు. ఆయా రంగాలలో అద్వితీయమయిన విజ్ఞానం అనుభవం గడించిన ప్రముఖ విద్యావేత్తలు జాతీయ నాయకులు ఆయాఅంశాలపై విద్యార్థులకు శిక్షణనిస్తారు. ప్రధానముగా ఈ క్రింది అంశాలపై శిక్షణ ఈయబడుతుంది: 1. జాతీయ కాంగ్రెస్ చరిత్ర, 2. భారతదేశంలో వివిధ రాజకీయ పక్షముల ప్రచార పద్ధతులు, 3. భారత రాజ్యాంగము - ప్రజాస్వామ్యము, 4. ఆర్థిక శాస్త్రము, 5. రాజకీయ శాస్త్రము, 6. సాంఘిక శాస్త్రము, 7. నాహిత్యము - కళలు, 8. కమ్యూనిస్టుల సిద్ధాంతము - ఆచరణ, 9. ప్రజాస్వామ్యము, 10. సోషలిస్టు విధానము - కాంగ్రెస్ కర్తవ్యము' 11. గాంధేయ వాదము, 12. పత్రికా రచన - ప్రచారము, 13. పాశ్చాత్య సిద్ధాంతములు - భారతీయవేదాంతం, 14. యువజనుల కర్తవ్యము."

ఇండియన్ మిలిటరీ అకాడమీలో శిక్షణ

అభ్యర్థుల ఎన్నిక నిమిత్తం నవంబర్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను పరీక్షలు

న్యూఢిల్లీ, మే 23

ఇండియన్ మిలిటరీ అకాడమీలో 1962 జులైలో ప్రారంభంఅయ్యే తరగతిలోకి చేర్చుకోదగు అభ్యర్థులను నిర్ణయించే నిమిత్తం యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను నవంబరు 9, 10 వ తేదీలలో నిర్ణీత కేంద్రాలలో పరీక్షలుజరుపుతుందని రక్షణమంత్రిత్వ శాఖ మొన్న ఒక పత్రికాప్రకటనలో వెల్లడించింది.

అభ్యర్థులు అవివాహితులైన పురుషులై ఉండాలి. ఇంటర్మీడియేటు పరీక్షలోగాని అందుకు సమానమైన పరీక్షలోగాని ఉత్తీర్ణులై ఉండాలి అట్టి పరీక్షకు ఇటీవలనే వెళ్ళి ఉన్న లేదా వెళ్ళబోతున్న అభ్యర్థుల దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుంది. అయితే వారు 1962 జూన్ 30లోగా తాము పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు దాఖలాలు అందజేయవలసి ఉంటుంది.

అభ్యర్థులు 1941 జులై 2 వ తేదీన గాని, ఆతర్వాతగాని పుట్టినవారై ఉండాలి అయితే వారు 1944 జులై 1 వ తేదీకి తర్వాత పుట్టినవారై ఉండకూడదు. రెగ్యులర్ సైన్యంలోను ప్రాంతీయ సైన్యంలోను పని చేస్తున్న సిబ్బందితోసహా అందరు అభ్యర్థులకు ఈ వయః పరిమితులు వర్తిస్తాయి.

సమీపంలో ఉన్న మిలిటరీ సబ్ ఏరియా హెడ్‌క్వార్టర్సు, రిక్రూటింగు ఆఫీసు, లేదా సైనిక విద్యార్థి దళం యూనిట్ నుండి దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు ఉచితంగా తెప్పించుకోవచ్చును. లేదా 1 రూ. మనియార్డరు పంపి సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను, ధోల్పూర్ హౌసు, డిహెచ్‌క్యూపి ఓ న్యూఢిల్లీ-11 నుంచి తెప్పించుకోవచ్చును. పోస్టలు ఆర్డర్లు, చెక్కులు, కరెన్సీ నోట్లు స్వీకరించబడవు. మనిఆర్డర్ కూపన్లపై "ఇండియన్ మిలిటరీ అకాడెమీ ఎగ్జామినేషన్ నవంబరు 1961 అని వ్రాయాలి. తమ పేర్లు, పూర్తి చిరునామాలున్న బ్లాకులెటర్సులో వ్రాయాలి.

ఇండియాలో నివసిస్తున్న అభ్యర్థులు దరఖాస్తులు పూర్తిచేసి కమిషనుకి వాటిని అందజేయవలసిన గడువు తేదీ 1961 జులై 10. విదేశాలలో నివసిస్తున్న అభ్యర్థులు దరఖాస్తులు అందజేయవలసినగడువు తేదీ 1961 జులై 24

లిఖితపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్వీసుల సెలెక్షనుబోర్డు ఎదుట ఇంటర్వ్యూకు, శరీర దార్ఢ్య పరీక్షకు హాజరు కావలసి ఉంటుంది. అంతిమంగా ఎన్నికయిన అభ్యర్థులు 1962 జులైలో ఇండియన్ మిలిటరీ అకాడెమీతో చేరవలసి ఉంటుంది. అకాడెమీలో శిక్షణ ఉచితం, అభ్యర్థి తల్లిదండ్రులయొక్క లేదా గార్డియను యొక్క ఆదాయం నెలకు రూ. 300 మించనిపక్షంలో ప్రభుత్వం విద్యార్థికి కొంత ఆర్థిక సహాయం కూడా మంజూరు చేస్తుంది.

సిడ్నీలో భూకంపం

సిడ్నీ, మే 23

సిడ్నీ రేవులో నిన్న ఉదయం 15 సెకండ్లపాటు భూకంపం కలిగింది. ఈమధ్య కొన్ని సంవత్సరాలనుండి ఎప్పుడూ యిటువంటి భూకంపం లేదు. ఈస్వల్ప వ్యవధి భూకంపానికి భవనాలు నెట్టబడువారగా ప్రజలు వేలకొలది సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. ఎట్టి ప్రాణనష్టమూ జరుగలేదు. కొంతవరకు భవనాలు మాత్రం నష్టపడినవి. విద్యుచ్ఛక్తి సరఫరా దెబ్బ తిన్నందున కొన్ని ప్రాంతాలు రాత్రి చీకటిమయంగా యుండినవి.

ఒక కార్యాలయంలో ఫర్నిచర్ భూమినుండిఎగిరిపడిందని, ఒక వైద్యాలయంలో ముగ్గురు యీ కంపన సమయాన ప్రసవించారని వార్త అందినవి.

వైమానిక దళ ఫ్లయింగ్ కళాశాల పరీక్షా ఫలితాలు

న్యూఢిల్లీ, మే 23

52 వ జి. డి. (పైలట్లు) తరగతికి వైమానికదళ ఫ్లయింగ్ కళాశాలలో అభ్యర్థులను చేర్చుకునేనిమిత్తం, 1960 నవంబరులో యూనియన్ పబ్లికు సర్వీసు కమిషనువారు జరిపినపరీక్షలు రక్షణ మంత్రిత్వ శాఖ తాలూకు వైమానికదళ సెలెక్షనుబోర్డు జరిపిన ఇంటర్వ్యూల ఫలితాలను అనుసరించి మొదటి 42 స్థానాలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల పేర్లను యూనియన్ పబ్లికు సర్వీసు కమిషను మొన్న ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

ఈఉత్తీర్ణులైన అభ్యర్థులజాబితాలో ఈక్రింది వారుకూడా ఉన్నారు:- శ్రీ ఆర్. నాగరాజ్ (రోల్ నంబరు 101) వి. తాతారావు (176).

తరగతులు ప్రారంభం అవడానికి పూర్వం బాగా ఆరోగ్యంగా ఉన్న వారినే శిక్షణకు పంపడం జరుగుతుందనీ, ఈజాబితా తయారు చేయడంలో వైద్య పరీక్షా ఫలితాలను లెక్కలోకి తీసుకోలేదనీ, భర్తీచేయవలసిన ఖాళీల సంఖ్య 49 కాగా, అవసరాన్నిబట్టి ఈ సంఖ్య దరిమిలాను మార్చవచ్చుననీ, వెల్లడించబడింది.

న్యాయస్థానాల్లో ప్రత్యేక లేబర్ బెంచీలు

వర్కింగ్ జర్నలిస్టుల సమావేశ తీర్మానం

త్రివేండ్రం, మే 23

కేసులను శీఘ్రగతిని పరిష్కరించుటకు న్యాయస్థానాల్లో లా కమిషన్ సూచించినట్లు ప్రత్యేక లేబర్ బెంచీలను యేర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య 9 వ వార్షిక సమావేశంలో ఒక తీర్మానము ఆమోదించ బడింది.

మూడురోజులుగా సాగిన యీ సమావేశం నిన్నటితో సమాప్తమైంది.

వర్కింగు జర్నలిస్టుకు సంబంధించిన కేసులు హైకోర్టులందును, సుప్రీం కోర్టులోను 4 సంవత్సరాల నుండి అపరిష్కృతంగా యున్నందుకు యీ సమావేశంలో విచారం వెలిబుచ్చబడింది.

కార్మిక వివాదాలకు సంబంధించి 226, 32 రాజ్యాంగ సూత్రాల ప్రకారం దాఖల్ చేయుటకు ఉన్నట్టి రిట్ హక్కును తగు సవరణతో రాజ్యాంగమునుండి తొలగించి కార్మిక న్యాయస్థానాలు, పారిశ్రామికట్రిబ్యునల్‌లు పరిష్కరించుటకు వీలు కల్పించాలని కూడ యీ సమావేశం తీర్మానించినది.

స్వల్పవిషయాలపై యజమానులు హైకోర్టులకు వెళ్ళుట వారు తమ కోడ్‌ను అతిక్రమించుచే అయినా ప్రభుత్వం వారికి వ్యతిరేకముగా ఎట్టి చర్యా తీసుకొనుటలేదు. అట్టి యజమానులు సక్రమంగా ప్రవర్తించేలా తగునైతిక, యితర నిబంధనలను అమలుపరచాలని మరో తీర్మానము చేయబడింది.

ఈమధ్య శాసన సభ్యుల, పత్రికల హక్కులపై భేదాభిప్రాయాలు పొడసూపినవని, పార్లమెంటు శాసన సభ్యుల యొక్కయు, పత్రికల యొక్కయు హక్కులేవో నిర్వచించాలని, రాజ్యాంగ మిచ్చునట్టి వాక్ స్వాతంత్ర్య ప్రాథమిక హక్కు పరిరక్షణకు అట్టి నిర్వచనం అవసరమని యింకో తీర్మానం చేయబడింది.

సహకారముతో నిర్వహింప బడు పత్రికలు నిర్భయముగా పత్రికల స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తాయనే నమ్మకాన్ని యీ సమావేశములో పునరుద్ఘాటించుట జరిగింది. సహకారమువల్ల సత్ఫలితాలు రావాలంటే సమాఖ్య, సహకార సంఘాల మధ్య సంబంధముండాలని యీ సమావేశం అభిప్రాయపడింది.

ప్రత్యేక పర్వతరాష్ట్రం

సోషలిస్టుపార్టీ వ్యతిరేకత

వాజీపూర్, మే 23

ప్రత్యేక పర్వత రాష్ట్రం కొండ తెగలవారి సమస్యలను తీర్చలేదు కనుక అస్సాం పర్వత నాయకుల కోర్కెను సోషలిస్టు పార్టీ సమర్థించజాలదని గత రాత్రి యిచట సోషలిస్టు పార్టీ జాతీయ సమావేశం తీర్మానించింది

ప్రత్యేక పర్వత రాష్ట్రం వల్ల అస్సాం విభజన జరుగుతుందని అభిప్రాయం వెలిబుచ్చుతూ కులీనులు, ధనికులు తమను సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా దోచుకొనకుండా అస్సాం కొండ తెగలవారు ఐక్యముకావాలని యిచ్చిన పిలుపుపట్ల తీర్మానంలో సానుభూతి ప్రకటించబడింది.

సోషలిస్టు పార్టీ విధానాలపై నాధారపడిన సంఘము రూపొందకుండువరకు పైతరగతులవారు కొండ తెగలవారిని దోచుకొనుట, అణచుట కొనసాగగలదని ఆ తీర్మానంలో అభిప్రాయం వెలిబుచ్చబడింది.

దారిద్ర్యమును ఎదుర్కొనుటకు కొండతెగలవారు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడిన యితర పార్టీలతో చేతులు కలపాలని సోషలిస్టు పార్టీ కోరింది.

అస్సాంలో దుష్పరిణామాలకు దారి తీసిన భాషా ఉద్యమం ప్రభుత్వం, బెంగాలీ, అస్సామీ భాషలయందు అభిమానంకల యితరవర్గాలు లేవదీసిందేనని మరో తీర్మానములో ఆరోపణ చేయబడింది. ప్రభుత్వంగాని యితర వర్గాలు కాని ప్రజల భాషలో ప్రజావ్

హౌసింగ్ కాలనీ పథకం

ఇంటి నిర్మాణ వ్యయం రు. 5 వేల మేరకు హెచ్చింపు

హైదరాబాదు, మే 23

హౌసింగ్ కాలనీ పథకము క్రింద స్థలము ధరతో కలుపుకొని రు. 8,000 లకు యిండ్లు కట్టాలని కేంద్ర ప్రభుత్వం లోగడ నిర్ణయించింది. ఇప్పుడు దీనిలో పేర్కొన్న ఖర్చు మొత్తాన్ని రు. 5 వేలకు పెంచిందని హైదరాబాదు చేనేత పారిశ్రామిక కేంద్ర సహకార సంస్థ కార్యదర్శి ప్రకటించారు.

ఈ విధముగా కట్టబడే యింటికై అయ్యే ఖర్చులకై మంజూరు చేసిన మొత్తములో 75 శాతము అప్పుగాను మిగతా 25 శాతము సబ్సిడీగాను యివ్వనిశ్చయించింది. తరువాత భారత ప్రభుత్వము ఈ యిండ్ల నిర్మాణపుఖర్చులకై మంజూరుచేసే సబ్సిడీలో 50 శాతాన్ని యింటి పై భాగము పూర్తిఅయ్యే సమయములో అందచేయగలదు.

ఇంటిని కట్టుటకు వెచ్చించిన మొత్తానికి సంబంధించిన లెక్కలను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత సబ్సిడీ మిగతా మొత్తము ముట్టచెప్పగలదు. సవరించబడ్డ కేంద్ర ప్రభుత్వ నిర్ణయము కొత్తగా అమలు జరిగే స్కీములకు వర్తింపచేయబడుతుంది. ఇప్పుడు నిర్వహించబడుతున్న వాటికిది వర్తించదు.

జనరల్ ఎన్నికలకు దరఖాస్తు పత్రాలు

హైదరాబాదు, మే 23

జరుగనున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేయ తలచినవారికి కార్యవర్గం పేర్కొన్న దరఖాస్తుపత్రాలు జిల్లా కాంగ్రెసు కార్యాలయాలలో లభించ గలవని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు నిన్నచేసిన ఒక పత్రికాప్రకటనలో వెల్లడించారు. పార్లమెంటుకు అసెంబ్లీకి పోటీచేయ సంకల్పించేవారు వెంటనే జిల్లా కాంగ్రెసు సంస్థతో సంప్రదించ వలసిందని చానిలో ఆయనసూచిస్తూ పూర్తి చేసిన దరఖాస్తుపత్రాలతో పాటు దరఖాస్తు రుసుము, ధరావతు సొమ్ము రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయానికి యీనెల 31వతేదీలోగా పంపాలన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శాకాహారుల సంఘం

హైదరాబాదులో యే ర్పాటు

హైదరాబాద్, మే 23

నగర శాకాహారులు నిన్న యిక్కడ సమావేశమై ఆంధ్ర ప్రదేశ్ శాకాహారుల సంఘం నెలకొల్పుటకు నిర్ణయం తీసుకొన్నారు.

ఈ సంఘం, అహింస సిద్ధాంతాలతో విశ్వశాంతి సాధించటమే లక్ష్యంగా పెట్టుకొన్నదని తెలుస్తున్నది.

ఈ ఉద్యమ నాయకులు పశువధ నిరోధించుట ద్వారా మాంసాహార తత్వమును యెదుర్కొనే ఒక ఉద్యమాన్ని నిర్వహించవచ్చునని శ్రీ శంకర్ జేన్ సమావేశంలో అన్నారు. ఈరాష్ట్ర సంస్థ ఢిల్లీలోని కేంద్రసంఘానికి అనుబంధించబడుతుందని దానికి శ్రీమతి రుక్మిణీ అరుండేల్ అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు.

బొంబాయి ట్రెయినింగ్ సంస్థ

అమెరికా సహాయం హెచ్చింపు

న్యూఢిల్లీ, మే 23

బొంబాయిలో చేతివృత్తుల వారికి, బోధకుల శిక్షణ కేంద్ర సంస్థకి అమెరికా సహాయాన్ని హెచ్చించటానికి వీలుగా ఇండియా, అమెరికాలు నిన్న ఒక ఒప్పందం మీద సంతకాలు చేసుకొన్నవి. ఇప్పుడు అమెరికాసహాయం 7,78,000 డాలర్ల (37 లక్షల రూపాయలు)కు హెచ్చించబడుతుంది.

మూడవ పంచవర్షాళిక కాలంలో 7,60,000 మందికి శిక్షణ సౌకర్యాలు కావలసి ఉంటవని, పరిశ్రమల విస్తరణకూ, కొత్తవాటికి ఇంతమంది పని వారు అవసరం ఉంటారనీ భావించబడుతున్నది. వీరికి శిక్షణ ఇవ్వటానికి 20,000 మంది దాకా శిక్షకులు అవసరం ఉంటారు. ఇందుకోసమని ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ఆరు ట్రెయినింగు కేంద్రాలలో బొంబాయిలోని దొకటి. పనివారికి శిక్షణ ఇవ్వటానికి కూడా ఇవి పనికి వస్తవి. ఇది 1962 జూలైలో పని ప్రారంభించవచ్చుననుకొంటున్నారు.

దీనికి అమెరికా పరికరాలు సామగ్రి, పనిముట్లు, పుస్తకాలు తొమ్మిది మంది నిపుణులను శిక్షకులుగా పంపుతుంది.

ఆర్ష విద్యా పరిషత్సమావేశము

హైదరాబాదు, మే 23

సుప్రసిద్ధులైన విద్వాంసులను సమావేశపరచి, సన్మానించి, ప్రోత్సహించుచు, విద్యాప్రబోధము చేయుటకై ఆర్షవిద్యా పరిషత్తు పేర చిరకాలం క్రిందట పండితులచే నొక సంస్థ స్థాపింపబడినది. అట్టి యార్షవిద్యా పరిషత్తును ఈ సంవత్సరము దీపంబరు మాసమున హైదరాబాదు నగరములో సమావేశమగుటకు ఆహ్వానించబడింది.

సమావేశమునకు ఆహ్వానసంఘసభ్యులుగా శ్రీయుతులు పప్పుసోమసుందరం, కె. అచ్యుతరెడ్డి, వల్లూరు వెంకటేశ్వర్లు, బుర్రా వెంకట సుబ్బారాయుడు, కె ఆర్. కృష్ణయ్యశెట్టి, యం. ఎస్. లక్ష్మీనరసయ్య, బూరుగు మహాదేవ్, దండు పెంటయ్య, సురర్ల సూర్యప్రకాశం, బూర్గుల వెంకటేశ్వరరావు, చివుకుల అప్పయ్యశాస్త్రి, జూలూరి వీరేశలింగంగుప్త, వంగపల్లి నీలకంఠం, యన్. సి. యన్. వెంకటాచార్యులు, సరిపెల్ల విశ్వనాథశాస్త్రి నియమింపబడినారు.

ఈ ప్రయత్నమున రసజ్ఞులెల్లరును యథాశక్తిని తోడ్పడాలని విరాళములను శ్రీయుత పప్పు సోమసుందరం గారికి (సీనియర్ ఎడ్వకేటు, సుప్రీం కోర్టు, వివేకనగర్, చిక్కడపల్లి, హైదరాబాదు) అందజేయాలని ఆహ్వాన సంఘం ఒక విజ్ఞప్తి చేసింది.

పై విషయములో శ్రీ పుచ్చా వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి (316/1, విద్యానగరం, హైదరాబాద్-7) నుండి వివరాలు తెలుసుకోవచ్చు.

బ్రిటన్ పర్వతారోహకులచే నన్పేశిఖరారోహణ

ఖాట్మాండూ, మే 23

బ్రిటన్ పర్వతారోహకులు డెన్నిస్ డాలిన్, టాసి. ఎ. షర్పా మే 18 న 25680 అడుగుల ఎత్తుగల నన్పేశిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు.

చాందా సంఘం ప్రశ్నావళి

సమాధానాల కొరకై జూలై మాసాంతం వరకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 23

కేంద్ర ఎక్సైజు పునర్వ్యవస్థీకరణ సంఘం తమ ప్రశ్నావళికి సమాధానాలు అందజేసే గడువును 1961 జూలై 31వ తేదీవరకు పొడిగించింది. ప్రజలు, వ్యాపారస్తులు అనేక మంది కోరినమీదట సంఘం ఈనిర్ణయం తీసుకొనడం జరిగింది. ఇంతకుముందు ఈ సంఘం తమప్రశ్నావళిని జారీ చేస్తూ ఈ నెలాఖరు లోగా సమాధానాలు పంపుకోవాలని గడువు నిర్ణయించింది.

సామాన్య ప్రజల సంక్షేమం

స్వతంత్రపార్టీ ధ్యేయమని శ్రీ ఇటాలియా వివరణ

సికింద్రాబాద్, మే 23

సికింద్రాబాదు స్వతంత్రపార్టీనియోజకవర్గ సభ అధ్వర్యాన సమావేశము సికింద్రాబాదు స్వతంత్రపార్టీకార్యాలయములో ఉదయము 10 గంటలకు జరిగినది సమావేశానికి శ్రీ కె. డి. ఇటాలియా, హైదరాబాదు స్వతంత్రపార్టీ అధ్యక్షులు అధ్యక్షత వహించిరి. హైదరాబాదు స్వతంత్రపార్టీ కార్యాచరణ సంఘ సభ్యులు, బేగంపేట, మారేడ్‌పల్లి, రాణిగంజ్, హైదర్‌బస్తీ మొదలు గాగల పేటల నుంచి కార్యకర్తలు స్వతంత్రపార్టీ ధ్యేయాలకు పెక్కుమంది సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ పి. బాలకృష్ణ, సికింద్రాబాదు స్వతంత్రపార్టీ సంయుక్తనియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సభికులను ఆహ్వానిస్తూ, శ్రీ కె. డి. ఇటాలియాగారిని సమావేశాన్ని ప్రారంభింపవలసినదిగా కోరారు. శ్రీ మిశ్రాగారి ప్రార్థనతో సమావేశము ప్రారంభమయినది.

శ్రీ ఇటాలియాగారు మాట్లాడూ స్వతంత్రపార్టీ స్థాపనోద్దేశాన్నిగురించి విపులముగా వివరించారు. ఉన్నత ఆశయాలతోను, మంచి ఆదర్శాలతోనూ ఈ పార్టీ స్థాపించబడినదని, ఈపార్టీలో పని చేయటానికి సత్ప్రవర్తన కలవారే రావాలని, ధర్మము, నీతి నియమాలను పాటిస్తూ, వ్యక్తిగత దూషణలకు పోకుండా కాంగ్రెసులోని లోపాలను ఎత్తి చూపుతూ, స్వతంత్రపార్టీ సూత్రావళిని సామాన్య ప్రజలకు అర్థమయ్యేలాగున ప్రచారం చెయ్యాల్సిఉంటుందని ఉద్బోధించారు. స్వతంత్రపార్టీ ధనవంతుల పార్టీ అని కాంగ్రెసు విమర్శించటం, కేవలము తమను శాము విమర్శించుటేనటము లాంటిదని, ఈ పార్టీ ముఖ్యముగా కార్మిక, కర్షక, మధ్యతరగతి, స్వయం వృత్తులవారి పరిరక్షణకు ఏర్పడినదని కాబట్టి అలాటివిమర్శనకు తావేలేదని ఉద్ఘాటించారు. అందువలన సామాన్య ప్రజలందరు విరివిగా స్వతంత్రపార్టీలో చేరి, తమతమహక్కులను పరిరక్షించటానికి ఇతోధికంగా తోడ్పడాలని కూడా విజ్ఞప్తిచేశారు. రాబోవుఎన్నికలలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని కదిపెయ్యాలని కూడా ఉద్బోధించారు.

శ్రీ ఐ. యల్. యన్. శాస్త్రి హైద్రాబాదు స్వతంత్ర పార్టీ కార్యదర్శి తర్వాత ప్రసంగిస్తూ కేవలము ఆంగ్లేయులలను హిందూ దేశము నుంచి పారదోలటంతోనే సమస్యలన్నీ పరిష్కారం కాలేదని అన్నారు అప్పట్లో గాంధీ మహాత్ముని నాయకత్వాన దేశంపరిపాలననుంచి విముక్తి పొందాలనే ధ్యేయంతో ప్రజానీకమంతా కాంగ్రెసుకు అండదండగా నిల్చి స్వాతంత్ర్యాన్ని పొందింది. ఈ స్వాతంత్ర్య సముపార్జన కేవలము అధికారాన్ని మార్చటానికే గాదు. స్వపరిపాలనరూపాందించటమేఅప్పటి పరమావధి. తర్వాత సుపరిపాలన స్థాపనచెయ్యటం ఇప్పుడు ప్రతివ్యక్తి ధ్యేయంకావాలి అప్పుడే స్వతంత్ర పార్టీ అవతరణయొక్క ప్రాముఖ్యం అవగాహనం అవుతుంది. మితిమీరి వారిని వెళ్ళగొట్టి అంతకంటె దోపిడి చేస్తూ అక్రమంగానూ, అవినీతిగానూ పాలనచేస్తున్న కాంగ్రెసు వారి చేతుల్లో ప్రభుత్వాన్ని పెట్టి నిస్సహాయులయి చూస్తూ ఊరుకోవటం ఎన్నటికి ప్రజల అభిప్రాయం కాదు. స్వపరిపాలనకోసం ఎట్లాగయితే ఆంగ్లేయులను దేశాన్నుంచితరిమివేశామో ఆవిధంగానే, అంత ఆవేశంతోనూ, అంత ఉద్ధృతంగానూ ప్రజలందరూ ఒక్కుమ్మడిగా చేరి కాంగ్రెసు పాలనను అంతంచేసి సుపరిపాలన ప్రతిష్ఠాపన చెయ్యటానికి కంకణం కట్టుకొనాలని అన్నారు.

స్థూలముగా ఆలోచిస్తే ప్రభుత్వం యొక్క విధులు రెండు. ఒకటి దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పటం, రెండోది విదేశీయుల ఆక్రమణ నుంచి దేశాన్ని రక్షించటం. ఈ పదునాలుగు సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ఈరెండు శూన్యమయి పోయాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం అంతా అల్లకల్లోలమయి నానా బీభత్సమయి, అన్ని వర్గాల వారు ఎన్నో అగచాట్లు పడుతూ ఉండటము మనందరంనిత్యంచూస్తున్న విషయమే. ఇక కాంగ్రెసువారు పదవీ వ్యామోహులయి ఒకరి మీదనొకరు నిందలు మోపుకుంటూ ప్రజాక్షేమంకన వైపేతమ దృష్టిని మరల్చలేకుండా ఉన్నారు. వీటివిషయమయి విపులముగా చెప్పవలసిన అవసరంలేదు. ఏరోజు వార్తాపత్రికయైనా తెరచిచూస్తే, అది స్పష్టమవుతునేఉంది ఇలాంటివన్నీ చూస్తూ కూడా ఇక కాంగ్రెసువారి చేతిలో దేశక్షేమం, ప్రజాక్షేమం భద్రంగా ఉంటుందని అనుకోవటం పొరపాటు. ఈపరిపాలన ఎంత తొందరగా అంత మవుతే అంతత్వరగా దేశానికి క్షేమం అనిఅన్నారు.

నగర వార్తలు

అఖిలభారత ముదిరాజ కార్యకర్తల సభలు

అఖిలభారత ముదిరాజ కార్యకర్తల మహాసభలు, వచ్చేనెల 3, 4, 5 తేదీలలో సుల్తాన్‌బజార్, ప్రతాపగిర్జీకోటలో జరుగుతవి. దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన ముదిరాజ కార్యకర్తలు నాయకులు ఈ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొంటారని తెలుస్తున్నది.

రాష్ట్ర వెల్ఫేర్ ఫండ్ డ్రా

ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఫండ్ డ్రా యీనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిజాంకాలేజి పవెలియన్‌లో జరుగుతుంది డ్రా కార్యక్రమాన్ని పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్ పర్యవేక్షణచేస్తారు ఈసందర్భంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రిణి శ్రీమతి మసూమా బేగం "డ్రా"బహుమతులను పంచిపెడతారు.

యాకూత్‌పూరాలో శ్రీ వెంకటేశ్వరశాస్త్రి ఉపన్యాసం

మే 21 ఆదివారం రాత్రి 8 గంటలకు యాకూత్‌పుర బ్రాహ్మణ వాడి అర్యసమాజ మందిరములో శ్రీ పండిత వెంకటేశ్వరశాస్త్రి పరివ్రాట్ తెలుగుహిందీ వార్తాపత్రికల సంపాదకులు అరాజకీయ తత్వముల వలనకలుగు ప్రమాదములనుగురించి ఉపన్యసించారు.

భారతసాంఘిక సేవాసంస్థ వార్డు కమిటీ

13వ వార్డుకు చెందిన పౌరులు ముచుకుందనగర్‌లోని పాత వంతెన సమీపమునవున్న విరాట్ భవనములో యీనెల 21న శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి అధ్యక్షతన సమావేశమై భారత సాంఘిక సేవాసంస్థకు చెందిన రాష్ట్రశాఖకు అనుబంధంగా వార్డు కమిటీ నెలకొల్పుటకునిశ్చయించారు తర్వాత కమిటీ జరిగిన ఎన్నికలలో యీ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికయినారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి సూర్యనారాయణ రెడ్డి. సి. శ్రీనివాస్, కార్యదర్శి సహాయకార్యదర్శులు శ్రీయుతులు కె. ఆర్. కృష్ణస్వామి, టి. అంజనికుమార్ కోశాధికారి, శ్రీ వి. పెంటయ్య ఇంకా 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

మున్సిపల్ వార్డులలో మేయర్ పర్యటన

హైదరాబాదు కార్పొరేషన్‌లోని సికింద్రాబాదు విభాగానికి చెందిన 24 నియోజక వర్గాలలోవారానికి 2సార్లు మేయర్ అధికార్లతోకలసి పర్యటించనిశ్చయించారు. ఈ పర్యటన కార్యక్రమం ఈ వారంలో మంగళ శుక్రవారములందు నిర్వహించబడుతుంది.

డా॥ వి. వి. శ్రీరాం మృతి

నిజాం రాష్ట్ర సైన్య విభాగంలో మెడికలాఫీసర్‌గా 33 సంవత్సరాలు పనిచేసి రిటైరైన డా॥ వి. వి. శ్రీరాం 23 వ తేదీ ఉదయం 8-45 లకు తన 67 వ యేట దోమలగూడాలో తమ స్వగృహంలో మృతిచెందారు. వీరికి భార్య, 13 గురు సంతానం ఉన్నారు

అమ్మజని సహాయం లేకుండ పర్వతారోహణ

ఎడ్మండ్ హిల్లరి విఫల యత్నం

ఖాట్మండూ, మే 23

27,790 అడుగులఎత్తుగల మశాలు శిఖరాన్ని అమ్మజని సహాయంలేకుండా అధిరోహించుటకు తొలిప్రయత్నంచేసిన సర్ ఎడ్మండ్‌హిల్లరీ శిఖరాన్ని అధిగమించుటకు యింకా కొద్ది అడుగులు మాత్రమేమిగిలియుండ విఫలుడయ్యాడని గతరాత్రి యిచటికి చేరిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

పర్వతారోహణ జట్టుకు చెందిన ముగ్గురు వ్యాధిగ్రస్తులయ్యారట. కాని అది యెట్టి వ్యాధియో తెలుపలేదు. హిల్లరిమాత్రం బరువు లోయలో ఆరోగ్యంగా యున్నాడట.

రాకపోకలు

ఆర్థిక, న్యాయశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 24వ సాయంత్రం 5గంటలకు బయలుదేరి వెళ్ళి అనునగల్లు (మహబూబునగరం జిల్లా), వెలుదండ పర్యటించిఆరోజే రాత్రి 11 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు. మరల మే26న ఉదయం 10-05 గంటలకుబయలుదేరి మద్రాసు వెడతారు. అక్కడనుంచి కలకత్తా, దుర్గాపూర్, ఢిల్లీ పర్యటించి జూన్ 2వతేదీన ఉదయం 9-25 గం.లకు హైదరాబాద్ చేరుకుంటారు. మరల జూన్ 2వతేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి మెదక్ వెళ్ళి పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం జరిపి ఆరాత్రే 11 గంటలకల్లా రాజధానికి తిరిగి వస్తారు.

ధర్మాదాయాలు, సహకారశాఖల మంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి మే 28 వ తేదీ సాయంత్రం 5-30 గం. లకు బయలుదేరి భద్రాచలంవెళ్తారు. జూన్ 2 వ తేదీ ఉదయం 7-35 గం. లకు రాజధానికి చేరుకుంటారు.

రాష్ట్ర విద్యా, రవాణాశాఖల మంత్రి శ్రీ ఎస్ బి.పి. పట్టాభిరామారావు బెంగుళూరు పర్యటనను రద్దు చేసుకున్నారు. లోగడ నిర్ణయించుకున్న కార్యక్రమం ప్రకారం ఆయన ఈ28వ తేదీన అచ్చటికి వెళ్ళవలసివుంది.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 23

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంచె 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-00 60-00
గుజ్జులు ,,	60 00 62-00
నె. 19 నెంబర్లు	59-00 63-00
దొడ్డు బియ్యం	54-00 55-50
గర్కులు	58-00 54-50
నానకరాలు	59-00 63 00
బంగారు తీగెలు	64 20 69 00
గొట్టై బియ్యం	50-00 52-00
24 నెంబర్లు	63 00 64-50
ఎస్. కె. కె. బియ్యం	62 50 63 50
కొత్త సాంబర్లు	65-0 71-00
పాతసాంబర్లు	66-00 78 50
కుసుమబియ్యం	60-50 61-00
పచ్చ జొన్నలు	85-50 95-00
చట్టి జొన్నలు	19-00 84 00
తెల్ల జొన్నలు	37-00 40-00
పసుపు	85-00 98-00
కందులు పెద్దవి	43-00 44 00
కందులు చిన్నవి	39-00 40-75
మినుములు	55-00 59 00
సెనగలు	43 00 47.20
పెసలు	58-00 56-50
పులవలు	33-00 34-00
తెల్లం	25-00 40-00
మిరపకాయలు	98 00 18-00
చింతపండు	65-00 90-00
పుల్లిగడ్డ	8 5 12-25
యెల్లిగడ్డ	55-00 70-00
తెల్ల నువ్వులు	135-00 156-00
ఆముదాలు	66-00 66 50
దనియాలు	85-00 94-00
కుసుమలు	5 -00 54-00
యిలాతిపల్కు పెద్దది	115-00 120-00
యిలాతిపల్కు నం॥13	85-00 90-00
బన్‌సిగోధుమలు	52-00 56-00
శర్బతి గోధుమలు	48-00 47-00
పత్తిగింజలు	36-00 37-50
కందిపప్పు పెద్దది	58-00 59 00
కందిపప్పు చిన్నది	52-00 53-00
సెనగపప్పు	48-00 55-00
మినుపపప్పు	74-00 76-00
పెసరపప్పు	72-00 76-00
పల్కునూనె 10 కిలో	21-87 22-00
కల్లిపిండి	24-75 25-00
అనుములు	35-00 41-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించునామ గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

నారాయణపేట మున్సిపల్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పి. రాజమల్లయ్య.

రైల్వేల విదేశ మారక వ్యయం తగ్గింపు

దిగుమతులు నూటికి 12 వంతులకు తగ్గించినట్లు

రైల్వేల ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

రైల్వేల తృతీయ ప్రణాళికలో దిగుమతుల వ్యయం మొత్తం పెట్టుబడిలో నూటికి 12 వంతులకు తగ్గించబడినదనీ, అంటే సుమారు 166 కోట్ల రూపాయల విలువగల విదేశ మారక ద్రవ్యం కంటె ఎక్కువ వ్యయం కాదనీ, తృతీయ ప్రణాళిక ముసాయిదాలో 1255 కోట్ల రూపాయల పెట్టుబడి కేటాయించబడినదనీ రైల్వేల ఉపమంత్రి శ్రీయస్ వి రామస్వామి నిన్న దేశంలోని పరిశోధనా సంస్థల ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పించారు.

రైల్వేల కవసరమైన రైలు పెట్టెలు, తదితర పరికరాలు పూర్తిగా దేశంలోనే ఉత్పత్తయ్యేటట్లు చూడడం అత్యవసరమనీ, రైల్వేలు పబ్లిక్ రంగంలో డీసెల్ ఇంజన్లను ఉత్పత్తి చేయడానికి పరిశోధన ఎంతో జరగాలనీ ఉక్కు యితర మిశ్రమ లోహాలకు ప్రత్యామ్నాయ సరుకులు దేశములో తయారవుతున్నాయని పరిశోధనా సంస్థల కృషి ఫలితాలను రైల్వేలు వినియోగించుకునేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేయబడినదనీ, కేంద్ర పరిశోధనా సంస్థవారు దేశంలో జరిగిన పరిశోధనలన్నింటిని ఒక పుస్తకంలో ప్రకటిస్తే ఉత్పత్తిదారులు వాటిని సద్వినియోగం చేసుకోగలరనీ కూడా ఆయన చెప్పారు.

దేశంలోనివివిధ జాతీయప్రయోగ కేంద్రాల అధిపతులూ, వైజ్ఞానిక, ఇంజినీరింగు సంస్థల ప్రతినిధులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైలింజన్ల హెడ్‌లైట్లకు కొత్తరకం బల్బులు సిగ్నల్ గ్లాసు, లెన్సులు, గార్డు అభిరకం వాడకం, రైల్వేలలో కొత్తపద్ధతి బంగీల తయారీ మొదలైన పలు అంశాలపై సమీక్ష జరిగింది. వస్త్రాల అగ్నిప్రమాద రక్షణ విషయంకూడా చర్చించారు.

రైల్వే బోర్డు అదనపు సభ్యుడు (మెకానికల్ శాఖ) శ్రీ కె. సి. లాల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కొత్తగూడెంలో యూరియా ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

హైద్రాబాదు, మే 23

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ త్వరలో నెలకొల్పబడగలదని ఆంధ్రా షుగర్సు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ యం. యల్. ఏ. నిన్న యిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

సాలీనా 2 లక్షలటన్నుల యూరియా ఎరువును తయారుచేసే ఈ సంస్థ నిర్మాణంలో త్రివేంద్రంలోని శేషశాయి బ్రదర్స్ సహకారం లభించకలదనికూడా ఆయన పేర్కొంటూ దీనికి అవసరమయ్యే వస్తు సామగ్రిని దేనినికూడ దిగుమతిచేసుకొనే అవసరం లేకపోవడం ఒక విశేషమని జల విద్యుచ్ఛక్తి స్థల సేకరణ విషయములో పూర్తిగా సహాయ పడగలనని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రములోని మధ్య ప్రాంతాన వున్నందున వివిధ రాష్ట్రాలకు తక్కువఖర్చుతో ఉత్పత్తి అయ్యే సరుకును రవాణా చేయుటకు వీలేర్పడుతుందని శ్రీ హరిశ్చంద్రప్రసాద్ చెబుతూ అనేక విదేశీ సంస్థలు యీ సంస్థ నిర్మాణంలో సహకరించడానికి తమ సుముఖతనున్ని తెలిపాయన్నారు.

సంగారెడ్డివద్ద పథకాల ప్రదర్శన

హైద్రాబాద్, మే 23

పంచవర్ష ప్రణాళికలకు సంబంధించిన వివిధకార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియపరచేందుకై సంగారెడ్డివద్ద బేసిక్ శిక్షణ పాఠశాలలో యీనెల 29వతేదీనుండి ఒకవారం పాటు ఒకప్రదర్శన ఏర్పాటుచేస్తారు. ఈప్రదర్శనప్రతిరోజూ సాయంత్రం 4 గంటలనుండి రాత్రి 8గంటలవరకూ తెరచివుంచుతారు. ప్రవేశరుసుము ఏమీలేదు. ప్రదర్శన ఆవరణలోనే చలనచిత్రప్రదర్శనలుకూడా ఏర్పాటు చేస్తున్నారు.

విశ్వశాంతి ప్రార్థనలు 22 వ తేదీనుండి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ.) గృహంలో (లిబర్టీ సినిమావద్ద) జరుగుతున్నాయి. విశ్వశాంతి యజ్ఞం, ఉపన్యాసాలతో కూడిన యీ కార్యక్రమాలు 28 వరకు సాగుతాయి.

నేడు 1-0, 4-0, 9-30

భారతాధ్యక్షుని బంగారు పతకము పొందిన.

అనూరాధ

6 వారములు నడచుటకు నిర్ణయమైన ప్రకారము

చివర 2రోజులుమాత్రమే

జమ్‌ఖిండ్ మహల్

(ఏర్ కండిషన్డ్)

మే 26 నుండి

మినర్వా- సికింద్రాబాద్.

నూతన ఆర్. సి. ఎ. పరికరములు

మరి పెద్ద స్క్రీన్ ఏర్పాట్లు గలవు.

మరియు **ప్రకాశ్**- మంగల్‌హాట్

నడచుచున్నది: శారద- నాందేడ్.

(Nima)

కాస్మోస్ పెయింట్స్

మా కార్యాలయములో ప్రతినిధిగా పనిచేయుచున్న శ్రీ ఎస్. ఎస్. కోషీ, 15-5-61 నుండి తన యిష్టముమీద పదవికి రాజీనామా యిచ్చి యున్నాడు కావున ఇక ముందు అతనికి ఆర్డర్లు పంపుట కాని మా అకౌంటుకు సంబంధించిన బిల్లులు అతనికి చెల్లించుటకాని చేయకూడదని ఇందు మూలమున తెలుపనైనది.

COSMOS PAIN S INDUSTRIES

[Prop. Gethabhai Khatau & Sons.]

Krishna chowk, Mulji Jetha Market, Bombay-2.

రినో అండ్ టార్స్ బ్రాండ్ పెయింట్స్, ఆయిల్స్, వార్నిసుల తయారు చేయువారు.

ప్రభుత్వోద్యోగులకు తగిన చిన్న ప్లాట్లు!

మల్లేపల్లి లోని జియాగూడకు సమీపమున 17 చిన్న ప్లాట్లు అమ్మకమునకు గాను మేము బుక్ చేసియున్నామని, ప్రభుత్వోద్యోగులకు తెలుపుటకు సంతసించుచున్నాము. తమ ఆఫీసులకు అతిసమీపమునగల ఈ ప్లాట్లు కొనదలచిన వారికి స్వర్ణావకాశము.

వివరములకు స్వయముగా మాతో సంప్రదించండి;-

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

లిబర్టీరోడ్- హిమాయత్‌నగర్- హైద్రాబాద్.

(Bahar)

26-5-1961 (శుక్రవారము) నుండి గొప్ప విడుదల!

ఇంతవరకు ఏ చిత్రములోను చూచి, విని యుండనటువంటి రాజేంద్రకుమార్ నటనా చాతుర్యము యీ చిత్రములో మీరు చూడవలెను.

అంతేగాదు కుమారి వైజయంతిమాల యొక్క నృత్యములు ఒక ప్రత్యేక ఆకర్షణ. మరియు మిమ్ములను మైమరపించు శంకర్ జైకిషన్ ల యొక్క సంగీతము, గుండెల నదిరించు నేపథ్యసంగీతము ఇందులో ప్రత్యేకత. వేరే చెప్పనేల. ఈ చిత్రం చూస్తున్నంతసేపు మిమ్ములను మీరే మరచిపోవుట యనుటలో అతిశయోక్తి కాదేమో!

ఫిల్మ్ యు గ్స్:

ఆస్ కా పంచి

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్ మెహర, నజీర్ హుస్సేన్, లీలాచట్నీస్, సుందర్, పామిందర్ (నూతన స్టార్).

అశోక్ లిబర్టీ మనోహర్

హైద్రాబాద్. బషీర్‌బాగ్. సికింద్రాబాద్.

లిబర్టీలో శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

అశోక్ మరియు మనోహర్ లో 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

లిబర్టీలో సోమవారము నుండి ప్రతిరోజు మ్యాటినీ.

ఆటల సమయములలో హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

మే 26 శుక్రవారం బక్రీద్ పండుగకు బ్రహ్మాండమైన విడుదల

ప్రఖ్యాత నటవర్గముతో వెండి తెరపైకి తేబడుచున్న అత్యుత్తమ కథావస్తువు.

ఇంపైన సంగితము, ఉత్తేజపూరితమైన నృత్యములుగల అనమాన చిత్రము.

వీనస్ పిక్చర్స్:

నజ్రాన

తా: రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉషాకిరన్, ఆగ,

కథ & దర్శకత్వం: శ్రీ ధర్. సంగీతం: రవి. నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి.

జమ్‌రుద్ మహల్- హైద్రా